Pubilshed from Eluru
PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 141 Issue No : 141 | శుక్రవారం Friday | ఏప్రిల్ 24, 2026 24 APRIL 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## ఉత్తరాంధ్రలో ప్రతిరోజూ

# పెట్టుబడుల పండుగే

- అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా మారుస్తాం
- 160 గిగా వాట్ల రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంలో 50 శాతానికి పైగా సాధించాం
- విద్యుత్ భారాన్ని భరిస్తున్నాం... విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తున్నాం
- నాడు ప్రాక్లెయిన్లతో కూల్చివేతలు... నేడు అభివృద్ధి పనులు
- అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నాం
- కిల్లర్ పార్టీని దూరంగా పెట్టండి
- రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్‌కు చెందిన రెండు ప్లాంట్లకు సీఎం చంద్రబాబు భూమిపూజ



2 లో..

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి: ప్రజలపై విద్యుత్ భారాన్ని వేయకుండా... ఆ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందని... అలాగే విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జాతి నిర్మాణంలో భాగంగా రెన్యూవబుల్ ఎనర్జీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని సీఎం చెప్పారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం జెడ్ చింతువలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థకు చెందిన రెండు ప్లాంట్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడు గరువారం భూమిపూజ నిర్వహించారు.



## యూరప్‌ను బలహీనపరుస్తున్న ప్రాంతీయ సంఘర్షణ

### టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్

అంకారా : ఇరాన్ పై కొనసాగుతున్న సంఘర్షణ యూరప్ ను కూడా బలహీనపరుస్తోందని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ హెచ్చరించారు. సంఘర్షణ పరిణామాలు ప్రస్తుతం యూరోపియన్ ను చేరుకుంటున్నాయని, పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జర్మన్ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ స్టెయిన్ మీయర్ తో ఎర్డోగాన్ బుధవారం టెలిఫోన్ లో మాట్లాడారు. ఈ చర్చలపై టర్కీ విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. - మిగతా 2లో..

## ఇరాన్‌తో చర్చల కోసం నాపై ఎలాంటి

# ఒత్తిడి లేదు

- డొనాల్డ్ ట్రంప్
- సంఘర్షణను తాను త్వరగా ముగించాలనుకుంటున్నట్లు చాలామంది భావిస్తున్నారని వ్యాఖ్య
- కానీ అలాంటిదేమీ లేదన్న డొనాల్డ్ ట్రంప్
- అమెరికా ప్రజల కోసం మంచి ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి సారించినట్లు వెల్లడి



అమెరికా : ఇరాన్‌తో చర్చలు పునఃప్రారంభించడానికి తనపై ఎలాంటి ఒత్తిడి లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, కాల్పుల విరమణ పొడిగింపు స్వల్పకాలమే అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. ఈ సంఘర్షణను తాను త్వరగా ముగించాలనుకుంటున్నట్లు ప్రజలు భావిస్తున్నారని, కానీ అలాంటిదేమీ లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి తమ ఆలోచన అంతా అమెరికా ప్రజల కోసం ఒక మంచి ఒప్పందం కుదుర్చుకోవడం పైనే ఉందని అన్నారు.

శాంతి ప్రతిపాదనను సమర్పించడానికి ఇరాన్‌కు ఎలాంటి గడువును విధించలేదని అన్నారు. కాల్పుల విరమణ కొనసాగుతుండగా హర్మూజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. బుధవారం ఇరాన్ పలు నౌకలపై కాల్పులు జరిపి, కొన్నింటిని స్వాధీనం చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ అంశంపై కూడా ట్రంప్ స్పందించారు. ఇరాన్ స్వాధీనం చేసుకున్న నౌకలు తమవి కావని తెలిపారు.

2 లో



## గాజాపై ఇజ్రాయిల్ దాడి

- ముగ్గురు చిన్నారులతో సహా ఐదుగురు మృతి

గాజా : ఉత్తర గాజాపై తాజాగా ఇజ్రాయిల్ సైన్యం చేసిన వైమానిక దాడిలో ఐదుగురు మృతి చెందారు. ఈ విషయాన్ని గాజా పౌర రక్షణ సంస్థ వెల్లడించింది. బైత్ లాహియాలోని అల్-ఖస్సాం మసీదు సమీపంలో పౌరుల సమూహాన్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ముగ్గురు పిల్లలతో సహా ఐదుగురు పాలస్తీనియన్లు మరణించారు" - మిగతా 2లో..

## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే

# విజయం

### మే4న రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతాం

- ప్రశాంత వాతారణంలో ఎన్నికలు జరగడం విశేషం
- నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ



కోల్‌కతా : బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది.

బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు. పశ్చిబెంగాల్ లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ కి ఝల్మురి భయంకరమైన షాక్ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు.

## కాళేశ్వరం కేసులో హైకోర్టు తీర్పుపై

# సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కార్

### కేసీఆర్, హరీశ్ లపై చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు

- హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయనున్న తెలంగాణ ప్రభుత్వం
- ఇప్పటికే పిటిషన్ సిద్ధం చేసినట్టు సమాచారం

హైదరాబాద్ : జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, హరీశ్ రావు తదితరులపై తక్షణమే ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించింది. హైకోర్టు తీర్పులోని లోపాలను ఎత్తిచూపుతూ, ప్రాజెక్టులో జరిగిన అసలు అవకతవకలను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది.

2 పేజీలో..





## హంతకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ వైసీపీ

### మంత్రి సవిత సంచలన వ్యాఖ్యలు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : సమాజం కోసం మంచి చేసే నాయకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ తెలుగుదేశం అయితే హంతకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ వైసీపీ అంటూ మంత్రి సవిత వ్యాఖ్యానించారు. హత్యలు చేయటం, సాక్షుల్ని బెదిరించటం, రేటు మాట్లాడటం, కుటుంబ బసభ్యులను, జడ్జీలను - మిగతా 2లో..

## వాట్సప్ యూనివర్శిటీ' సమాచారాన్ని స్వీకరించలేం

- సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ప్రముఖ రచయితలు, మేధావుల అభిప్రాయా లను గౌరవిస్తామని, వాట్సప్ యూనివర్శిటీ నుండి వచ్చే సమాచారాన్ని స్వీకరించలేమని సుప్రీంకోర్టు గురువారం పేర్కొంది.

2 పేజీలో..



## ప్రజల అపోహలు తొలగించండి

- కచ్చితమైన వివరాలు సేకరించాలి
- జనగణన నోడల్ ఆఫీసర్

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి : దాదాపు 15 ఏళ్ల తర్వాత కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న జనగణన-2027ను విజయవంతం చేయడానికి క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లు కచ్చితమైన వివరాలను సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, రాష్ట్ర జనగణన నోడల్ ఆఫీసర్ సంషేర్ సింగ్ రావత్ సూచించారు. ప్రజల అపోహాలను తొలగిస్తూ, హెచ్ఎల్ఓ యాప్‌లో వివరాలను నమోదు చేయాలన్నారు. - మిగతా 2లో..



## మంత్రి పాలెం కాలనీలో భూముల

# గందరగోళం

### రంగంలోకి దిగిన ఎమ్మార్వో!

- సర్వే 266, 268పై హాట్ టాపిక్
- ప్రభుత్వ భూమికి బోర్డు, ఆక్రమణదారులకు షాక్!
- పరవాడలో అక్రమాలకు బ్రేక్
- అధికారుల సడెన్ యాక్షన్ కలకలం!
- వార్డ్ 85లో భూమి వివాదం
- ఒక్కసారిగా కదిలిన రెవెన్యూ శాఖ!
- మంత్రి పాలెం కాలనీలో భూమి ట్విస్ట్
- బోర్డు పెట్టడంతో బయటపడిన నిజాలు!

2 లో..



ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి : పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని పరవాడ మండలం మంత్రి పాలెం కాలనీ వార్డ్ నెంబర్ 85లో సర్వే నంబర్లు 266, 268కు చెందిన భూములపై కొత్త వివాదం రేగుతోంది. ఈ భూములు ప్రభుత్వానికి చెందినవని స్పష్టమవడంతో ఎమ్మార్వో అరుణ్ కుమార్ రంగంలోకి దిగారు. సడెన్‌గా స్పందించిన అధికారులు సంబంధిత స్థలంలో బోర్డు ఏర్పాటు చేయడంతో స్థానికంగా కలకలం రేగింది.

# ఉత్తరాంధ్రలో ప్రతిరోజూ పెట్టుబడుల పండుగే

రూ.5,400 కోట్లతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ రాంబిల్లి పెట్టుబడులు పెట్టనుంది. సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్, హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టు పనులకు సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారు. రూ.4,200 కోట్లతో 6.5 గిగావాట్ల సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్, రూ.1200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టును రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఈ రెండు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 2100 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. భూమిపూజ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."అనకాపల్లి జిల్లా భారీ పెట్టుబడులతో అభివృద్ధిని ఆకర్షిస్తోంది. పెట్టుబడుల్లో ఈ జిల్లా భారత్‌లోనే అగ్రస్థానానికి చేరుతుంది. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. ఇప్పుడు రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ సంస్థ 6.5 గిగావాట్ల ఇన్ గాట్ సోలార్ వేఫర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రంగారెడ్డి జిల్లా వెనుకబడిన ప్రాంతం. కానీ ఇప్పుడు ఆ జిల్లానే అత్యంత సంపద కలిగిన ప్రాంతంగా మారింది. విశాఖ సమీపంలోని అనకాపల్లి మరో రంగారెడ్డి జిల్లాగా తయారవుతుంది. కేంద్ర మాజీమంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు సుమంత్ సిన్హా ఈ సోలార్ వేఫర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాన్ని ఎంచుకుని వ్యాపారం మొదలు పెట్టారు... ఇప్పుడు పెట్టుబడులు పెట్టడానికి ఏపీని ఎంచుకున్నారు.

రెన్యూ ఎనర్జీ కేంద్ర కార్యాలయాన్ని కూడా ఇక్కడే ఏర్పాటు చేయాలని ఆ సంస్థను కోరుతున్నాను. రెన్యూ ఎనర్జీనే కాదు... జాతీయ అంతర్జాతీయ సంస్థలను ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానిస్తున్నాం. ఏపీలో పెట్టుబడులు పెడితే సురక్షితంగా ఉంటాయి. ఏపీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నా. గడచిన 22 నెలల్లో 802 ఎంఓయూలు చేసుకున్నాం... వాటిపై నిరంతరం సంప్రదింపులు చేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అనుమతులు ఇస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ద్వారా సుపరిపాలన అందిస్తున్నాం. 2019-24 మధ్య పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు భయపడ్డారు. వేధింపులు, అవినీతి పెద్ద ఎత్తున జరిగింది. 2024లో మీరు వేసిన ఒక్క ఓటుతో ప్రజల్లో అభద్రత, ఆందోళనను తొలగించాం. ఎన్డీఏ బ్రాండ్‌తో ఏపీలో విశ్వాసం తిరిగి వచ్చింది. పరిశ్రమలకు, పెట్టుబడులకు భరోసా వచ్చింది. పారిశ్రామిక వేత్తలకు సహకరిస్తూ భూములు ఇచ్చిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఉత్తరాంధ్రలో ప్రతి రోజూ పెట్టుబడుల పండుగ. ఈ నెల 28 తేదీన 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయబోతున్నాం. జూలైలో భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రాబోతోంది. లారస్ ల్యాబ్ రూ.5 వేల కోట్ల పెట్టుబడితో ముందుకు వస్తోంది. ప్రధాని మోదీ సహకారంతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. రైల్వే జోన్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాం. విశాఖ-రాజమహేంద్రవరం మధ్య కార్గో కోసం నాలుగు రైల్వేలైన్ల స్పీడ్ రైల్ కారిడార్ వస్తోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇతర రాష్ట్రాల నుంచే ఇక్కడికి వచ్చి ఉపాధి పొందే పరిస్థితి తెస్తాం. ఈ రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌తో నన్ను విశ్వసించిన యువతకు ఉద్యోగాలు వస్తున్నాయి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**రెన్యూవబుల్ ఎనర్జీతో జాతి నిర్మాణం :** "అభివృద్ధి సూచికల్లో విద్యుత్ వినియోగం కూడా ఓ భాగం. ఎంత విద్యుత్ వినియోగిస్తే అంత అభివృద్ధి సాధించినట్టే. అందుకే రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. గత పాలకులు విధ్వంసం చేసిన ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మాణం చేయాలన్న లక్ష్యంతోనే కూటమి ప్రజా ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది. సీఐఐ భాగస్వామ్య సదస్సులో రెన్యూ ఎనర్జీ వేలకోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇప్పటికే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. రాంబిల్లిలో సౌర ఫలకాలు తయారవుతాయి. విద్యుత్ సంస్కరణల్ని ప్రారంభించింది మేమే. ఆ ఫలితాలు అందరికీ అందుతున్నాయి. ఏపీలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 90 గిగావాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి చేసేలా పనులు గ్రౌండ్ అయ్యాయి. రూ.5.95 లక్షల కోట్లు ఈ రంగంలో పెట్టుబడులు వచ్చాయి., ఎంఓయూలు సిద్ధమైపోయాయి. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తోంది. గ్రీన్ ఈవీ వాహనాలు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాం. ఆర్టీసీ కూడా 1,050 బస్సులు తీసుకువస్తోంది. భవిష్యత్తులో ఆర్టీసీ బస్సులన్నీ ఈవీ బస్సులే. పేదలకు కూడా ఆర్టీసీ బస్సుల్లో తిరిగే సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తాం. రాష్ట్రంలో 5 వేల ఛార్జింగ్ స్టేషన్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయబోతున్నాం. ప్రతీ ఇంటిపైనా విద్యుత్ ఉత్పత్తి కోసం పీఎం సూర్యఘర్ కింద సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలి. 40 లక్షల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అటు రైతులు కూడా పీఎం కుసుమ్ కింద సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేసుకోవాలి. ఎక్కడ ఉత్పత్తి చేసిన విద్యుత్ అక్కడే వాడుకునే పరిస్థితి ఉంటే ట్రాన్స్ మిషన్ నష్టాలు కూడా ఉండవు. రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తి అంటే... జాతి నిర్మాణమే. అలాంటి మంచి కార్యక్రమానికి సహకరిస్తున్న రెన్యూ సంస్థను అభినందిస్తున్నాను. ప్రస్తుతం యుద్ధం జరుగుతోంటే... గ్యాస్ కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దేశీయంగానే విద్యుత్ ఉత్పత్తి సహా ఇతర అంశాల్లో మనం ముందంజలో ఉంటే... అంతర్జాతీయంగా వచ్చే ఇబ్బందులను తట్టుకునే పరిస్థితి ఉంటుంది. అందుకే ప్రధాని మోదీ రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారు."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**గత ప్రభుత్వ తప్పులను సరి చేస్తున్నాం...** "పేదల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలకు సుపరిపాలన అందేలా చర్యలు తీసుకుంటున్నాం. విద్యుత్ రంగం సహా వివిధ వ్యవస్థల్లో గత ప్రభుత్వ తప్పిదాలు సరి చేస్తున్నాం. 2019-24లో పీపీఏలు రద్దు చేసి, నిర్వహణా లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ వ్యవస్థను ధ్వంసం చేశారు. పీపీఏల రద్దు కారణంగా విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనం కట్టాల్సి వచ్చింది. ప్రజలపై రూ. 32 వేల కోట్ల భారాన్ని గత పాలకులు వేశారు. ట్రూ అప్ ఛార్జీలు పేరుతో భారీగా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేశారు. గత పాలకులు వేసిన ట్రూ అప్ ఛార్జీలను... మేం చరిత్రలో తొలిసారిగా ట్రూ డౌన్ అమలు చేశాం. దీంతో పాటు ట్రూ అప్ భారాన్ని కూడా ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే భరిస్తోంది. రూ.15,795 కోట్లు ఛార్జీల భారం పెంచకుండా ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే నిలబెట్టుకుంటున్నాం. ఇప్పుడు మళ్లీ చెబుతున్నాం... విద్యుత్ ఛార్జీలను ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచం. గత పాలకులు ఎక్కువ వడ్డీలకు అప్పులు తెచ్చారు. వాటిని రీషెడ్యూలు చేస్తున్నాం. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నాం. రాజధాని అమరావతి నిర్మాణంతో రాష్ట్ర దశాదిశ మారుతుంది. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. విశాఖ సహా 9 జిల్లాలు, అమరావతి కేంద్రంగా పశ్చిమగోదావరి నుంచి ప్రకాశం వరకూ, తిరుపతి కేంద్రంగా రాయలసీమ అంతటా వివిధ రీజియన్లుగా అభివృద్ధి చేస్తాం. 2047 స్వర్ణాంధ్రతో హెల్తీ వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం"అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**హత్యలు చేస్తారు... సాక్షుల్ని బెదిరిస్తారు...** "మంచి కార్యక్రమాలు... శుభ దినాల్లో కూడా తప్పుడు పనులు చేసే వారిని... దుర్మార్గులను గుర్తు చేసుకోవాలి. అలాంటి వారి విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి కాబట్టి... చెప్పాల్సి వస్తోంది. నేరాలు ఘోరాలు చేసే ఓ పార్టీ రాష్ట్రంలో అరాచకాలు చేస్తోంది. వివేకా హత్య తరహాలోనే కడపలో దస్తగిరి అనే వ్యక్తిని హత్య చేశారు. జగన్ మోహన్ రెడ్డి మేనమామకు ప్రధాన అనుచరుడు ఆస్తుల కోసం పెద్ద దస్తగిరిని చంపేశారు. డబ్బు కోసం, ఆస్తుల కోసం సొంత మనుషుల్ని సైతం కడతేర్చే కిల్లర్ పార్టీ అది. ఇలాంటి మోసగాళ్లపై నిరంతరం కన్నేసే ఉంచుతున్నాం. ప్రస్తుతం నేరస్థులతో రాజకీయం చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. డ్రైవర్‌ను హత్యచేసి డోర్ డెలివరీ చేసిన వ్యక్తిని ఎమ్మెల్సీగా చేశారు. ఇప్పుడు మళ్లీ అతనే సాక్షుల్ని బెదిరించే స్థాయికి చేరాడు. అలాంటి రాజకీయ పార్టీ ఐడియాలజీని ప్రజలు అర్థం చేసుకోవాలి. ఇలాంటి పార్టీలు సమాజానికి దూరం కావాలి. అధికారంలోకి వస్తే నరికేస్తాం, చంపేస్తాం, పెట్టుబడి దారులను తరిమేస్తాం అని బెదిరించే పార్టీలు మనకెందుకు..? అయినా వాళ్ల బెదిరింపులకు కాలం చెల్లింది. ఫ్లెక్సీలకు రక్తాభిషేకాలు చేసి అభద్రతా భావం సృష్టించే వాళ్లు రాజకీయాల్లో అవసరమా...? రాష్ట్రంలో మంచి జరుగుతోంటే... కిల్లర్ పార్టీకి ఫ్రస్ట్రేషన్ పెరిగిపోతోంది. నాడు ఉత్తరాంధ్రలో ప్రొక్లయినర్ తో కూల్చివేతలు జరిగేవి. నేడు అవే ప్రొక్లయినర్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. నాడు ఉత్తరాంధ్ర ప్రాంతంలో భూములను కబ్జాలు చేశారు. తప్పుడు రిజిస్ట్రేషన్లు చేశారు. కానీ నేడు అవే భూముల్లో ప్రపంచ స్థాయి కంపెనీలు వస్తున్నాయి... రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నాయి... శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రకృతి వనరులు దోచిన పాలకులకు... ప్రకృతి వనరులను సంపదగా మార్చే ప్రభుత్వాలకు మధ్యనున్న తేడాను ప్రజలంతా గమనించాలి."అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా, జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

### ప్రగతి చక్రంపై నిర్లక్ష్యపు చీడ !

అధికారంలోకి రావడానికి అనేక హామీలు గుప్పించడం, తరవాత వాటిని విస్మరించడం పరిపాటిగా మారింది. అలవికాని హామీలు ఇవ్వడం, ప్రజలను మోసం చేయడం అలవాటు చేసుకున్నారు. బిఆర్‌ఎస్ బాటలోనే ఇప్పుడు కాంగ్రెస్ కూడా మోసాల దారిలో నడుస్తోంది. ఇచ్చిన హామీలను అమలు చేయలేక చతికిల పడింది.రాష్ట్ర ఆదాయం మొత్తాన్ని వడ్డీలు కట్టడానికే అన్నట్లుగా అప్పులు చేసి చూపారు. అప్పులతో తెలంగాణ చితికి పోతోంది. ఇందులో అన్ని పార్టీలతది ఒకటే దారిగా ఉంది. తెలంగాణ ఏర్పడ్డాక కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఆర్టీసి దాదాపు రెండునెలల పాటు సమ్మెకు దిగింది. వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న హామీని ఆనాడు కెసిఆర్, ఈనాడు రేవంత్ రెడ్డి ఇద్దరూ నిలబెట్టుకోలేక పోయారు. దూరదృష్టి లేక రవాణా శాఖ.. సమ్మెకు కారణమయ్యారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, వేతన సవరణ, బకాయిల చెల్లింపు సహా మొత్తం 32 అంశాలపై కార్మిక సంఘాల జేఏసీ ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలకు, ఆర్టీసీ యాజమాన్యానికి వినతిపత్రాలు ఇచ్చింది.. విజ్ఞాపనలు చేసింది. సమ్మెకు వేళయిన తరుణంలో మంగళవారం ఆగమేఘాలపై అధికారుల కమిటీ పేరుతో ప్రభుత్వం ఓ కంటి తుడుపు ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. ఏడాదిగా పట్టింపులేనితనం ప్రదర్శించి, ఇప్పుడు నాలుగు వారాల గడువు కోరటం విడ్డూరం.ఇలాంటి కాలయాపన కమిటీతో ఒరిగేదేమీ లేదని భావించిన కార్మికులు, సమస్యలు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పి, మంగళవారం అర్ధరాత్రి నుంచే సమ్మెకు వెళ్లారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సు చక్రాలు ఆగిపోయాయి. 6,000 బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ప్రతి రోజూ 60 లక్షల మంది ప్రయాణించే ఆర్టీసీలో సమ్మెతో ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు ఎండలు మండిపోతుంటే ప్రైవేటు వాహనాలు అందుబాటులో లేక ప్రయాణాలు ప్రయాసగా మారాయి. విద్యార్థులు, రోజువారీ, కూలీలు, ఉద్యోగులు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రజా రవాణాను ఆశ్రయించే ఇతర ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. డిపోల వద్ద కార్మికుల ధర్నాలు, పోలీసులు అడ్డుకోవడంతో పలుచోట్ల ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ నష్టాల్లో సాగుతోంది. ఆర్టీసీ కార్మికులను ఒప్పించలేక, మెప్పించలేక చతికిలపడిన తీరు రేవంత్ సర్కార్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. మాటలు, ఆవేశంతో కూడిన ప్రసంగాలతో ప్రజలను ఎల్లకాలం బురిడీ కొట్టించలేమని అధికార కాంగ్రెస్ నేతలు గుర్తించాలి. నిత్యం అరకోటి మందికి పైగా ప్రయాణించే ప్రజారవాణా వ్యవస్థలో సమస్యల పరిష్కారం చూపడంలో రెండున్నరేళ్లుగా నిర్లక్ష్యం వహించారు. ప్రభుత్వం ఇంకా దాటవేత ధోరణి అవలంబించి సమస్యను జటిలం చేయకుండా సమ్మెకు కారణాలను గుర్తించి పరిష్కరించాలి. ఆర్టీసీ కార్మికుల,రాష్ట్ర ప్రజల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా సమ్మెకు సత్వరమే పరిష్కారం కనుగొనాలి. ఈ దిశగా సర్కార్ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎన్నికల్లో డిక్లరేషన్లు, మ్యానిఫెస్టోలో హామీలు గుప్పించి, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన హస్తం నేతలు పాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారు. ఇప్పుడు ప్రజా రవాణా వ్యవస్థ కూడా ఆ జాబితాలో చేరిపోయింది. హామీల అమలు, సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కార్మిక సంఘాలు సమ్మెబాట పట్టాయి. అధికారంలోకి రావటానికి కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలను ఇప్పుడు మరచిపోయి మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం కోసం ప్రణాళికను ప్రకటించినా ఆచరణలో పెట్టలేకపోయింది. తాము అధికారంలోకి వస్తే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు పీఆర్సీ పరిధిలోకి తీసుకొస్తామని, ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని, ఖాళీలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీల మీద హామీలు గుప్పించింది. దీంతో ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ మాటలనునమ్మారు. రెండున్నరేండ్లు గడిచినా కాంగ్రెస్ సర్కార్ ఆర్టీసీ గురించి పట్టించుకోవట్లేదు. ఆరు గ్యారెంటీల్లోని ఒక గ్యారెంటీ అయిన మహాలక్ష్మి పథకంలో ఒక భాగమైన 'మహిళలకు ఆర్టీసీలో బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం' తీసుకొచ్చింది. కానీ ఆర్టీసీకి ప్రభుత్వం నిధులు ఇవ్వటంలేదు. ఇప్పుడు కార్మిక సంఘాల జేఏసీ అడుగుతున్న డిమాండ్లలో ఫ్రీ బస్ పథకం నిధుల విడుదల అంశం కీలకమైనది కావడం గమనార్హం. మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆర్టీసీ లాభాల్లోకి దూసుకెళ్లిందని చెప్పకొంటున్న ప్రభుత్వ పెద్దలు.. కార్మికుల సమస్యలు ఎందుకు పరిష్కరించటంలేదో చెప్పాలి. ఇకపోతే ఎన్నికల ముందు కాంగ్రెస్ నిరుద్యోగ మ్యానిఫెస్టోను ప్రకటించింది. తమ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని చిక్కడపల్లి లైబ్రరీకి తీసుకువచ్చి నిరుద్యోగుల్లో ఆశలు పెంచింది. ప్రియాంక గాంధీతో సరూర్‌నగర్ స్టేడియంలో యూత్ డిక్లరేషన్ ప్రకటించి నిరుద్యోగులను తమ వైపు తిప్పకున్నది. 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగుల్లో ఆశలు కల్పించారు. అది నిజమని నమ్మిన ఎంతోమంది బస్సు యాత్రలు నిర్వహించి ఆ పార్టీకి అనుకూలంగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు వేయడమే కాదు, ఏకంగా పత్తి చేలు, వ్యవసాయ బావుల వద్ద కూలీలు, రైతులను కలిసి, కాళ్లు మొక్కి కాంగ్రెస్‌కు ఓట్లు వేయించేలా తమ వంతు ప్రయత్నించారు. పదేండ్లపాటు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నాయకులకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగమూ రాలేదు. ఇలా అనేక హామీలను ఇచ్చి, వాటిని మరిచారు. ఇప్పుడు గత ప్రభుత్వాన్ని తిట్టడం తప్ప రెండున్నరేళ్లుగా గట్టిగా చేసిన కార్యక్రమం ఒక్కటీ లేదు. హామీల అమలులో నిజాయితీ లేకుంటా గత బిఆర్‌ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుంది. పదేళ్లపాటు అధికారంలో ఉంటామన్న భరోసాకు ప్రజలు చెల్లచీటీ పలుకుతారని గుర్తించాలి.

## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం



టిఎంసి చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించడం, మహా జంగల్ రాజ్ ను ప్రోత్సహిస్తోందని మోదీ ఆరోపించారు. బెంగాల్ లో బిజెపి అధికారంలోకి వస్తే మతువా, నమశూద్ర వర్గాలకు ఆశ్రయం కల్పిస్తామని మోదీ కృష్ణానగర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో హామీనిచ్చారు.. ఈ ర్యాలీలో మోదీ ప్రసంగించారు. 'మీరు బిజెపి- ఎన్డిఏ విజయ పతాకాన్ని ఎగురవేయాలి. మే 4న బెంగాల్లో బిజెపి విజయోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తారు. ఝుల్మురిని కూడా అందజేస్తారు. ఝుల్మురి కొంతమందికి పిడుగులాంటి షాక్ ఇచ్చింది. నేను ఝుల్మురి తిన్నాను. కానీ ఆ ఝల్ (మసాలా) టిఎంసిని తాకింది' అని అన్నారు. బెంగాల్ ప్రజలు టిఎంసి పాలనను వ్యతిరేకిస్తున్నారు. 15 ఏళ్ల క్రితం కమ్యూనిస్టులను వ్యతిరేకించారు. ఇప్పుడు టిఎంసి జంగిల్ రాజ్ కి వ్యతిరేకంగా నిలబడ్డారు. దీనికి అణచివేతదారులు, అవినీతిపరులే జవాబుదారీగా ఉంటారు. మా మంత్రం సబ్కా సాథ్, సబ్కా వికాస్ అని మీకు తెలుసు. మే 4వ తేదీ తర్వాత పశ్చిమ బెంగాల్లో సుపరిపాలనకు కొత్త హామీ ప్రారంభం కానుందని అన్నారు. మతువా సమాజం, నమశ్రూద సమాజం, శరణార్థి కుటుంబాలు టిఎంసికి భయపడాల్సిన పనిలేదు. మీకు ఎవరు హానీ చేయలేరు. ఆశ్రయం, గౌరవం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ తాను అండగా నిలుస్తారని మోదీ హామీనిచ్చారు. బెంగాల్లో ఏర్పడే బిజెపి ప్రభుత్వం సిఎఎ కింద పౌరసత్వం మంజూరు చేసే పక్రియను వేగవంతం చేస్తోందని మోదీ అన్నారు. దేశంలోని ప్రతి భారత పౌరుడికి దక్కాల్సిన ప్రతి హక్కు ప్రయోజనం మీకు లభిస్తుందని మోదీ హామీనిచ్చారు. నేడు బెంగాల్లో మొదటి దశ ఎన్నికలు జరుగుతున్నాయి. నేడు తమిళనాడులో కూడా జరుగుతున్నాయి. ఓటర్లందరికీ శుభాకాంక్షలు. ఈసారి ప్రతి ఒక్కరూ కొత్త ఓటింగ్ రికార్డులు సృష్టించాలని మోదీ ఓటర్లను కోరారు. బెంగాల్ లో గత 50 ఏళ్లలో హింసను కనిష్ట స్థాయికి పరిమితం చేసిన మొదటి ఎన్నిక ఇదే అని మోదీ చెప్పారు. లేకపోతే, ఇక్కడ ప్రతి వారం ఎవరో ఒకరిని ఉరితీయడం, దానిని ఆ తర్వాత ఆత్మహత్యగా చిత్రీకరించడం చేసేవారు. ఒకరకమైన గూండాల పాలన ప్రబలింది. ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరోసారి నిలబెట్టినందుకు ఎన్నికల సంఘానికి తాను హృదయపూర్వక అభినందలు తెలిపారు.

## గాజాపై ఇజ్రాయిల్ దాడి

అని స్థానిక ఆరోగ్య అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతదేహాలను గాజా నగరంలోని అల్--షిఫా ఆసుపత్రికి తరలించారు. అయితే అందులో మృతి చెందిన చిన్నారుల వయసును ఆరోగ్య అధికారులు ప్రకటించలేదు. కాగా, గడచిన రెండేళ్లుగా జరుపుతున్న పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు చేస్తూనే ఉంది. ఈ దాడుల్లో అధికారిక లెక్కల ప్రకారం దాదాపు 20 వేల మందికి పైగా పాలస్తీనా చిన్నారులు మృతి చెందారు.

## హంతకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ వైసీపీ

కూడా బెదిరించాలని చూడటం జగన్‌కు అలవాటు అంటూ మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ తరహాలోనే వైసీపీ నాయకులు శవరాజకీయాలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. తండ్రి శవం పెట్టుకుని రాజకీయం చేయటం, బాబాయ్ గొడ్డలి పోటు ఘటనలను ఇప్పటికే చూశామని మంత్రి తెలిపారు. చంపటం, రౌడీలను, గూండాలను తయారు చేయటమే వైసీపీ పనిగా పెట్టుకుందన్నారు మంత్రి. అనంత బాబును జగన్ నెత్తిన పెట్టుకోవటంతోనే దళితుడైన సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సైకో తనానికి పరాకాష్టగా అనంత బాబు వ్యవహారం ఉందన్నారు. సుబ్రహ్మణ్యం హత్య కేసు నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రభుత్వం వదలదని స్పష్టం చేశారు. గతంలో ఏమరపాటు ఉండి ఉండొచ్చేమో కానీ ఇప్పుడు ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు. జగన్ వల్ల బలయ్యేవారిలో బీసీలు, దళితులే ఎక్కువ మంది ఉన్నారని మంత్రి సవిత పేర్కొన్నారు.

## కాళేశ్వరం కేసులో హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కార్

ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తి చేసి, పిటిషన్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. విచారణలో నిబంధనలు పాటించలేదని, ముందస్తు నోటీసులు ఇవ్వలేదని అభిప్రాయపడుతూ హైకోర్టు.. కేసీఆర్, హరీశ్ రావు, స్మితా సబర్వాల్ వంటి వారికి ఊరటనిచ్చింది. అయితే, ప్రాజెక్టు వైఫల్యాలపై పూర్తి స్థాయి విచారణ జరగాలని ప్రభుత్వం పట్టు దలతో ఉంది. సుప్రీంకోర్టులో ఈ కేసు ఎలాంటి మలుపు తిరుగుతుందో అన్నది ఆసక్తికరంగా మారింది.



## యూరప్‌ను బలహీనపరుస్తున్న ప్రాంతీయ సంఘర్షణ

మొదటి పేజీ తరువాయి

ఘర్షణలతో పెరుగుతున్న భౌగోళిక ప్రభావాన్ని ఈ చర్చల్లో ప్రముఖంగా ప్రస్తావించినట్లు పేర్కొంది. ప్రాంతీయ అస్థిరత ఇకపై అదుపులో లేదని ఆయన హెచ్చరించినట్లు తెలిపింది. ప్రాంతీయ యుద్ధం యూరప్ ను కూడా బలహీనపరచడం ప్రారంభించిందని, శాంతియుత చర్చలతో ఈ ధోరణిని పరిష్కరించకపోతే, నష్టం చాలా తీవ్రంగా ఉంటుందని ఎర్డోగన్ హెచ్చరించినట్లు ఆ ప్రకటన తెలిపింది.

## ఇరాన్‌తో చర్చల కోసం నాపై ఎలాంటి ఒత్తిడి లేదు

హార్మూజ్ జలసంధిలో పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఇరాన్ నాయకత్వాన్ని దిగ్బంధనం ఎక్కువగా భయపెడుతోందని వ్యాఖ్యానించారు. ఇరాన్ ఇంధన మౌలిక సదుపాయాలకు అధిక నష్టం జరుగుతోందని, దీంతో వారి చమురు బావులు శాశ్వతంగా మూతపడాల్సిన పరిస్థితి రావొచ్చని హెచ్చరించారు.

## మంత్రి పాలెం కాలనీలో భూముల గందరగోళం

మొదటి పేజీ తరువాయి

ఇంతకాలం ఈ భూములపై కన్నేసిన వారికి ఇది పెద్ద షాక్‌గా మారింది. ప్రభుత్వ భూములపై ఎలాంటి అక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు, స్థానిక ప్రజలు ఈ చర్యపై స్పందిస్తూ పూర్తి స్థాయి విచారణ జరిపి నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజల అపోహలు తొలగించండి

తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా గురువారం తిరుపతి కలెక్టరేట్‌లో సెన్సెస్ ఆపరేషన్స్, సిటిజన్ రిజిస్ట్రేషన్ డైరెక్టర్ జె.నివాస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా అధికారులతో జనగణన (హౌస్ లిస్టింగ్)పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకు ముందు జనగణన ప్రచార రథానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రావత్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ జనాభా 5.5 కోట్లు ఉందని, మన రాష్ట్ర జనాభా యూరప్‌లోని అనేక దేశాల కంటే ఎక్కువగా ఉండటం గమనార్హమన్నారు. ఎన్నడూ లేని విధంగా మొదటిసారిగా మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రతి ఇంటిని లాటిట్యూడ్, లాంగిట్యూడ్ ఆధారంగా జియో టాకింగ్ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మే 1 నుంచి 30 వరకు హౌస్ లిస్టింగ్ సేకరిస్తారని, ఇందుకుగానూ జిల్లాలో స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు సచివాలయ నెట్‌వర్క్‌ను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.. స్వీయ గణన ద్వారా ప్రజలు అందించిన ఇళ్ల స్థితి, వసతులు మొదలైన వివరాలను గోప్యంగా, సురక్షితంగా ఉంచుతామన్నారు. ప్రజలందరూ ఈ గణన ప్రక్రియలో పాల్గొని, ఎన్యుమరేటర్లకు సరైన సమాచారం అందించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జె.నివాస్ మాట్లాడుతూ... సెన్సెస్‌పై అధికారులందరూ ప్రత్యేక దృష్టి సారించి వివరాలను సేకరించాలన్నారు. తహశీల్దార్లు, ఎంపిడిఒలు తమ మండల పరిధిలోని ఇళ్ల గణన శాస్త్రీయంగా చేపట్టాలని, జిల్లాల పునర్విభజనలో భాగంగా గ్రామ సరిహద్దులు మార్పులు జరిగి ఉంటే వాటికి అనుగుణంగా సెన్సెస్ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. నోడల్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లినప్పుడు ఇళ్ల గణనలో ఎన్యుమరేటర్లకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ... ఇళ్ల గణనపై జిల్లాలో తీసుకున్న నిర్ణయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర నోడల్ అధికారి రావత్‌కు వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఒ నరసింహులు, డిఎఫ్ఒ సాయిబాబా, ఆర్‌డిఒ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వాట్సప్ యూనివర్శిటీ' సమాచారాన్ని స్వీకరించలేం

శబరిమల ఆలయం సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళలపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపై, పలు మతాలు పాటించే మతస్వేచ్ఛ పరిధి, పరిమితులకు సంబంధించిన పిటిషన్లపై విచారణ చేపడుతున్న రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్, జస్టిస్ ప్రసన్న బి. వరాలే, జస్టిస్ ఆర్. మహదేవన్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన తొమ్మిది మంది జడ్జీలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ పిటిషన్ లను విచారిస్తోంది. దావూదీ బొహ్రా సమాజం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ విచారణ సందర్భంగా మతపరమైన ఉపశమన అంశాల్లో న్యాయపరమైన సంయమనం గురించి కాంగ్రెస్ నేత శశిథరూర్ రాసిన ఒక వ్యాసాన్ని ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలపై సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు. తాము ప్రముఖుల, న్యాయ నిపుణుల సూచనలను గౌరవిస్తామని, వ్యక్తిగత అభిప్రాయం వ్యక్తిగత అభిప్రాయమేనని అన్నారు. అన్ని వనరుల నుండి సూచనలను స్వీకరించడంలో ఎటువంటి ఇబ్బంది లేదని, న్యాయవాది కౌల్ అన్నారు. అయితే వాట్సప్ యూనివర్శిటీ నుండి స్వీకరించలేమని జస్టిస్ నాగరత్న వ్యాఖ్యానించారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
శుక్రవారం, ఏప్రిల్ 24, 2026


# వన్ స్టాప్ సెంటర్లుగా పశు ఔషధి విక్రయ కేంద్రాలు

❖ అందుబాటులో వెటర్నరీ మందులు, అనుబంధ ఉత్పత్తులు



❖ కేంద్రాల ఏర్పాటుకు కొత్తగా మూడు సొసైటీలకు అనుమతులు

❖ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
పశుసంవర్ధక రంగ అభివృద్ధిలో కీలకమైన పశు ఔషధి విక్రయ కేంద్రాలు (పీఏవీకే) వన్ స్టాప్ సెంటర్లుగా సేవలం దిస్తాయని.. వెటర్నరీ మందులతో పాటు అనుబంధ ఉత్పత్తులు కూడా ఈ కేంద్రా ల్లో అందుబాటులో ఉంటాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.గురువారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎ స్ రెడ్డి హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లాస్థాయి ఎంపిక కమిటీ సమావేశం జరిగింది. నంది గామ, తిరువూరు, మైలవరం పశువైద్య శాలల్లో పశు ఔషధి విక్రయ కేంద్రాల ఏర్పాటుకు వచ్చిన దర ఖాస్తులను పరిశీలించి అర్హతలున్న ప్రైమరీ షీప్ బ్రీడర్స్ కోపరేటివ్ సొసైటీ, రైతు ఉత్పత్తి సంఘాలకు అనుమతులు ఇవ్వాలని నిర్ణయించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ తక్కువ ధరలకు నాణ్యమైన జనరిక్ ఔషధాలను అందించి పాడి రైతులకు పశువైద్య ఖర్చుల భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతో ఔత్సాహిక సంఘాల ద్వారా పశు ఔషధి విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని, బ్రాండెడ్ డ్రగ్స్‌తో పోల్చితే జనరిక్ ఔషధాలు 40 శాతం నుంచి 85 శాతం వరకు తక్కువ ధరకు లభిస్తాయని తెలిపారు. అర్హతలు కలిగిన ఫార్మసిస్టులను అందుబాటులో ఉంచడంతో పాటు మార్గదర్శకాల ప్రకారం అర్హతలున్న సంస్థలకు మాత్రమే పశు ఔషధి విక్రయ కేంద్రాల ఏర్పాటుకు అనుమతలిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. ఈ కేంద్రాలు పారదర్శకంగా, జవాబుదా రీతనంతో కార్యకలపాలు నిర్వహించేలా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.సమావేశంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావుతో పాటు సహకార, డ్రగ్ కంట్రోల్, ఆర్ అండ్ బీ తదితర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దీక్షకు, పరోపకారానికి ప్రతిరూపం భగీరథ మహర్షి

❖ కలెక్టరేట్‌లో ఘనంగా మహర్షి జయంతి వేడుకలు

❖ జల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఇన్చార్జి కలెక్టర్ ఎం. నవీన్



(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా )

నిరంతర కృషితో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మహా జ్ఞాని, పరోపకార శీలి భగీరథ మహర్షి అని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎం. నవీన్ కొనియాడారు. గురువారం జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ మందిరంలో శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహర్షి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.భగీరథ ప్రయత్నం.. అందరికీ స్ఫూర్తిఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ, కఠోర తపస్సుతో దివి నుండి గంగను భువికి తెచ్చిన మహోన్నత వ్యక్తి భగీరథుడని పేర్కొన్నారు. నేటికీ ఎవరైనా అసాధారణ విజయం సాధిస్తే దానిని భగీరథ ప్రయత్నం అని పిలుచుకుంటామంటే ఆయన పట్టుదల ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.నీరు లేనిదే జీవం లేదని, ప్రతి ఒక్కరూ జల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. భగీరథ మహర్షిని స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలో జలధార - జల హారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జలవనరుల సామ ర్థ్యాన్ని పెంచి, భూగర్భ జలమట్టం పెంపొందించేందుకు ముమ్మరంగా చర్యలు చేపట్టాలన్నారు.పా ల్గొన్న అధికారులుఈ వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి (DRO) చంద్రశేఖర రావు, జిల్లా బీసీ సంక్షేమ సాధికారతాధికారి రమేష్, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, కలెక్టరేట్ ఏఓ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. మహర్షి ఆశయాలను స్మరిస్తూ అధికారులు, సిబ్బంది పుష్ప నివాళులర్పించారు.

# పుస్తక పఠనాన్ని దినచర్యగా మార్చుకోవాలి

❖ కృష్ణా వర్సిటీ వీసీ ఆచార్య కె. రాంజీ

❖ కృష్ణా విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవ వేడుకలు

❖ భాషా పరిజ్ఞానంతోనే ఉపాధి అవకాశాలు రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష

❖ అలరించిన అరుదైన పుస్తకాలు, తాళపత్ర గ్రంథాల ప్రదర్శన



ప్రజాభూమి బ్యూరో
కృష్ణాజిల్లా
రుద్రవరం కృష్ణా విశ్వవిద్యాలయంవిద్యార్థులు పుస్తక పఠనాన్ని కేవలం అలవాటుగా కాకుండా ఒక ఆసక్తిగా మలచుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి (VC) ఆచార్య కె. రాంజీ పిలుపునిచ్చారు. గురువారం వర్సిటీలోని ఏపీజే అబ్దుల్ కలాం సెంట్రల్ లైబ్రరీలో ప్రపంచ పుస్తక దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.సాంకేతిక యుగంలోనూ పుస్తకమే మిన్న..

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ రాంజీ మాట్లాడుతూ.. నేటి కాలంలో ఫోన్లు, కంప్యూటర్లతో గడుపుతున్నప్పటికీ, పుస్తక పఠనాన్ని నిత్యకృత్యం చేసుకోవడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని సూచించారు. లోకంలో ప్రముఖులుగా ఎదిగిన ప్రతి ఒక్కరూ పుస్తకాలను అమితంగా ప్రేమించిన వారేనని ఆయన గుర్తు చేశారు.

భాషా ప్రావీణ్యం - ఉపాధికి మార్గం..వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో నెగ్గుకురావాలంటే భాషా పరిజ్ఞానం ఎంతో అవసరమని, అది పుస్తకాల ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. తెలుగుతో పాటు హిందీ, ఆంగ్ల భాషల్లో పట్టు సాధిస్తే విదేశాల్లోనూ మెరుగైన ఉపాధి పొందే అవకాశం ఉంటుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. లైబ్రరీలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ ప్రతి, అరుదైన తాళపత్ర గ్రంథాలు, విలువైన పుస్తకాల ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది.

సెంట్రల్ లైబ్రరీ కో-ఆర్డినేటర్ ఎం. శ్రావణి అధ్యక్షతన జరిగిన ఈ సభలో జిల్లా గ్రంథాలయ సంస్థ డిప్యూటీ లైబ్రేరియన్ రమణ, విశ్రాంత ఆచార్యులు వరుణకుమారి గ్రంథాలయాల ఆవశ్యకతపై ప్రసంగించారు. ఇంజనీరింగ్, ఫార్మసీ, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుస్తక పఠనంపై తమ అభిప్రాయాలను పంచు కున్నారు. అనంతరం అతిథులను వర్సిటీ తరపున ఘనంగా సత్కరిం చారు.పుస్తకం ఒక మిత్రుడు.. అది జ్ఞానాన్ని ఇవ్వ డమే కాకుండా ఒత్తిడి లేని జీవనానికి మార్గం చూపుతుంది అని ఆచార్య కె. రాంజీ, ఉపకులపతి తెలిపారు.




# మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు బండి రామకృష్ణ (ఆర్కే) ఘన నివాళి

ప్రజాభూమి బ్యూరో
కృష్ణాజిల్లా



హైదరాబాద్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు అకాల మరణం పట్ల మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, కృష్ణా జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ (ఆర్కే) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు పరామర్శ గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని భాస్కరరావు నివాసానికి చేరుకున్న బండి రామకృష్ణ , ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని మరియు వారి కుటుం బ సభ్యులను పరామర్శించారు. ఈ క్లిష్ట సమయంలో ఆ భగవంతుడు వారి కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.భాస్కరరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో బండి రామకృష్ణ గతో పాటు కొట్టే వెంకట్రావు శాయన శివయ్య మరియు ఇతర ముఖ్య నాయకులు, అనుచరులు పాల్గొన్నారు.



# పార్టీని బలోపేతం చేయటం లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకం

❖ వైయస్సార్ సిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్

❖ పెనుగంచిప్రోలు వసంత విహార్ గార్డెన్స్ నందు జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీల సమావేశం లో నేతల పిలుపు



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
ప్రతి బూత్ స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటం అత్యంత ముఖ్యమని బూత్ కమిటీ సభ్యులు కీలకపాత్ర పోషించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ తో సహా వక్తలు పిలుపు ఇచ్చారు.గురువారం పెనుగంచిప్రోలు వసంత విహార్ గార్డెన్స్ లో జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ , జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ తన్నీరు నాగేశ్వరరావు , రాష్ట్ర బూత్ కమిటీ విభాగ అధ్యక్షులు కే సుధాకర్ రెడ్డి , జిల్లా బూత్ కమిటీల విభాగ అధ్యక్షులు సయ్యద్ అలీమ్ , రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ప్రతి బూత్ స్థాయిలో పార్టీని బలో పేతం చేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. బూత్ కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలని సూచించారు .ప్రతి కార్యకర్త ప్రజలతో సన్నిహితంగా ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు .ప్రతి కార్యకర్త తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు .ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీపై విశ్వాసాన్ని మరింత పెంచాలని సూచించారు. అలాగే రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి బూత్‌లో సమన్వయంతో పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీపై నమ్మకాన్ని మరింత బలపడేలా బూత్ కమిటీ నేతలు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, జడ్పీటీసీ సభ్యులు వూట్ల నాగమణి- నాగేశ్వరరావు, యేసుపోగు దేవమణి శ్రీనివాసరావు, జగ్గయ్యపేట, వత్సవాయి పెనుగంచిప్రోలు, నందిగామ మండల బూత్ కమిటీ అధ్యక్షులు తంగిరాల రాము, షేక్ జాన్ మియా నందిగామ నరేష్, తోట మురళీకృష్ణ, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట, వత్సవాయి నందిగామ మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, బూడిద నరసింహారావు, గుత్తా శంకరావు రేఖ శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర బీసీ సెల్ విభాగ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, రాష్ట్ర మహిళా విభాగ అధికార ప్రతినిధి సంపత్ విజిత, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు చంగవల్లి సాయిరాం, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, కార్యకర్తల అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# మచిలీపట్నంలో ఆధ్యాత్మిక పండగ

## వేణుగోపాలుని సన్నిధిలో శిఖర ప్రతిష్ఠా మహోత్సవం

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
బందరు నగరం ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయింది. స్థానిక చలరస్తా సెంటర్ వద్ద కొలువై ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవస్థానం గురువారం భక్తజన సంద్రమైంది. అత్యంత వైభవోపేతంగా జరిగిన ఆలయ రాజగోపురం, వివిధ ఉపాలయాల శిఖర ప్రతిష్ఠా కార్యక్రమాలతో ఈ ప్రాంతమంతా వేద మంత్రోచ్ఛారణలతో మారుమోగింది.వైభవంగా శిఖర, పునః ప్రతిష్ఠా కార్యక్రమాలు ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రాజగోపురం, కళ్యాణమండపం, యాగశాలతో పాటు శ్రీ సీతారాముల ఉపాలయం, ఆంజనేయస్వామి ఉపాలయాల శిఖర ప్రతిష్ఠలు శాస్త్రోక్తంగా జరి గాయి. వీటితో పాటు ద్వారపాలకుల పునః ప్రతిష్ఠా కార్యక్రమాన్ని వేద పండితులు మేళతాళాల నడు మ, శాస్త్రోక్త విధివిధానాలతో నిర్వహించారు. హోమాలు.. ఆశీర్వచనాలు..ప్రతిష్ఠా మహోత్సవంలో భాగంగా ఆలయ అర్చకులు, వేద పండితులు ప్రత్యేక హోమాలు, యాగాలు నిర్వహించారు. యజ్ఞ గుం డాల నుండి వెలువడిన పవిత్ర ధూపం, మంత్రోచ్ఛారణలు భక్తులలో భక్తి భావాన్ని నింపాయి. అనం తరం భక్తులకు వేద పండితులు ఆశీర్వచనాలు పలికి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.అట్టహాసంగా అన్నప్రసాద వితరణఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ చేపట్టారు. వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ ఆధ్యాత్మిక క్రతువులో పలువురు ప్రముఖులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారుతిక్కిశెట్టి రామ్మోహనరావు (ఆలయ ఈవో)శ్రీరామచంద్రమూర్తి (దేవాలయ చైర్మన్)గడ్డంరాజు, దేవనూరు వీరబాబు, పల్లపాటి సుబ్రహ్మణ్యం (నగర ప్రముఖులు)చిట్టీ కుమారి, గరుడ సేవ సభ్యులు, దేవస్థాన పాలకమండలి సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు : జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఎం. నవీన్‌శ్రీ

### సత్యసాయి సేవా సమితి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఇన్చార్జ్ కలెక్టర్, అదనపు ఎస్పీ బి.సత్యనారాయణ

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
జిల్లాలో భానుడు భగభగమంటున్నాడు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రావద్దని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఎం. నవీన్ సూచించారు. గురువారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన



చలివేంద్రాన్ని అదనపు ఎస్పీ సత్యనారాయణతో కలిసి ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వయంగా మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు.జాగ్రత్తలే ప్రాణ రక్షణ - ఇన్చార్జ్ కలెక్టర్ సూచనలుఎండల వేడి నుంచి ఉపశమనం పొందేందుకు కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు:బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తెల్లని కాటన్ వస్త్రాలు ధరించాలి.రక్షణ: ఎండ తగలకుండా తలకు టోపీ లేదా తలపాగా (రుమాలు) కట్టుకోవాలి.శరీరంలో నీటి శాతం తగ్గకుండా మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి పానీయాలు ఎక్కువగా తీసుకోవాలి.ప్రజల దాహార్తిని తీర్చేందుకు శ్రీ సత్యసాయి సేవా సమితి వారు మంచినీటితో పాటు మజ్జిగ పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని ఇంచార్జ్ కలెక్టర్ నవీన్ తెలిపారుసేవా దృక్పథంలో సాయి సమితి సాటిలేనిది ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ.. సాయి సమితి సేవా కార్యక్రమాలను కొనియాడారు.ప్రతి సోమవారం కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయంలో జరిగే మీ కోసం కార్యక్రమానికి వచ్చే ప్రజలకు సమితి వారు ఉచితంగా అల్పాహారం, మంచినీరు అందించడం గొప్ప విషయమన్నారు.ప్రతి ఏటా క్రమశిక్షణతో చలివేంద్రాన్ని నిర్వహిస్తూ ప్రజల దాహం తీరు స్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సహాయ కమిషనర్ గోపాల రావు, సాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు కొమరగిరి చంద్రశేఖర్, కన్వీనర్ పోతుకూచి ఆంజనేయ కుమార్, సహ కన్వీనర్ ఆనుమకొండ వెంకటేశ్వరరావు, పోలీసు అధికారులు మరియు సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుంచె నానిని పరామర్శించిన మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ రావు



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని ని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని తన నివాసంలో కోలుకుంటున్న నానిని కొనకళ్ళ సోదరులు మరియు ఇతర ముఖ్య నాయకులు మర్యాదపూర్వకముగా కలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరాఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణ రావు కుంచె నాని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించి, ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో ప్రజా సేవలోకి రావాలని ఆకాంక్షించారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధిలో నాని పోషి స్తున్న క్రియాశీలక పాత్రను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.పరామర్శించిన ప్రము ఖులు నారాయణ రావు తో పాటు కుంచె నానిని పరామర్శించిన వారిలోకొనకళ్ళ బుల్లయ్య (రాష్ట్ర బీసీ నాయకులు)యార్లగడ్డ సీతారామయ్య బత్తిన దాసు బొర్రా నాగరాజు సాయి మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి, స్వయంగా వచ్చి పరామర్శించినందుకు కుంచె నాని కొనకళ్ళ సోదరులకు మరియు ఇతర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజల దాహార్తిని తీరుస్తున్న కొల్లు ఫౌండేషన్

### కోనేరు సెంటర్‌లో ఘనంగా మజ్జిగ పంపిణీ.. వేసవి తాపానికి చల్లని ఉపశమనం




ప్రజాభూమి బ్యూరో
కృష్ణాజిల్లా
బందరు కోటలో భానుడు భ గ భ గ లాడుతున్నాడు. మండుతున్న ఎండలతో జనం అల్లాడిపోతున్నారు. ఈ క్లిష్ట సమయంలో సామాన్యుడి దాహార్తిని తీర్చేందుకు కొల్లు ఫౌండేషన్ మరోసారి తన ఉదారతను చాటుకుంది. ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ప్రధాన కూడలి అయిన కోనేరు సెంటర్‌లో భారీ స్థాయిలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.క్యూ కట్టిన జనం.. చల్లని స్వాగతంరద్దీగా ఉండే కోనేరు సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం వద్దకు బాట సారులు, వాహనదారులు, కూలీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మండుటెండలో గొంతు తడుపుకునేందుకు వచ్చిన ప్రజలకు నిర్వాహకులు ఎంతో ఆప్యాయంగా చల్లని మజ్జిగను అందజేశారు. కొల్లు ఫౌండేషన్ చేస్తున్న ఈ సేవా కార్యక్రమంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాజకీయాల కంటే ప్రజా సేవే మిన్న అనే సంకల్పంతో కొల్లు ఫౌండేషన్ అడుగులు వేస్తోంది. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి.నిర్వాహక బృందంముందుండి నడిపించిన నేతలుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు స్వయంగా పాల్గొని ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం విశేషం. పంపిణీలో పాల్గొన్న వారుసీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, డాక్టర్ ధనవంత్రి ఆచార్య, గుమ్మడి విద్యాసాగర్, మెట్టు సూరిబాబు.మాజీ కార్పొరేటర్ దేవరపల్లి అనిత, వేమూరి శ్రీదేవి, కరెడ్ల సుశీల.పాలపర్తి పద్మజ, లంకిశెట్టి నీరజ, పద్మ తదితరులు.ఆరోగ్యమే మహాభాగ్యం..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వడదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న సమయాల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి పానీయాలు తీసుకోవాలని కోరారు. సేవా కార్యక్రమాల్లో కొల్లు ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వారు పునరుద్ఘాటించారు.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 24, ఏప్రిల్ 2026


## జూబ్లీహిల్స్ లో నాదెండ్ల భాస్కరరావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన రెడ్డి అప్పల నాయుడు.



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఇంచార్జి మంత్రి, జనసేన పార్టీ పిఏసి చైర్మన్ గౌరవ నాదెండ్ల మనోహర్ తండ్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ హైదరాబాద్ నగరంలోని జూబిలీహిల్స్ లో గల వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన పార్థివ దేహం వద్దకు వెళ్లి, పూలమాలలు అర్పించి, వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పించిన ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు.. నివాళులు అర్పించిన వారిలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు శాసనసభ్యులు పట్సమట్ల ధర్మరాజు, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా డిసిఎంస్ చైర్మన్ చాగంటి మురళి కృష్ణ (చిన్న) తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల్లో చైతన్యం... సైబర్, పోక్సో, డ్రగ్స్‌పై అవగాహన




ప్రజా భూమి ప్రతినిధి–నూజివీడు

నూజివీడు త్రివిధ స్కూల్‌లో గురువారం జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సైబర్ నేరాలు, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని నూజివీడు గ్రామీణ సీఐ కె. రామకృష్ణ నిర్వహించి విద్యార్థులకు సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అపరిచిత లింకులు, సందేశాలు ఓపెన్ చేయవద్దని, ఓటీపీ వంటి వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాల పట్ల ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయం వంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనుమానాస్పద లేదా అసాంఘిక కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు లేదా డయల్ 112కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేతనాల పెంపు, మే నెలకు పూర్తిస్థాయి సెలవులు కోరుతూ అంగన్వాడీల వినతి



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలంటూ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కలసి వినతి పత్రం సమర్పించారు. గురువారం బరింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2019 సంవత్సరం నుంచి ఇప్పటివరకు తమ వేతనాల్లో ఎలాంటి పెంపు జరగలేదని, ఇదే సమయంలో నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా పెరగడంతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే వేతనాలను పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ద్వారా కోరారు. అలాగే, ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులు హాజరుకావడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మే నెల మొత్తానికి వేసవి సెలవులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రెండు ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కోరుతూ అంగన్వాడీ సిబ్బంది వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే ఈ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు,, ప్రాజెక్ట్ లీడర్ కే పుష్ప, రామలక్ష్మి, నాగమణి, సుజాత, సుధారాణి, భూదేవి, పాల్గొన్నారు.

## బాలికలు ఉన్నత విద్యల్లో రాణించాలి.

– ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.కుసుమ.



ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

బాలికలు ఉన్నత విద్యల్లో రాణించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.కుసుమ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ వృత్తి విద్యా కోర్సులలో జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన కళాశాల విద్యార్థినులను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ జి.కుసుమ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుసుమ మాట్లాడుతూ బాలికలు ఉన్నత విద్యావంతులై, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలన్నారు. బాలికల విద్యకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బాలికల లక్ష్యసాధనకు పేదరికం అడ్డం కాకూడదన్నారు. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ ఇంటర్మీడియట్ ఎం ఎల్ టి లో జిల్లా ద్వితీయ స్థానం సాధించిన ప్రవల్లిక, మొదటి సంవత్సరం ఒకేషనల్ ఇంటర్మీడియట్ సిఎస్ ఇ విభాగంలో జిల్లాస్థాయి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న సమీరలను శాలువాతో ఘనంగా సత్కరించారు. జనరల్ ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో 428 మార్కులు సాధించిన జె.దేవి శ్రీ చందనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి నిర్మాణ పనులలో అధికారులు సమన్వయంతో పనిచెయ్యాలి

### ఉభయ జిల్లాలు జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.

ఉభయ జిల్లాలో అభివృద్ధిలో కలిసికట్టుగా పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో గురువారం స్థాయీ సంఘ సమావేశాలను జిల్లా పరిషత్తు సిఇవో పి.జగదాంబ, ఉభయ జిల్లాలు అధికారులు, జిల్లా పరిషత్తు సభ్యులతో కలసి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ 1 వ, 7 వ స్థాయి సంఘాలు సమస్యలు, రెండవ విడతగా 2,3,4,5,6 స్థాయి సంఘాలు సమస్యలుపై సమీక్షంచారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్తు చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పదంలో నడిపించుటకు అందరు సహకారంతో ముందుకు సాగుతున్నామని, అధికారలు పాత్ర కీలకమైనదన్నారు. జిల్లాలో మంజూరైన కొన్ని పనులు పూర్తిచేయని కారణంగా ఇంకా కొన్ని పనులు పెండింగ్లో ఉన్నాయని, వాటిని నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉమ్మడి జిల్లాలో పౌరసరఫరాలు ద్వారా అమలు చేస్తున్న రేషన్ పంపిణీ, రైసు కార్డ్స్, ధాన్యం కొనుగోలు వంటి అంశాలుపై సమీక్షించారు. ప్రతి గ్రామాన్ని చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని ఆ దిశగా శానిటేషన్, మురుగునీరు పారుదల అయ్యేలా డ్రైనేజిలను శుభ్రం చేయడం, త్రాగునీటి సమస్యలను పక్కాగా పరిష్కరించాలన్నారు. ఎక్సైజ్ శాఖపై సమీక్షిస్తూ జిల్లా పరిషత్ పరిధిలో గల ఉభయ గోదావరి జిల్లాలో గంజాయి, సారా, బెల్ట్ షాప్స్ అరికట్టేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. డిఆర్డిఏ ద్వారా ఎన్టీఆర్ పెన్షన్స్ భరోసా, ఎస్ హెచ్ జి గ్రూపులకు బ్యాంకు రుణాలు, స్త్రీనిధి వంటి అంశాలుపై సమీక్షించారు. ఉమ్మడి జిల్లాలో డ్వామా ద్వారా చేపట్టిన అవెన్యూ ప్లాంటేషన్, జలహారతి పై సమీక్షించారు. వేసవి దృష్ట్యా జిల్లాలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా ప్రతి గ్రామంలో చెరువులు నింపడం, బోర్లు రిపేర్లు చేయటం వంటి ప్రక్రియను వేగవంతం చేసి పక్కా ప్రణాళికతో త్రాగు నీటిని గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ పంచాయితీ అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖపై సమీక్షిస్తూ గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన కల్పించి గృహ నిర్మాణాల్లో పూర్తి చెయ్యాలని అన్నారు. అదే విధంగా ఇళ్లస్థలాలు కొరకు కొత్తగా దరఖాస్తు చేసిన వారి దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్తు సిఇవో పి.జగదాంబ, ఉభయ జిల్లాలు వివిధ శాఖలు అధికారులు, జిల్లా పరిషత్తు సభ్యులు, జిల్లా పరిషత్తు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

- ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రత్యేక డ్రైవ్
- చురుకుగా అడ్మిషన్ ప్రక్రియ
- తల్లిదండ్రులకు అవగాహన
- పాలకొల్లు అర్బన్ అండ్ రూరల్..

## మా పాఠశాలకు రారండోయ్...



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ ప్రక్రియ ను విస్తృతంగా చేపట్టేందుకు విద్యాశాఖ సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతుంది. బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పిద్దాం అనే నినాదంతో పాలకొల్లు అర్బన్ మరియు రూరల్ లో ప్రతి ఇంటికి చేరేలా 17/4/26 నుండి 23/04/2026 వరకు అడ్మిషన్ డ్రైవ్ శ్రీకారం చుట్టింది. ఈ నైపద్యంలో విద్యాశాఖ అధికారులు విస్తృతంగా పర్యటించుచున్నారు” బడి పిలుస్తుందని అనే పోస్టర్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన బోధన. మెరుగైన సదుపాయాలు . విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి. విద్యాశాఖ తీసుకుంటున్న చర్యలను ప్రజలకు తెలియజేశారు. ఆయా వార్డుల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, ఎన్రోల్మెంట్ కార్యక్రమాలు నిర్వహించారు. విద్య పొందటం ప్రతి చిన్నారి హక్కు ని స్థానిక విద్యాశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. బడి ఈడు పిల్లలు ఎవరు బడి బయట ఉండకూడదు అని అనే లక్ష్యంతో ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని. ముందుగా ఉపాధ్యాయులు తమ పరిధిలో ఉన్న డ్రాప్ ఔట్ విద్యార్థులను గుర్తించి . వారు తిరిగి పాఠశాలకు వచ్చేలా వారికి పున ప్రవేశం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలి. దీనికి సంబంధించిన ఆ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో మాట్లాడి అవసరమైతే ప్రత్యేకమైన కౌన్సిలింగ్ ఇచ్చి విద్య యొక్క అవశ్యకతను వివరించాలని విద్యాశాఖ అధికారులు సూచించారు . ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు స్పష్టంగా వివరించి ముఖ్యంగా ఉచిత పాఠ్యపుస్తకాలు . యూనిఫామ్. మధ్యాహ్న భోజన పథకం. డిజిటల్ తరగతులు. ఇంగ్లీష్ మీడియం బోధన. మనబడి మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా మెరుగైన మౌలిక వసతులు వంటి అంశాలును వివరించి తద్వారా తల్లిదండ్రుల నమ్మకం పెంచాలని చెప్పారు.

**ప్రభుత్వ సదుపాయాలను వినియోగించుకోవాలి...ఎం ఈ ఓ :జి వీరాస్వామి**

విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయుటకు ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని. బడి పిలుస్తుంది ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు గణనీయంగా పెరుగుతున్నాయని భావిస్తున్నాం. అని తెలిపారు.

# మంచి ఆహారపు అలవాట్లు అవసరం.



ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

ప్రతి ఒక్కరు మంచి ఆహారపు అలవాట్లను కలిగి ఉండాలని సి డి పి ఓ యు వి.పద్మావతి అన్నారు. పోషణ పక్వాడ్ ముగింపు కార్యక్రమం గురువారం బుట్టాయిగూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీడీపీఓ పద్మావతి మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో పోషణ్ పక్వాడా కార్యక్రమం ఏప్రిల్ 9వ తేదీ నుండి 23 వరకు ప్రతి అంగన్వాడి సెంటర్లో జరిపినట్లు చెప్పారు. లబ్ధిదారులైన గర్భవతులు, బాలింతలు, కుటుంబంలోని ఇతర వ్యక్తులు కూడా ఈ కార్యక్రమంలో చెప్పిన విషయాలను అవగాహన చేసుకుని, మంచి ఆహారపు అలవాటులను కలిగి ఉండాలని సూచించారు. ఇంట్లో తయారు చేసిన ఆహార పదార్థాల్ని కుటుంబ సభ్యులకు, పిల్లలకు అందించాలని అన్నారు. జంక్ ఫుడ్స్, కూల్ డ్రింక్స్, చిప్స్ లాంటి ఆహార పదార్థాలను తీసుకోరాదని, వీటిని నిల్వ ఉంచడానికి వాడే రసాయనిక పదార్థాల కారణంగా అనారోగ్యానికి గురవుతామని హెచ్చరించారు. సాధ్యమైనంత వరకు ఇంట్లో తయారుచేసిన ఆహార పదార్థాలనే తీసుకోవాలని అన్నారు. చిన్నారులకు ఎక్కువ సమయం సెల్ఫోన్ వాడే అవకాశం ఇవ్వరాదని, దానివలన సెల్ఫోన్ నుండి రేడియేషన్ విడుదలయ్యి పిల్లలకు హాని కలిగిస్తాయని, మెదడు ఎదుగుదలను ఆపుతాయని తెలిపారు. సిహెచ్ఓ కోటేశ్వరి మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుండి మహిళలు మంచి పోషకాహారం తీసుకోవాలని, అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, సుఖప్రసవాలు జరుగుతాయని చెప్పారు. జి ఎం ఎస్ కే షెమిలా, సూపర్వైజర్ ఝాన్సీ మాట్లాడుతూ పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు మంచి ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. బిపి, షుగర్, ఊబకాయం, రాకుండా మనల్ని మనమే కాపాడుకోవాలని, రెండు సంవత్సరాల లోపు పిల్లల్లో మెదడు ఎదుగుదల 85% శాతం ఉంటుందని ఈ ఎదిగే వయసులో పిల్లలకి మొబైల్ ఇవ్వరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్త, తదితరులు హాజరయ్యారు.

## ఏపీ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సభ ప్రాంగణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్. ఎస్పీ



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయు డు దెందులూరు మండలం, గోపన్న పాలెం గ్రామంలో పర్యటన నేపథ్యంలో, ఏలూరు జిల్లా యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పా ట్లను జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి,కె. ప్రతాప్ శివ కిషోర్, సభా ప్రాంగణాన్ని పరిశీలించారు జిల్లా కలెక్టర్ ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఇతర అధికారులతో కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజనింగ్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ముఖ్య మంత్రి యొక్క పర్యటన మార్గం లో జిల్లా ఎస్పీ స్వయంగా పర్యటించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. కీలక ప్రాంతాల అయ్యిన హెలిప్యాడ్ ప్రాంతం, లబ్ధిదారులకు పథకాలు అందించే వేదిక ప్రాంతాలు, ముఖ్యమంత్రి పర్యటించనున్న నివాస గృహాల ప్రదేశాలు, కాన్వాయ్ మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. స్పష్టమైన ఆదేశాలు పర్యటనలో ఎటువంటి అంతరా యం లేకుండా సాఫీగా సాగేందుకు భద్రతా ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత అధికా రులకు స్పష్ట మైన ఆదే శాలు జారీ చేసినారు. భద్రత విషయంలో రాజీ లేకుండా భద్రత చర్యలు తీసుకున్నట్లు గా జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ఉన్నత స్థాయి ఏ ఎస్ ఎల్ కార్యక్రమంలో జంగారెడ్డి గూడెం ఏఎస్పీ జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, ట్రైనీ ఐపీఎస్ జయ శర్మ, ఏ ఆర్ అదనపు ఎస్పీ జీ.ముని రాజా నూజివీడు డిఎస్పీ కె వి వి ఎన్ వి ప్రసాద్ ఏ ఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఆర్ ఐ పవన్ కుమార్, సతీష్ పెదవేగి ఇన్స్పెక్టర్ శ్రీ సి హచ్ రాజశేఖర్, ఏఆర్ ఆర్ఐ సతీష్, దెందులూరు ఎస్ఐ శివాజీ పెదపాడు ఎస్ఐ ఆర్ శ్రీను పలువురు పోలీసు, ఇతర శాఖల అధికా రులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు ఇందిరకు ఘన సన్మానం



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం వట్టిగుడిపాడు ఎంపీయుపి పాఠశాలలో ఎస్జీటీగా సేవలందించిన వి.ఇందిర ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు ఎస్.హేబెలు, కే.ఆనంద్ కుమార్ హాజరై, 28 సంవత్సరాల సుదీర్ఘ ఉపాధ్యాయ సేవలో అనేక మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చిన ఆమె కృషిని ప్రశంసించారు. గ్రామ ఎంపీటీసీ సభ్యుడు వి.యేసు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడగా, అనంతరం పాఠశాల సిబ్బంది ఇందిర దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కె కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...“ ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం”



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనలు మరియు కళాశాలవిద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ప్రఖ్యాత రచయిత విలియం షేక్ స్పియర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రపంచ ఆంగ్లభాషా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు షేక్ స్పియర్ చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు . అనంతరం ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ప్రసంగిస్తూ నేటి సమాజంలో అన్నీరంగాలలో రాణించడానికి ఆంగ్లభాష ప్రావీణ్యం ఎంతో అవసరమని పేర్కొనడంతో పాటు ఆంగ్ల భాష యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ఐ క్యూ ఎ సి కో–ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు , ఎం విజయ కృష్ణ, పి కల్పన తో పాటు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సెన్సస్-2027లో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలి



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

సెన్సస్–2027 లో భాగంగా స్వీయ నమోదు పై గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం తాళ్లపూడి తహసీల్దార్ శ్రీమతి ఎన్. లక్ష్మి లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించి. అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లక్ష్మి లావణ్య మాట్లాడుతూ రాబోయే సెన్సస్–2027లో ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే విధానం ద్వారా సమగ్ర, ఖచ్చితమైన సమాచారం సేకరణ సాధ్యమవుతుందని తెలిపారు. స్వీయ నమోదు ప్రక్రియ ద్వారా ప్రజలు తమ కుటుంబ వివరాలను సులభంగా, పారదర్శకంగా నమోదు చేసుకునే అవకాశం కలుగుతుందని, తద్వారా ప్రభుత్వ పథకాలు సరైన లబ్ధిదారులకు చేరేలా సహకారం అందుతుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకుని సెన్సస్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, గ్రామ స్థాయి సిబ్బంది, వాలంటీర్లు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట అభివృద్ధికి ముఖ్యమంత్రి ఆమోదం - కీలక ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలు చర్చించబడ్డాయి. సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు నియోజకవర్గ అవసరాలను సీఎం దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి తక్షణ ఆమోదం తెలిపారు. సమావేశంలో భాగంగా కొత్తపేట నియోజకవర్గానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. కొత్తపేటలో బీసీ, ఎస్సీ కమ్యూనిటీల కోసం రూ. 5 కోట్ల చొప్పున సామాజిక భవనాల నిర్మాణానికి లాంఛన ప్రాయ అనుమతి లభించింది. అత్యవసర సేవలను బలోపేతం చేయడానికి ఆలమూరులో ఆధునిక 'ట్రామా కేర్ సెంటర్' ఏర్పాటు చేయడానికి సీఎం అంగీకారం తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా అందించేందుకు కొత్తపేటలో నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి ఆమోదం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కులాలు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, వైద్య సేవల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బంగారుతో పాటు అంబేద్కర్ జిల్లా ప్రజాప్రతినిధులు (ఎంపీ, ఎమ్మెల్యేలు) కొత్తపేట నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులకు తక్షణమే నిధులు మంజూరు చేసినందుకు సీఎం చంద్రబాబుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి సమాజంలో పోషణ పక్వాడ చాలా కీలకం

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ డాక్టర్ రాయపాటి శైలజ





ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్‌లో 8వ జిల్లా స్థాయి పోషణ పక్వాడ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. మహిళలు, గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నపిల్లల ఆరోగ్య పరిరక్షణ, సరైన పోషకాహారం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ డా.రాయిపాటి శైలజ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ఎస్ఈపీసీఆర్ కమిటీ సభ్యులు ఎం.జే. సూర్యనారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా పోషణ పక్వాడ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ డా. రాయిపాటి శైలజా మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో పోషణ పక్వాడ కార్యక్రమం అత్యంత అవసరమైందని పేర్కొన్నారు. గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండడం వల్ల గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల సంరక్షణలో పెద్దలు ముఖ్యపాత్ర పోషించేవారని, అయితే నేటి పరిస్థితుల్లో ఆ కుటుంబ వ్యవస్థ తగ్గిపోవడంతో పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణ బాధ్యతను మరింత విస్తృతంగా తీసుకుని వివిధ పథకాల ద్వారా పోషకాహారం, వైద్య సేవలు అందిస్తోందని తెలిపారు. ఆరోగ్యవంతమైన, బాధ్యత కలిగిన పౌరులుగా తమ చిన్నారులను తీర్చిదిద్దవలసిన బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రుల మీద ఉందని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ మాట్లాడుతూ.. పోషణ పక్వావడ కార్యక్రమానికి సంబంధించి ఈ నెల తొమ్మిది నుంచి గ్రామ, మండల స్థాయిలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకుని నేడు జిల్లాస్థాయిలో నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఒక బిడ్డ పుట్టిన సమయం నుండి ఆరు సంవత్సరాల వయస్సు వరకు మెదడు అభివృద్ధి అత్యంత కీలక దశలో ఉంటుందని అన్నారు. ఈ ఆరు సంవత్సరాల కాలంలో పిల్లల శారీరక, మానసిక, మేధో వికాసానికి సరైన పోషకాహారం తప్పనిసరి అని వివరించారు. ఆ వయస్సులో జరగాల్సిన మార్పులు సక్రమంగా జరిగేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు పోషకాహారం అందించడమే కాకుండా ప్రాథమిక విద్యా బోధన, అలవాట్ల పెంపుపై కూడా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. అలాగే తల్లిదండ్రులకు, ముఖ్యంగా తల్లులకు పిల్లల ఆహారం, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత, ఎదుగుదలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ఏ ఒక్క అంగన్‌వాడీ కేంద్రంలోనూ పిల్లలు పోషకాహార లోపంతో బాధపడకూడ దనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందుకు తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో అవసరమని ఆయన పిలుపునిచ్చారు. పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి కుటుంబం పోషకాహారం, పరిశుభ్రత, సమయానికి వైద్య పరీక్షలు వంటి అంశాలపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పోషణపై మరింత చైతన్యం పెరిగే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహిస్తోందన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నపిల్లలకు ఏ విధమైన పోషణ అందించాలి, ఏ ఆహారం తీసుకోవాలి, ఆరోగ్య సమస్యలను ఎలా నివారించాలి అనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. పిల్లలు ఆరోగ్యంగా అభివృద్ధి చెందితేనే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యమే సమాజ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు కూడా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఐసీడీఎస్ పీడీ సీహెచ్‌లక్ష్మి మాట్లాడుతూ.. జిల్లాలో పోషణ పక్వాడ కార్యక్రమం ఈనెల తొమ్మిది నుంచి 23 వరకు చిన్నారుల పోషకాహారం, ఆరోగ్య అలవాట్లు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. చిన్నపిల్లలను మొబైల్ ఫోన్ల ప్రభావం నుండి దూరంగా ఉంచేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పిల్లల పెంపకంలో ఉత్తమ పాత్ర పోషిస్తున్న తల్లులను "సూపర్ మామ్స్"గా గుర్తించి బహుమతులు అందించడం జరుగుతోందన్నారు. ఇది ఇతర తల్లులకు కూడా ప్రేరణగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషకాహారానికి సంబంధించిన ప్రదర్శనలు, అవగాహన స్టాల్స్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ చిత్ర అధికారులు ఈ సందర్భంగా పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్, మెప్మా పీడీ టి.కనకరాజు, డీసీపీవో వెంకటరావు, సీడీపీవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయాలి: పాలూరి సత్యానందం

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట



ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలు, ఎండల తీవ్రత నేపథ్యంలో సోలార్ శక్తి వినియోగాన్ని విస్తృతంగా పెంచాల్సిన అవసరం ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి ప్రజాధనాన్ని ఆదా చేయాలని ఆయన సూచించారు. ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన "పిఎం సూర్య ఘర్ యోజన - ముఫ్త్ బిజిలీ యోజన" ఒక ప్రతిష్ఠాత్మక పథకమని పేర్కొంటూ, ఇళ్లపై రూఫ్ టాప్ సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునేలా ప్రజలను ప్రోత్సహించడమే దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ పథకం ద్వారా నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందే అవకాశం ఉందని, ప్రభుత్వ సబ్సిడీలు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ పథకం ప్రయోజనాలను పొందేందుకు విద్యుత్ శాఖ, మున్సిపల్ కార్యాలయాలు, గ్రామ/వార్డు సచివాలయాలను సంప్రదించవచ్చని తెలిపారు. సోలార్ ప్యానల్స్ ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గడమే కాకుండా, అదనపు విద్యుత్ ఉత్పత్తి చేసి ఆదాయం కూడా సంపాదించవచ్చని చెప్పారు. ఇటీవల ఏప్రిల్ నెలలోనే తీవ్ర ఎండలు పడుతున్నాయని, తరచూ విద్యుత్ అంతరాయాలు కలుగుతున్నాయని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి అధికారులు విద్యుత్ సరఫరాను నిరంతరంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు సోలార్ శక్తి కీలకమని, భవిష్యత్‌లో విద్యుత్ సంక్షోభాన్ని తగ్గించడానికి ఇది ఉత్త

# ప్రభుత్వాలు మారిన అభివృద్ధి శున్యం అనడానికి నిదర్శనం.. సిరిపురం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణం

ప్రజభూమి ప్రతినిధి - ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో సుమారు 30 సంవత్సరాల పైబడి కొనసాగుతున్న స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు కనీస వసతులకి సైతం నోచుకోకపోవడం విద్యార్థిని విద్యార్థులకి సైతం అంతుచిక్కని సమస్యగా మారింది. వివరాల్లోకి వెళితే స్థానిక హై స్కూల్ నందు గ్రామం లో విద్యార్థిని విద్యార్థులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలనుంచి సుమారు 400కు పైబడి స్కూల్ నందు చదువుతున్నారు. గ్రామంలో డంపింగ్ యార్డ్ లేక స్కూలు ఆవరణ చుట్టూ కుప్పలు తెప్పలుగా చెత్తను వేయడం వల్ల విద్యార్థినీ విద్యార్థుల అనారోగ్యానికి శాపంగా మారుతుంది. ప్రధానంగా విద్యార్థినులకు బాత్రూం వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల, అర కోర ఉన్నప్పటికీ శుభ్రత లోపించడం వల్ల విద్యార్థినీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. టైంకి వచ్చామా... పాఠాలు చెప్పామా జీతాలు తీసుకున్నామా టైంకి వెళ్ళిపోయామా.. అన్నట్లు స్కూల్ వాతావరణాన్ని పట్టించుకోని ఉపాధ్యాయుల వైఖరి ఒకవైపు, ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చిన సరే పట్టించుకోని అధికారుల వైఖరి మరోవైపు. ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థులకు అందించే నాటి అమ్మఒడి నుంచి నేటి తల్లి కి వందనం వరకు ఇచ్చే 15 వేలు కి 2 వేలు ప్రత్యేకించి స్కూల్లో మరమ్మత్తుల కోసంఅని స్కూల్ శుభ్రత కోసం అని తీసుకుంటున్న డబ్బులు ఏమైపోతున్నట్టు.. స్కూలు ఆవరణలో పెట్టిన సిసి కెమెరాలు ఏమయ్యాయి.. అసలు విద్యార్థిని విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించని స్కూల్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు.. గ్రామంలో ఉన్న చెత్తని



అంత తీసుకొచ్చి స్కూల్ ఆవరణలో వేయడం పట్ల పంచాయతీ అధికారుల పనితీరు కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది..

# మే 1 నుండి మైసూర్, హిసార్‌లకు రెగ్యులర్ రైలు సర్వీసులు

## ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ ఉదయ భాస్కర్ సూచన



ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

కాకినాడ పట్టణం నుండి కర్ణాటకలో మైసూర్, రాజస్థాన్ లో హిసార్ ప్రాంతాలకు ఇకనుండి ప్రత్యేక రైళ్ల స్థానంలో రెగ్యులర్ రైలు సర్వీసులు నడిపేందుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపిందని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ మైసూర్, హిసార్‌లకు ప్రయోగాత్మకంగా రైల్వే శాఖ ఇప్పటివరకు ప్రత్యేక రైళ్లు నడపగా, ప్రయాణికుల నుండి మంచి స్పందన వచ్చి రైళ్ళను రెగ్యులర్ చేయాలని డిమాండ్ రావడంతో, ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు ప్రత్యేక రైళ్ళను రెగ్యులర్ చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను పలుమార్లు వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేయడంతో పాటు, గడిచిన పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రైల్వే శాఖమంత్రితో ప్రత్యేకంగా భేటీ అయ్యి చర్చించడంతో సానుకూలంగా స్పందించి మే 1 నుండి ప్రతి సోమవారం, శుక్రవారం మైసూర్ కు, ప్రతి మంగళవారం హిసార్‌కు రెగ్యులర్ రైళ్లు నడిపేందుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపిందన్నారు. మరోవైపు రెగ్యులర్ రైళ్లతో ప్రయాణికులకు ఇకనుండి అదనపు ప్రయోజనాలు కలగనున్నాయని, ఈ రెండు రైలు సర్వీసులు ద్వారా సికింద్రాబాద్ తో పాటు, ప్రముఖ పుణ్యక్షేత్రాలైన మంత్రాలయం, బాసర, అజ్మీర్ దర్గా లకు సీజన్లతో సంబంధం లేకుండా, ఖచ్చితమైన ప్రయాణ ప్రణాళికతో నిరంతర రైల్వే సర్వీసులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అలాగే రాజస్థాన్‌లో హిసార్ కు రెగ్యులర్ రైలు తో కాకినాడ, రాజమండ్రి నగరాల్లో స్థిరపడిన మార్వాడీలకు మరింత ప్రయోజనం చేకూరుతుందన్నారు. రైల్వే ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్ తన హయాంలో నెరవేరడం సంతోషంగా ఉందని, సహకరించిన కేంద్రానికి, రైల్వే శాఖ మంత్రి కి ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన సదస్సు




ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ఈగల్ క్లబ్ తరఫున డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ రామకృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రామచంద్రపురం పట్టణ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరావు విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాల గూరించి విద్యార్థుల కు అవగాహన కల్పించారు. అలాగే వీటి వల్ల వచ్చే చట్టపరమైన శిక్షలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ క్లబ్ కన్వీనర్ కె రవిబాబు,కె తిమోతి, వైస్ ప్రిన్సిపాల్ పద్మజ ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# వినూత్న రీతిలో శ్రీ విజేత హైస్కూల్ వార్షికోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి



ఉపాధ్యాయ వృత్తి తో పాటు జర్నలిజం లో ఉంటూ భావి భారత పౌరులను తయారు చేసే బృహత్తర భాధ్యత తీసుకుని శ్రీ విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిర్వహిస్తున్న నేపథ్యం లో మరింత వృద్ధిలోకి రావాలని పలువురు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. వేగేశ్వరపురం లో శ్రీ విజేత స్కూల్ 21 వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ యాజమాన్యం ప్రమోద్ దంపతులు అద్వర్యం లో స్కూల్ లో ఉత్తమ మార్కులు సాధించిన వారికి, సంస్థకు ప్రోత్సాహం ఇస్తున్న వారికి, స్కూల్ విద్యార్థుల తల్లి తండ్రులు సైతం సత్కరించారు. వారికి జీవితం లో మరిచిపోలేని అనుభూతి మిగిల్చే విన్నూత్న రీతిన పేరెంట్స్ ని సత్కరించి, తల్లి తండ్రులు విద్యార్థులు కలిపి ఉన్న ఒక ఫోటో ను బహుకరించారు. నామన పరమేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. తాళ్లపూడి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య, కొప్పుల గంగాధరం, కొమ్మిరెడ్డి పరసు రామారావు, ప్రొఫెసర్ ఆనంద్ స్వరూప్, కార్యదర్శి అలేఖ్య సువర్చల తదితరులు హాజరయ్యారు. ఎం.ఈ.ఓ బాలామణి, నెహ్రూజిలు అద్వర్యంలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. స్కూల్ ప్రగతి, తమ స్కూల్ సాధించిన ప్రతిభల గురించి స్కూల్ ప్రిన్సిపాల్ జె.వి.ప్రమోద్ కుమార్ వెల్లడించారు.

# ఎమ్మెల్సీ పదవి నుంచి అనంతబాబును తక్షణమే తొలగించాలి

## అనంత బాబుతో పాటు, సతీమణిని అరెస్టు చేయాలంటూ కొత్తపేటలో ఎస్సీ సంఘాల ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట




డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడైన ఎమ్మెల్సీ అనంత బాబును, అతని సతీమణిని తక్షణమే అరెస్టు చేయాలని, ఎమ్మెల్సీ పదవీ నుంచి అనంత బాబును వెంటనే తొలగించాలని కోరుతూ కొత్తపేటలో ఎస్సీ సంఘాలు గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. కొత్తపేట రామారావు పేట నుంచి ర్యాలీగా బయలుదేరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడై మూడేళ్ళయినా ఇంకా అతన్ని ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించకపోవడం దారుణమన్నారు. బయట ఉంటే అతడు సాక్షాలను తారుమారు చేయడానికి ప్రయత్నిస్తాడని వెంటనే అతన్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారంతా కోరారు. ఈ కార్యక్రమంలో పల్లి భీమా రావు, బూసి భాస్కర్ రావు, కముజు శ్రీనివాస్ రావు, సాదే శ్రీనివాస్ నల్ల రమణ పాల్గొన్నారు.

# కోనసీమ జిల్లాలో డీజిల్ కొరత లేదు

## పుకార్లను నమ్మవద్దు.. జిల్లా పౌర సరఫరాల అధికారి భాస్కర్‌రావు



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డీజిల్ కొరత ఉందంటూ వస్తున్న వార్తల్లో ఎటువంటి వాస్తవం లేదని, ప్రజలు, ముఖ్యంగా రైతన్నలు ఇటువంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ ఉదయ భాస్కర్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో తగినంత డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రస్తుత వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, రైతన్నలకు సాగు పనులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన డీజిల్ సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతుకు 20 లీటర్లు చొప్పున ఆయిల్ క్యాన్లలో డీజిల్ సరఫరా చేయటం జరుగుతుందని అయితే రైతు అనే ధ్రువీకరణ బంకు యాజమాన్యానికి చూపాలన్నారు. జిల్లాలో డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయనీ జిల్లాలోని చమురు కంపెనీల డిపోల నుండి పెట్రోల్ బంకులకు క్రమం తప్పకుండా సరఫరా జరుగుతోందన్నారు. ఎక్కడా నిల్వలు నిలిచిపోలేదని ఆయన స్పష్టంచేశారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నామని సాగు యంత్రాలు, ట్రాక్టర్లకు అవసరమైన డీజిల్ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఎవరైనా కావాలని నిల్వ ఉంచినా లేదా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించినా అటు వంటి బంకు యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చేటప్పు డు సమాచారాన్ని నమ్మి పెట్రోల్ బంకుల వద్ద అనవసరంగా గుమి గూడ వద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డీజిల్ సరఫరాకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే స్థానిక రెవెన్యూ కార్యాలయంలో లేదా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆ ప్రకటనలో సూచించారు.

# శ్రీ సీతారాముల ఆలయంలో ఘనంగా ప్రతిష్ఠోత్సవాలు



ప్రజభూమి ప్రతినిధి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం తాడువాయి గ్రామంలోని పురాతన శ్రీ సీతారాములు ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠ, శిఖరకలశ ప్రతిష్ఠ మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సీపీ ప్రముఖ నాయకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని, శ్రీ సీతారాముల వారి దివ్య దర్శనం చేసుకున్నారు. పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులతో మమేకమై, గ్రామ ప్రజలతో సాన్నిహిత్యంగా మాట్లాడారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు, ముఖ్యంగా అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తూ రూ. 10,000 నగదు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణం రాజు మాట్లాడుతూ అన్నదానం వంటి సేవా కార్యక్ర మాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తా యని, పేదలకు ఆహార భద్రత కల్పించే గొప్ప పుణ్యకార్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బౌవురువాక గ్రామ సర్పంచ్ దొడ్డి సత్యనా రాయణ, వైస్ సర్పంచ్ గెడ్డం వెంకట్ రమణ, పెద్దమల్లాపురం మాజీ సర్పంచ్ పసగొడుగులు నాగేశ్వరరావు, గౌరంపేట సర్పంచ్ రామ్మిశెట్టి ఏసుబాబు, గెడ్డం చిట్టిబాబు, వైయస్సార్ సీపీ నాయకులు గోనగల అజయ్, ఏటంశెట్టి కొండబాబు, సింగంపల్లి సత్యనారాయణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మురళీ కృష్ణం రాజుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన అందించిన విరాళంతో అన్నదాన కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహిస్తా మని తెలిపారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శుక్రవారం 24 ఏప్రిల్ 2026


# నక్ష ప్రాజెక్టు ప్రక్రియపై చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

నక్ష ప్రాజెక్టు ప్రక్రియపై ప్రత్యేక చర్యలు తీసుకొని వీలైనంత త్వరగా ప్రక్రియను పూర్తి చేసి నివేదించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ తో కలిసి మునిసిపల్, ఏపీఎస్పీ, డీసీఎల్, బిఎస్ఎన్ఎల్, సర్వే, లీడ్ బ్యాంక్ ,ఆర్టీసీ తదితర శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నక్ష ప్రాజెక్టు అమలు ద్వారా నగరాలు, పట్టణాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి సాధ్యమవుతుందని భావించి భారత ప్రభుత్వం "నక్ష ప్రాజెక్టు" అనే ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిన నేపథ్యంలో అనంతపురం కూడా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కానున్న తరుణంలో సంబంధిత శాఖ అధికారులు ఈ విషయంలో ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. ముఖ్యంగా ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు జారీ చేసే నక్ష ప్రాజెక్టుకు రాష్ట్రంలో పది పుర, నగర పాలక సంస్థలను కేంద్ర ప్రయోగాత్మకంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. నగరాలు, పట్టణ భూములు స్థలాలపై, కచ్చితమైన రికార్డుల తయారీ ప్రస్తుతం ఉన్న రికార్డుల నవీకరణ ద్వారా వివాదాలకు పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో జాతీయ జియో పరిజ్ఞానం ఆధారంగా పట్టణ ఆవాసాల్లో (భూసర్వే) నక్ష పేరుతో కేంద్రం ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమలులో ప్రభుత్వ స్థానిక సంస్థల ఖాళీ స్థలాలు భూముల లభ్యతపై స్పష్టత ఏర్పడి వాటిలో అభివృద్ధి కార్యక్రమాల్లో చేపట్టే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తు కాలంలో అందుబాటులోని ఖాళీ భూముల్లో ప్రజలకు గృహ వసతి కల్పించవచ్చునని అందువల్ల క్షేత్రస్థాయిలో నక్ష ప్రాజెక్ట్ సర్వే



పనితీరును వేగవంతం చేయాలని డిజిటల్ మ్యాపింగ్ ను పారదర్శకంగా చేపట్టాలని ఆయా శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వ సర్వే సాంకేతి విభాగం ఎంపిక చేసిన పట్టణ, స్థానిక సంస్థల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రాజెక్టు అమలు చేస్తున్నట్లుతెలిపారు. ఆస్తి హక్కుల పత్రాలను సులభంగా పొందడం ఆన్లైన్ లోభూముల వివరాలను చూసుకోవడం, అలాగే త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్తు, టెలికం నెట్ తదితర లాంటివి డిజిటల్ ప్లాట్ ఫామ్‌లు అనుసంధానంతో మున్సిపల్ సేవలను మరింతగా మెరుగుపరచడం ద్వారా ప్రజలు ప్రయోజనం పొందుటకు వీలుంటుందన్నారు. ఈ సమావేశంలో అహుడా సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ఏ ఎం సి ఎస్ సి రాజశేఖర్, ఆర్ ఎం ఆర్టీసీ శ్రీలక్ష్మి, ఎడి సర్వే విజయ సారథి, టెలికం జె.టి.ఓ. రామకృష్ణ, నగర టి పిఒ ఇంచార్జ్ ఓంకార్, ఎల్డీఎం నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ మహర్షి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న: ఎంపీ అంబిక



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ సర్కిల్ సమీపంలో గురువారం ఏర్పాటు చేసిన భగీరథ మహర్షి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబిక లక్ష్మీనారాయణ మహర్షి



భగీరథుడి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. నగర సంఘ నాయకులు, బీసీ వెల్ఫేర్ అధికారిని కుష్బూ కొఠారి పాల్గొన్నారు. ఎంపీ అంబిక మాట్లాడుతూ దివి నుండి భువికి గంగను తీసుకువచ్చిన మహర్షి భగీరథుడి అపారమైన పట్టుదల, అచంచల సంకల్పం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు. లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని దాని సాధన కోసం నిరంతరం కృషి చేస్తే అసాధ్యమైనదీ సాధ్యమవుతుందని మహర్షి భగీరథుడి జీవితం మనకు తెలియజేస్తుందన్నారు. మహనీయుల ఆలోచనలు, విలువలు సమాజానికి మార్గదర్శకాలు అని అన్నారు. అలాంటి మహనీయుల జయంతులను స్మరించుకుంటూ వారి ఆశయాలను ఆచరణలో పెట్టడం మనందరి బాధ్యత అని అన్నారు. ఉప్పర సంఘం నాయకులతో కలిసి ఎంపీ అంబిక కాసేపు సరదాగా బుల్లెట్ ద్విచక్ర వాహనం డ్రైవ్ చేసుకుంటూ వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆరెకటిక హరి కృష్ణరావు, నాయి బ్రాహ్మణ డైరెక్టర్ కొండన్న, ఉప్పర సంఘం నాయకులు శ్రీకాంత్, పవన్, వెంకట్, రాజు, లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటకొండ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు పొందిన - ఎంపీ అంబిక



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం చిత్తచేడు గ్రామానికి చెందిన ఆదినారాయణ కుమారుడి



వివాహానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం ఆనందంగా అని అన్నారు. వారి దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండిపోవాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. అనంతరం కోటకొండ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు పొందాను. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆరెకటిక చైర్మన్ హరికృష్ణరావు, ఇల్లూరు రామాంజనేయులు, హరీష్, మిద్దె నరసింహులు, ఆది, అందుకు రాజా, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టోపీలు పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సేవాస్ఫూర్తితో పట్టణ తెలుగు యువత అధ్యక్షులు తలుపుల భార్గవ్ ఆర్థిక సహాయంతో గురువారం చౌడేశ్వరి కాలనీలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు టోపీలు( క్యాప్స్ ) పంపిణీ చేశారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ హాజరై ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు టోపీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తలుపుల భార్గవ్ ను విద్యార్థులకు టోపీలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. వేసవికాలంలో ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో పిల్లల ఆరోగ్య రక్షణ కోసం ఉచితంగా టోపీలు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళేశ్వరి గుప్తా కొని యాడారు. విద్యార్థులు వేసవి సెలవుల్లో ఎండలో తిరిగి అనారోగ్యాలకు గురికాకుండా ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు

## -పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు పేర్కొన్నారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళల భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సిఐ ప్రారంభించారు. ఎంజిఎం పాఠశాల నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎంజిఎం పాఠశాలలో జరిగిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ, మహిళల భద్రత కోసం ఎన్నో ప్రత్యేక చట్టాలు ఉన్నాయన్నారు. వీటిపై మహిళలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గృహహింస, ఈవ్ టీజింగ్, ఫోక్సా తదితర చట్టాల గురించి సీఐ వివరించారు. అదే విధంగా ప్రస్తుతం అమలులో ఉన్న మహిళా భద్రతా చట్టాలపై అవగాహన కల్పించారు. దీనికి తోడు డయల్ 100, 112 పై అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్లపై చైతన్యం, మాదకద్రవ్యాల వినియోగం యొక్క పరిణామాలు విద్యార్థులు, మహిళలకు దిశా నిర్దేశం చేశారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉత్తమ మార్గంలో పయనించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసలు కావడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో పాటు అనేక దుష్పరిణామాలు చోటుచేసుకుంటాయని సిఐ తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలు ఎక్కడైనా జరుగుతుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదేవిధంగా కుటుంబ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా విభాగాన్ని సైతం ప్రారంభించడం జరిగిందని, న్యాయవాదుల సమక్షంలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ఎలాంటి ఉపేక్షలు ఉండవు

- మహిళల సమస్యల పరిష్కారమే ప్రాధాన్యతగా తీసుకున్నాం
- కళ్యాణదుర్గం పట్టణంలో మహిళలు, చిన్నారుల భద్రతపై విస్తృత అవగాహన సదస్సు... భారీగా బైకు ర్యాలీ పాల్గొన్న జిల్లా ఎస్పీ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

కళ్యాణదుర్గం పట్టణంలోని గోవిందరాజులు కళ్యాణ మండపంలో గురువారం మహిళలు చిన్నారుల భద్రతపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి. జగదీష్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న వివిధ నేరాల నేపథ్యంలో



మహిళలు, పిల్లలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. మహిళల భద్రతకు సంబంధించి ప్రభుత్వం పోలీసుశాఖలు అమలు చేస్తున్న పలు కీలక సేవలను పరిచయం చేశారు. ముఖ్యంగా శక్తి యాప్, స్త్రీ రక్ష పోర్టల్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందే విధానాన్ని వివరించారు. ఈ యాప్‌లు మహిళలకు రక్షణగా నిలుస్తాయని, ప్రతి మహిళ వీటిని వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రేమ వివాహాల పేరుతో జరిగే మోసాలు, బాల్య వివాహాల దుష్ప్రభావాలు, పోక్సో చట్టం గురించి సవివరంగా అవగాహన కల్పించారు. చిన్నారులపై జరిగే నేరాలకు ఈ చట్టం కఠినంగా అమలవుతుందని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. సైబర్ నేరాల పెరుగుదల నేపథ్యంలో డిజిటల్ అరెస్ట్ మోసాలు, లోన్ యాప్ మోసాలు వంటి అంశాలపై కూడా ఎస్పీ వివరించారు. గత ఏడాది జిల్లాలో అన్ని రకాల చోరీలలో రూ. 5 కోట్లు సొత్తులు పోగొట్టుకోగా అదే సైబర్ నేరాలలో రూ. 61 కోట్లు పోగొట్టుకోవడం చూస్తే సైబర్ నేరస్తుల మోసాలు ఎలా జరుగుతున్నాయో అవగతమౌతోందన్నారు. అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, యాప్‌లకు దూరంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గంజాయి, తదితర మాదక ద్రవ్యాల కట్టడికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. గంజాయి వినియోగం, విక్రయాలు, అక్రమ రవాణా, సాగులు సమాచారం తెలిస్తే ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు చేరవేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా ధైర్యంగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా లేదా వేధింపులకు గురిచేసినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అంతకు మునుపు జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పోలీసులు, స్థానికులు, తదితరులు బైకు ర్యాలీ నిర్వహించారు. అర్బన్ పోలీసు స్టేషన్ నుండీ వాల్మీకి సర్కిల్, టీ సర్కిల్ ల మీదుగా గోవిందరాజుల ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రవిబాబు, మహబూబ్ బాషా, పలువురు సి.ఐ లు, ఎస్సైలు, స్థానిక ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాభావానికి ప్రత్యామ్నాయం సేంద్రియ వ్యవసాయం - కదిరి ఏడి సనావుల్లా

## - సానెవారిపల్లిలో ప్రకృతి పద్ధతులపై సిబ్బందికి విస్తృత శిక్షణ

ప్రజాభూమి, ముదిగుబ్బ

వర్షాభావం తీవ్రత పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం సమర్థవంతమైన ప్రత్యామ్నాయమని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముదిగుబ్బ మండలంలోని సానెవారిపల్లి రైతు సేవా కేంద్రంలో గురువారం వ్యవసాయ సిబ్బందికి ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై విస్తృత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కదిరి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సనావుల్లా ముఖ్య అతిథిగా హాజరై, వర్షాభావ పరిస్థితుల్లో రైతులు అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతులపై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు.




రైతులు సంప్రదాయ వ్యవసాయంతో పాటు సేంద్రియ విధానాలను అవలంబించడం ద్వారా నేల సారాన్ని కాపాడుతూ, తక్కువ పెట్టుబడితో స్థిరమైన దిగుబడులు పొందవచ్చని ఆయన వివరించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి ఆధారిత పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడవచ్చని తెలిపారు. వర్షాభావాన్ని అధిగమించేందుకు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పిఎండిఎస్) పద్ధతి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే విత్తనాలు నాటడం వల్ల మొదటి వర్షానికే మొలకలు రావడం, పంటలు వేగంగా ఎదగడం సాధ్యమవుతుందని చెప్పారు. అదేవిధంగా బీడు భూముల్లో వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు 'హాఫ్ మూన్ మోడల్' పద్ధతిలో ట్రెంచ్‌లు తవ్వి, కట్టలు ఏర్పాటు చేయడం ద్వారా నీటి వృథాను నివారించవచ్చని సూచించారు. పొలాల్లో చిన్న నీటి కుంటలు తవ్వడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం, భూగర్భ జలాల మట్టాన్ని పెంచుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు.




ఇది భవిష్యత్తులో పంటల సాగుకు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. బీడు భూములను సాగులోకి తీసుకురావడంలో సేంద్రియ పద్ధతులు కీలక పాత్ర పోషిస్తాయని, పచ్చి ఎరువులు, జీవామృతం, ఘన జీవామృతం వంటి సహజ ఇన్‌పుట్‌ల వినియోగాన్ని రైతులకు ప్రోత్సహించాలని సిబ్బందిని ఆదేశించారు. శిక్షణ అనంతరం అధికారులు సిబ్బందితో కలిసి క్షేత్ర పర్యటన నిర్వహించి, పద్ధతుల అమలు తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామ స్థాయిలో రైతులకు ప్రాయోగికంగా అర్థమయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి రైతు వరకు ప్రకృతి వ్యవసాయం ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవీంద్ర, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది శిక్షణలో భాగస్వాములయ్యారు.

# కళాశాల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడపాలి

## -వినతిపత్రం అందజేసిన పిడిఎస్ యూ నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

డిగ్రీ విద్యార్థుల పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా అందుకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలని పిడిఎస్ యూ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆర్టీసీ డిపో మేనేజర్ ముని రామయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, కలిపి, నల్లూరు, చోళేమర్రి, మరువపల్లి, పైడేటి, చిన్నపల్లి గ్రామాల నుంచి విద్యను అభ్యసించడానికి హిందూపురం పట్టణంలోనికి వివిధ కళాశాలలకు డిగ్రీ విద్యార్థులు అనేకమంది రాకపోకలు సాగిస్తున్నట్లు తెలిపారు. వీరితోపాటు ఆ గ్రామాల నుండి పనులకు నిమిత్తం కార్మికులు, కూలీలు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలకు శుక్రవారం నుండి సెలవులు కావడంతో ఆర్టీసీ బడి బస్సు రాదని చెప్పడంలో డిగ్రీ విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఎవరి విద్యార్థులకు మే నెల నుండి సెమిస్టర్ పరీక్షలు కూడా ఉన్నాయని, గతంలో మాదిరిగానే బడి బస్సును ఉదయం, సాయంత్రం వేళల్లో నడపాలని కోరారు. బస్సు రాకపోతే విద్యార్థులు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ విషయంలో ఆర్టీసీ అధికారులు బడి బస్సును గతంలో మాదిరిగా కొనసాగించాలని విద్యార్థి సంఘంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు రాజా, అనుదీప్, నాగేంద్ర, మహేష్, అనిల్, భార్గవ్, వినయ్, లక్ష్మీపతి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధికి నైపుణ్య శిక్షణ తప్పనిసరి

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

నైపుణ్య శిక్షణతో ఉపాధికి బాటలు కళాశాల కరస్పాండెంట్ కే. సీ హరికుమార్ ఉద్యోగ, ఉపాధికి డిగ్రీ స్థాయి నుంచే నైపుణ్య శిక్షణ అవసరమని శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీ కేసీ హరి కుమార్ పేర్కొన్నారు. గుంతకల్లు లోని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో 30 రోజులపాటు డిగ్రీ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ ముగింపు సమావేశం నిర్వహించి, శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేసి వక్తలు మాట్లాడారు. సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కేసీ హరికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు పలు సంస్థలలో, పరిశ్రమల్లో ఉద్యోగానికి కావలసిన సాఫ్ట్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్ అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో యువత నైపుణ్యాలు పెంపొందించుకుంటే ఏ రంగంలోనైనా రాణించే అవకాశం ఉందన్నారు. ప్రతి విద్యార్థి నైపుణ్యాలును పెంపొందించుకోవడంపై దృష్టి సారిస్తే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. నైపుణ్య శిక్షణతో ఉపాధికి బాటలు వేసుకోవాలని విద్యార్థులను కోరారు. నైపుణ్యాలతోనే యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు. మెరుగైన నైపుణ్యాలు సాధించాలంటే విద్యార్థులకు శిక్షణ తప్పనిసరి అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నైపుణ్యాలు పెంపొందించుకుంటేనే ఉద్యోగ అవకాశంలో లభిస్తాయి అన్నారు. పాఠ్యాంశాలపై పట్టు సాధించడంతోపాటు నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్య శిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతిభతో పాటు నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పులివెందుల ప్రాంతానికి ఒక్క ఎకరాకు అయినా అదనంగా నీరు ఇచ్చారా?

- రైతులను మోసం చేసిన ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం
- వారం రోజుల్లో రైతుల సమస్యను పరిష్కరిస్తాం
- రైతుల గురించి మాట్లడే అర్హత ఎంపీ అవినాష్ రెడ్డికి లేదు
- పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల ప్రాంతానికి ఏ ఒక్క ఎకరాకైనా అదనంగా మీరు నీరు ఇచ్చారని, రైతులను మోసం చేసిన ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమేనని, వారం రోజులలో రైతుల సమస్యలను పరిష్కరిస్తామని, రైతుల గురించి మాట్లాడే అర్హత ఎంపీ అవినాష్ రెడ్డికి లేదని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లింగాల మండలం రైతులను వెంటబెట్టుకొని పీబీసీ అధికారులకు వద్దకు వెళ్లి రైతుల సమస్యల గురించి వారితో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో 2019-24 మధ్య వాళ్లే అధికారంలో ఉన్నారు, వాళ్ళే ముఖ్యమంత్రిగా కూడా ఉన్నారు అన్నారు. వాళ్ల హయాంలో మన పులివెందుల ప్రాంతానికి అదనంగా ఒక్క ఎకరా కైనా నీళ్లు ఏమన్నా ఇచ్చిన పాపాన పోయారా వీళ్లు మళ్లీ వీళ్లు ఈరోజు రైతుల గురించి మాట్లాడు తున్నారు ఆయన ప్రశ్నించారు.వైకాపా పార్టీ అధి కారంలో ఉన్నప్పుడు ఏ రోజైనా డ్రిప్ మెటీరియల్ సక్రమంగా ఏమన్నా అందించారా రైతులకు? మళ్ళీ సాక్షాత్తూ ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి చంద్రబాబు నాయుడు 300 కోట్ల బకాయిలు పెట్టాడు కాబట్టి మేము డ్రిప్ ఇవ్వలేకపోతున్నామని చెప్పడం జరిగిందన్నారు. ఏం రైతుల కోసం ఒక 300 కోట్లు అప్పుడుండే మీ ప్రభుత్వం ఎందుకు కట్టలేదని ఆయన అన్నారు.ఇప్పుడు మీ దగ్గరికి లింగాల మండల రైతులంతా వచ్చినారు సరే. ఎవరైనా గాని పులివెందుల మండల రైతులు నల్లపురెడ్డి పల్లె, నల్లగొండవారిపల్లె, ఎర్రబల్లి కొత్తపల్లె ఈ ప్రాంత రైతులంతా ఎవరూ రాలేదేం? అక్కడ ఉండే సమస్యను గుర్తించి మేము కొంత సమయాన్ని, కొంత డబ్బును ఖర్చు పెట్టి ఆ ప్రాంత రైతులకు ఎన్నో ఏళ్ల నుంచి వాళ్లు కోరుకుంటున్న ఆ వాటర్ వచ్చేట్టుగా చేసి ఈరోజు ఆ ప్రాంత రైతులంతా సుభిక్షంగా ఉన్నారు అన్నారు. దానికి కారణం ఎవరు? తెలుగుదేశం పార్టీ మేము కాదా? అంటే రైతులకు మాకు చిత్తశుద్ధి ఉంది, రైతులకు ఏ రకంగా ఎప్పుడు ఏం చేయాలనేది మాకు తెలుసు కాబట్టి మేము ఆ పని విజయవంతంగా చేయడం జరుగుతుందన్నారు.పులివెందుల ప్రాంతంలో ఉండే మొత్తం మోటార్లు అన్నింటినీ గనక ఏకకాలంలో రన్ చేయగలిగితే మీరు అడిగినట్టు అన్ని ప్రాంతాలకు ఏకకాలంలో నీళ్లు ఇవ్వొచ్చు అని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు పరిస్థితి ఏందంటే అక్కడ అధికారులు ప్రయారిటీ బేసిస్ మీద ఏ ప్రాంతానికి ఎక్కువ ఇప్పుడు నీళ్లు అవసరముందో గుర్తించి, అక్కడికి నీళ్లు ఇవ్వడం జరుగుతుంద న్నారు.లింగాల మండలంలో ఉండే కోమన్నుతల, తాతిరెడ్డిపల్లె, మురారి చింతల ఆ ఏరియాకంతా నీళ్లు మీరైతే ఏదైతే అడిగారో వారం రోజుల లోపల మీకు సమస్య సాల్వ్ చేసి నీళ్లు అందించే కార్యక్ర మం మేము తప్పకుండా చేపడతామన్నారు.?మీరు ఎంపీగా ఉన్నారు కాబట్టి ఈ ప్రాంతాలకు ఇప్పట్లకు గానీ, మబ్బు చింతలపల్లెకు గానీ శాంక్షన్ అయిన, ఇప్పట్లలో రెండు మోటార్లు, మబ్బుచింతలపల్లెలో మూడు మోటార్లు శాంక్షన్ అయిన మోటార్లను కలుసపాడుకు, ఉప్పలూరుకు తరలించారు అన్నారు.మీ హయాంలోనే ఎందుకు మీరు అన్నిటికీ ఎంపీగా ఉన్నారు కాబట్టి అక్కడ ప్రజలు అడిగితే వాళ్ల కోసం నీ పులివెందుల ప్రాంతానికి నువ్వు అన్యాయం చేయడం జరిగిందన్నారు. ఆ మోటార్లను నువ్వు ఎందుకు నీ అనుమతితో అధికారులు తరలించాల్సి వచ్చిన పరిస్థితి ఎందుకు వచ్చిందో కూడా మీరు చెప్పాలి అన్నారు. రెండోది ఈ మెయింటెనెన్స్‌కు దీనికంతా మీరు 22లో ఒక జీవో పాస్ చేసి ఒక కోటి 70 లక్షలు అంచనా వేయడం జరిగిందన్నారు. అది కూడా మీ నిర్వాకమే. మీకు కొంతముందుచూపు ఉండాలి కదా అన్నారు. ఒక కోటి 70 లక్షలు ఎస్టిమేట్ వేస్తే అది ఈరోజు నాలుగు కోట్లకు చేరింది అన్నారు. మీరు అడిగినట్టు అన్ని మోటార్లు ఏకకాలంలో చేయాలంటే దానికి రిపేరు నాలుగు కోట్లు అవుతా ఉంది అని తెలిపారు. ఆ సమస్యకు కారణం ఎవరు అది కూడా మీరే చెప్పాలన్నారు.?కానీ ఇవన్నీ కూడా గుర్తించి మేము చేస్తా ఉన్నాం. కానీ మీరు మాట్లాడితే మా సొంత డబ్బులతో ఖర్చు పెడతాం అంటే తెలుగుదేశం నాయకుల అనుమతి కావాలని అన్నారంటున్నారుఎవరో చెప్పు ఏ అధికారి నీతో మాట్లాడాడో, ఆ అధికారి మీద తక్షణమే చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు. ఏదైనా ఒక మంచి పని ఎవరైనా చేస్తా అంటే ఎవరినైనా అప్రిషియేట్ చేస్తాం తప్ప దానికి మా అనుమతులు గానీ అవసరం లేదు అన్నారు. ఇదే అంకాలమ్మ గూడూరులో ఒక 15 లక్షల రూపాయలు రైతులు ఇబ్బంది పడితే నా సొంత డబ్బు ఇచ్చినా నేను కూడా. ఆ 15 లక్షలు కట్టేదానికే నాకు తల ప్రాణం తోకకు వచ్చింది అన్నారు. ఏదో అరటి రైతులకు కోటి రూపాయలు ఇస్తాం అని చెప్పి అది కొంత ఇచ్చి ఇంకా చాలా మందికి ఇంకా ఇవ్వలే అన్నారు. ఇక దారుణమైన విషయం ఏందంటే దేవస్థానం తరపున, ఎండోమెంట్ తరపున దొండ్ల వాగు అనే గ్రామానికి 70 లక్షలు శాంక్షన్ అయి వస్తే కూడా మీరు ప్రెస్టీజ్‌కు పోయి అది కూడా రిటర్న్ చేస్తాం మేము 70 లక్షలు కడతాం మా సొంత డబ్బు కడతాం అంటున్నారన్నారు. ఎక్కడి నుంచి వస్తుంది ఈ డబ్బు అంతా? 2019-24 కన్నా ముందు ఏంది మీ పరిస్థితి ఇప్పుడు ఏంది మీ పరిస్థితి? మొత్తం ప్రజలను రక్తం పీల్చినట్టు పీల్చి సంపాదించినారు డబ్బు అంతా అన్నారు. అంతకుముందు మీ కుటుంబ పరిస్థితి ఏంది మీ ఆర్థిక పరిస్థితులు ఇంకా దాని జోలికి నేను పోదలుచుకోలేదు అన్నారు. అంత అక్రమ సంపాదన ఉంది కాబట్టి మీరు కొవ్వు పట్టి విర్రవీగుతూ ఈ రకంగా మాట్లాడడం జరుగుతుందన్నారు. మాట్లాడితే సొంత డబ్బులు కడతాం సొంత డబ్బులు కట్టు. నాలుగు కోట్లు అవుతా ఉంది నిజంగా ఆ షర్మిలమ్మ చెప్పినట్టు ఆ గొడ్డలితో రక్తం పారించినట్టు కాకుండా నువ్వు గనక నీ డబ్బు ఖర్చు పెట్టి రైతులకు నీళ్లు గనక అందించి నీళ్లు పారించు మేము మనస్ఫూర్తిగా నిన్ను అభినందిస్తాం అన్నారు. ఏదైనా మంచి పని చేసినప్పుడు ఎవరినైనా తప్పకుండా అభినందిస్తాం అన్నారు. నిజంగా మా ప్రభుత్వానికి చేతకాక మేము గనక సకాలంలోఅందించలేక మీరు చేస్తే మేము స్వాగతిస్తామన్నారు.ఎవరైతే ఈ రైతు సోదరులంతా వచ్చినారో వాళ్లందరికీ ఒకటే విన్నపం, ఒక వారంలోగా మీ సమస్యను తప్పకుండా పరిష్కారం చేసే బాధ్యత మేము తీసుకొని ముందు నీళ్లుఎక్కడ అత్యంత అవసరం ఉందో అక్కడికి ఇచ్చి, తర్వాత ఇంకా నెక్స్ట్ స్టేజ్ వేముల మండలంలో భూమయ్య గారి పల్లె తదితరచెరువులకు నీళ్లు అందించి రైతులను తీర్చే విధంగా చర్యలు చేపడతామన్నారు.

## ముగిసిన జగన్ పర్యటన

### మూడు రోజులపాటు జగన్ బిజీ బిజీ

### జగన్ ను కలిసేందుకు భారీగా తరలివచ్చిన జనాలు

ప్రజాభూమి,పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల మూడు రోజుల పర్యటన గురువారం తో ముగిసింది. జనాలతో మమేకమై బిజీ బిజీగా గడిపారు. మొదటి రోజు పులివెందుల చేరుకున్న జగన్ నాయకుల, ప్రజల, కార్యకర్తల, మధ్య బిజీగా గడిపారు. రెండవ రోజు లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, నూతన వధూవరులను ఆశీర్వదించి, శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్ర మం లో పాల్గొని, దారి పొడవునా ప్రజలతో మమేకమై వారిని ఆప్యాయంగా పలకరించారు. అక్కడనుండి పులివెందులలోని ఆయన కార్యాల యం చేరుకుని అక్కడికి వచ్చిన నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. గురువారం తిరుగు ప్రయాణంలో ఆయనను కలిసేందుకు నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా తరలి వచ్చారు. వచ్చిన వారిని ఆయన ఆప్యాయంగా పలకరించారు. ఉదయం ఆయన హెలిపాడ్ వద్దకు చేరుకున్నారు. జగన్ వెళ్ళిపోయాడు వద్దకు వస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న నాయకులు కొంతమందికి అక్కడే చేరుకున్నారు వారిని ఆయన ఆప్యాయంగా పలకరించి వారితో మాట్లాడి అనంతమైన హెలిపాడ్ లో బెంగళూరుకు తిరుగు ప్రయాణంలో వెళ్లారు. ఆయనతోపాటు ఎంపీ అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కడప నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ పోరం

### - మున్సిపల్ కమిషనర్ రాకేష్ చంద్ర




ప్రజా భూమి, కడప సిటీ :

కడపనగరపాలకసంస్థపరిధిలో ప్రతి శుక్రవారం నిర్వహించ బడే టౌన్ ప్లానింగ్ విభాగం ఓ పెన్ఫోరమ్కార్యక్రమం24-04-2026ననిర్వహించబడనుంది. ఇందులోప్రజల సమస్యలకు తక్షణ ప రిష్కారం అందించడ టౌన్ ప్లానింగ్ సేవలను మరి శీత పారదర్శ కంగా, సమర్థవం తంగా అమలు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని మున్సిపల్ కమిషనర్ ఉమేష్ చంద్ర అన్నారు. జిల్లా కలెక్టర్,కడప నగరపాల క సంస్థ ప్రత్యేక అధికారి అదే శాలతో నగరపాలక సంస్థ క మిషనర్, సిటీ ప్లానర్, ఇతర టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డ్ ప్లానింగ్ రెగ్యులేషన్ సెక్రటరీలు, పట్టణ ప్రణాళికా శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వ హించబడుతుంది అన్నారు . నగరాభివృద్ధికి సంబంధించిన ప్రస్తుత పనులు, అనుమతుల ప్రక్రియ,పెండింగ్ దరఖాస్తులు, ప్రజలకు ఎదురవుతున్న సమ స్యలు వంటి అంశాలపై చర్చిం చి,తగిన మార్గదర్శకాలు జారీ చేయబడతాయి.ఈ ఓపెన్ ఫోరమ్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డ్ ప్లానింగ్, రెగ్యులేషన్ సెక్రటరీలు, లైసె న్స్ టెక్నికల్ పర్సన్స్ ప్రత్య క్షంగా పాల్గొని ప్రజలకు అవ సరమైన సమాచారం, మార్గ నిర్దేశం అందించనున్నారు.ప్ర జలు తమ సమస్యలను నేరు గా అధికారులకు తెలియజేసు కునే వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది అన్నారు.భవననిర్మాణఅనుమతులు,బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం ట్రాన్స్ స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్ లకు సంబంధించిన అన మతులు,పెండింగ్ ఫైళ్లు, సాం కేతిక సమస్యలు,ఇతర సందే హాలు ఉన్న ప్రజలు ఈ ఓపెన్ ఫోరమ్‌కు హాజరై తమ సమ స్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి తక్షణ ప రిష్కారం పొందవచ్చని ఆయ న తెలిపారు.నగరపాలక సమ స్థ పరిధిలోని ప్రజలు ఈ అవ కాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరిం చుకోవాలని కమిషనర్ తేలియపరిచారు.

## అనుమతి లేకుండా జగన్‌ను కలిసిన ఒంటిమిట్ట అర్చకులు..

### టీటీడీ షోకాజ్ నోటీసులు జారీ!



ప్రజాభూమి, ఒంటిమిట్ట: కడప జిల్లా ఒంటి మిట్ట కోదండ రామాలయానికి చెందిన ముగ్గు రు అర్చకులు చిక్కుల్లో పడ్డారు. ఉన్నతాధికా రుల ముందస్తు అనుమతి లేకుండా మాజీ సీఎం, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలవడం వివా దాస్పదమైంది. పులివెందుల వెళ్లిన అర్చకులు ఎ.శ్రావణ్‌కు మార్, వీణా మనోజ్‌కుమార్, కె.పార్థసారథి.. జగన్‌కు వేద ఆశీర్వచనం పలకడమే కాకుండా, స్వామివారి శేష వస్త్రం, తోమాల, ముత్యాల తలంబ్రాలను అందజేశారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన టీటీడీ ఉప కార్యనిర్వహణాధికారి ఎ.ప్రశాంతి.. నిబంధనల ఉల్లంఘన కింద వారికి షోకాజ్ నోటీ సులు జారీ చేశారు. ఈ వ్యవహారంపై రెండు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని అర్చకులను ఆదేశించారు.

## జలదార కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టండి-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**జలాధార, రెవెన్యూ, స్వచ్ఛభారత్ మిషన్ అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర స్థాయి వీసీ:పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి,జేసీ డా. నిధి మీనా**

ప్రజాభూమి ప్రతినిధి,



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జలదార కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జలాధార అమలు, 22ఏ, రీసర్వే, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, డిజిటల్ రెవెన్యూ రిజిస్ట్రీ, స్వచ్ఛభారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షన్,తదితర అంశాలపై.. రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖల కార్యదర్శులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధి మీనా, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జలదార కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఎటువంటి లోపాలు లేకుండా డ్వామా, జల వనరుల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.కార్యక్రమ నిర్వహణలో మండల, గ్రామ స్థాయి అధికారులు నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళికను తూచా తప్పకుండా అమలు చేయాలని సూచిస్తూ, బాధ్యతాయుతమైన పనితీరును కనబరచాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జి డిఆర్వో. వెంకటపతి, సీపీవో హాజరతయ్య, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ అబ్దుస్ సమీ, డ్వామా పీడి అదిశేషారెడ్డి, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడుకొండలు,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## లింగాల మండలంలో సాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అరటి రైతులు

**-మొద్దు నిద్రలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం**
**-త్రాగు, సాగునీరు లేక రైతులు కన్నీళ్లు పెడుతున్న చలించని ప్రభుత్వం**
**-ఇరిగేషన్ అధికారులపై మండిపడ్డ ఎంపీ**

ప్రజాభూమి,పులివెందుల



ఎత్తిపోతల పథక నిర్వాహణ చాలా అధ్వా నంగా ఉందని, లింగాల మండల రైతులు త్రాగు,సాగునీరు లేక రైతులు కన్నీళ్లు పెడుతున్న కనీసం కనికరించలేదని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రభుత్వంపై మండిప డ్డారు. సాగునీ టి ఎత్తిపోతల పథకం అద్వాన్నంగా ఉండడంతో గురువారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎస్ వి సతీష్ రెడ్డి లు వేముల, లింగాల మండల రైతులతో కలిసి మినీ సెక్రటేరియట్ లో ఉన్న ఇరిగేషన్ కార్యాలయం చేరుకొని ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. అలాగే చరవాణిలో జిల్లా కలెక్టర్ తో మోటార్ల పనితీరు, అధికారుల నిర్లక్ష్యంపై చర్చించారు.మోటర్లు సకాలంలో మరమ్మత్తులు చేయించ లేకపోవడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. అధికారుల పనితీరు అద్వానంగా ఉందని గతంలో ఉన్నతాధికారులు పరిశీలించే వారిని, నీళ్లు లేక ఇబ్బంది పడుతుంటే తాము ట్రాన్స్ఫార్మర్ తెచ్చినా కూడా నీరు వదలక పోవడానికి కారణం ఏమిటి ? అని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో అధికారులు ఒక వారం రోజుల లోపు నీరు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.ఒక వారంలోపు మోటర్లు రిపేర్ చేయించి నీరు వదలని పక్షంలో మే 1 న కార్యాలయం ముందు భారీగా నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎత్తిపో సాగునీటి ఎత్తిపోతల పథకం నిర్వహణ అధ్వానంగా ఉన్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వేముల,లింగాల రైతులతో కలిసి ఎత్తిపోతల పథకం కార్యాలయానికి చేరుకొని అధికారులను ప్రశ్నించడం జరిగిందన్నారు అధికార యంత్రాంగం ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉన్నారన్నా రు. లింగాల మండలంలోని అన్ని గ్రామాలలో నీటి తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు అలాగే సాగునీటి అవసరాల కోసం భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో కోట్ల రూపాయలు వెచ్చించి బోర్లు వేస్తున్నప్పటికీ బోరులో నీరు పడడం లేదన్నారు. ఒకపక్క అరటి రైతులు అరటి ధరలు లేకపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడ రాకపోవడంతో అప్పుల పాలవుతున్నారన్నారు. వెలిదండ్ల,కెనాల్, కుంట వద్ద ఉన్న మోటర్లు పనిచేస్తే నీటి ఎద్దడి ఉండేది కాదన్నారు. మోటర్లు రిపేర్ చేయాలంటే అధికార పార్టీ నాయకుల అనుమతులు కావాలని చెబుతున్నారన్నారు. తాము మోటర్లు మరమ్మత్తులు చేపిస్తామన్నప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గాలి,నీరు వద్ద కూడా చిల్లర రాజకీయాలు ఏంటి అని అధికార పార్టీ నాయకు లపై ఆయన మండిపడ్డారు. రైతులు ఇబ్బందులు పడుతున్న కొంచెం అయినా మానవత్వం ఉందా అని ప్రశ్నించారు. అధికారులు వచ్చే గురువారం లోపు నీరు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని, లేనిపక్షంలో మే ఒకటో తేదీ రైతులతో పాటు నీరు వదిలేంతవరకు నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల, వేముల మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడి మనది-బాధ్యత మనందరిది

### ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



చదువుతోపాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కారణమైన ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పిస్తే వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే బాధ్యత మాది అని ప్రధానోపాధ్యాయుడు బి భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు శేఖర్ బాబు రమణారెడ్డి చెన్నయ్య శివారెడ్డిలు పేర్కొన్నారు.పాఠశాల చివరి పని దినం సందర్భంగా కలసపాడు లోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు నిర్వహించిన 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం జరిగింది.మొదట తరగతి వారీగా ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యాప్రగతి గురించి తల్లిదండ్రులకు వివరించారు. వేసవి సెలవులలో పిల్లలను ఎండలో తిరగకుండా,చెరువులు కాలువల దగ్గరకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.దేశంలోని గొప్ప గొప్ప మేధావులు అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనని,చదువుతోపాటు సంస్కారం,నైతిక విలువలు, నిజజీవితంలో కావలసిన మెలకువలు ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే నేర్పుతారన్నారు. అనుభవజ్ఞులైన,అర్హతలు గల ఉపాధ్యాయులతో పాటు, ప్రభుత్వం పలురకాలైనటువంటి సౌకర్యాలు,సదుపాయాలు విద్యార్థులకు కల్పిస్తుందన్నారు. చిన్న చిన్న చదువులకు లక్షలకు లక్షలు ఖర్చుచేసి కుటుంబాలను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేసుకోవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులందరూ ఈ పాఠశాలలో మా పిల్లలకు చదువు చక్కగా వస్తుందని,పిల్లలందరినీ ఈ బడికే పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీసభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై ప్రభుత్వ ఐవీఆర్ఎస్ సర్వే.. ప్రజలు స్పందించాలి

ప్రజాభూమి, సిద్ధవటం:



మండలంలోని ఖాజీపల్లి గ్రామంలో గురువారం పారిశుద్ధ్యం మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ, గ్రామంలో గ్రీన్ అంబాసిడర్ల ద్వారా జరుగుతున్న చెత్త సేకరణపై ప్రభుత్వం కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరిస్తోందని తెలిపారు. ప్రజలందరూ తమ మొబైల్స్‌కు వచ్చే కాల్స్‌కు '1' నొక్కి సానుకూలంగా స్పందించాలని కోరారు. అదేవిధంగా, ఉపాధి హామీ కూలీలకు రావాల్సిన బకాయిలు మంజూరయ్యాయని, త్వరలోనే వారి ఖాతాల్లో జమ అవుతాయని ఆయన వెల్లడించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు మంచినీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వేణు, ఫీల్డ్ అసిస్టెంట్లు సుబ్బమ్మ, రమణ మరియు కూలీలు పాల్గొన్నారు.

## సిద్దవటంలో ప్రభుత్వ భూమి ఆక్రమణల తొలగింపు

### రూ. 20 లక్షల విలువైన స్థలం స్వాధీనం



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపారు. సర్వే నంబర్ 937/ఎ పరిధిలోని సుమారు రూ. 20 లక్షల విలువైన 20 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను బుధవారం అధికారులు కూల్చివేశారు. తహశీల్దార్ ఆకుల తిరుమల బాబు ఆదేశాల మేరకు ఎస్ఐ హారిక, రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది సమక్షంలో జెసిబి సహాయంతో ఈ అక్రమ కట్టడాలను పూర్తిగా తొలగించారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.


## నాదెండ్ల భాస్కరరావు పార్థివదేహానికి జనసేన నేత అతికారి కృష్ణ ఘన నివాళి



ప్రజాభూమి, సిద్ధవటం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, రాజకీయ ధ్రువతార నాదెండ్ల భాస్కరరావు ఆకస్మిక మృతి పట్ల జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబా ద్‌లోని భాస్కరరావు గారి నివాసానికి చేరుకున్న ఆయన, దివంగత నేత పార్థివదేహంపై పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అతికారి కృష్ణ మాట్లాడుతూ, తెలుగు రాజకీయాల్లో నాదెండ్ల భాస్కరరావు గారు ఒక చెరగని ముద్ర వేశారని, ఆయన మరణం రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటని కొనియాడారు. అనంతరం, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారిని కలిసి ఓదార్చారు. పితృ వియోగంతో బాధపడుతున్న మనోహర్ గారికి మరియు వారి కుటుంబ సభ్యులకు అతికారి కృష్ణ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ నివాళి కార్యక్రమంలో రాజంపేట నియట్టజక వర్గం, సిద్ధవటం మండలానికి చెందిన జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. దివంగత నేత ఆత్మకు శాంతి చేకూరాలని వారు ప్రార్థించారు.

## ఖాజీపల్లెలో అక్రమ నీటి కనెక్షన్లపై ఉక్కుపాదం..

### తొలగిస్తామని అధికారుల హెచ్చరిక



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని టక్కోలి గ్రామపంచాయతీ ఖాజీపల్లెలో త్రాగునీటి పైపులను కట్ చేసి, అక్రమంగా పొలాలకు కనెక్షన్లు తీసుకున్న వారిపై చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. గురువారం గ్రామంలో పర్యటించిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంచినీటిని వృధా చేయకుండా అవసరానికే వాడాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్ సహకారంతో దెబ్బతిన్న పైపులను గుర్తించి మరమ్మత్తులు చేస్తామని, అక్రమ కనెక్షన్లపై విచారణ జరిపి నోటీసులు జారీ చేయడంతో పాటు వాటిని వెంటనే తొలగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేత నిమ్మకాయల జగన్ మోహన్ రెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శుక్రవారం 24 ఏప్రిల్ 2026

# మహిళల భద్రతకు ప్రాధాన్యత - చిట్వేల్‌లో పోలీసుల అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి తిరుపతి 23:





తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, మండల స్థాయి అధికారులతో కలిసి చిట్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్యక్రమం చేపట్టారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని పోలీస్ శాఖ అందించిన సూచనలు, మార్గనిర్దేశాన్ని ఆసక్తిగా స్వీకరించారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు,ముఖ్యంగా గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, బాల్య వివాహాలపై అధికారులు స్పష్టమైన అవగాహన కల్పించారు. అదేవిధంగా శక్తి టీమ్ సేవలు, అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు, పోలీస్ స్టేషన్‌లో అందుబాటులో ఉన్న సేవల గురించి వివరించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టం మహిళలకు పూర్తి రక్షణ కల్పిస్తుందని,గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కుటుంబం మరియు సమాజం స్థాయిలో మహిళల భద్రతకు అందరూ బాధ్యత వహించాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 నంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, తక్షణ సహాయం అందించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు.

# తిరుచానూరు శ్రీ పద్మావతీ ఆలయం వద్ద ప్రథమ చికిత్స కేంద్రం ప్రారంభం -- టిటిడి.

ప్రజా భూమి తిరుచానూరు 23:



తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ప్రథమ చికిత్స కేంద్రాన్ని గురువారం టిటిడి ప్రత్యేక పూజలతో ప్రారంభించింది.ఆలయానికి రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, ఆలయ సమీపంలోనే ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ ప్రథమ చికిత్స కేంద్రం రెండు విడతలుగా పనిచేస్తుంది. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి.కేంద్రం ద్వారా భక్తులు మరియు తిరుచానూరులో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తక్షణ వైద్య సహాయం, ఫస్ట్ ఎయిడ్, సాధారణ చికిత్సలు అందించనున్నారు. చిన్నపాటి అనారోగ్య సమస్యలు, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించి, అవసరమైతే ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించే ముందు రోగులను స్థిరపరిచే సేవలు కూడా అందించబడతాయి.ఈ కార్యక్రమంలో సీఎంవో డా. బి. కుసుమకుమారి, వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# నీరు కలుషితం కాకుండా పాడైన బోర్లు తొలగించండి-ఇంచార్జి కమిషనర్ శారదా దేవి

ప్రజాభూమి తిరుపతి 23:



తిరుపతి నగరంలో మరమ్మత్తులకు గురైన బోర్లలోని కలుషిత నీరు తాగడం వలన రోగాలు వచ్చే ప్రమాదం ఉందని, వాటిని తొలగించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని 39, 41 వార్డులు చెన్నారెడ్డి కాలనీ, అంబేద్కర్ కాలనీ లో ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి ఇంచార్జి కమిషనర్ పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మురుగునీటి కాలువలు, రోడ్డు సరిగా లేవని, త్రాగునీరు సరిగా రావడం లేదని, పాడైపోయిన బోర్లను తీసివేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పాడైన బోర్లను మరమ్మతులు చేసినా నీటి కలుషితం వలన రోగాలు వస్తాయని, వాటిని తొలగించాలని అధికారులకు సూచించారు. త్రాగునీరు ప్రజలకు సరిపడేన్ని, ఒక నిర్థిష్ట సమయంలో సరఫరా చేయాలని తెలిపారు. కాలువలు, రోడ్లు పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. ఇంచార్జి కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ వెంకట ప్రసాద్, ఏసిపి మూర్తి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి, ఆర్.ఐ.నరేష్ తదితరులు ఉన్నారు.

# మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ సి.ఐ.

ప్రజా భూమీ ప్రతినిధి, చిత్తూరు



మహిళలు శక్తివంతంగా ఉంటేనే దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని, మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఈస్ట్ సర్కిల్ సీఐ కె. రామచంద్ర తెలిపారు. జిల్లా ఎస్పీతుషార్ డూడి, ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్ డివిజన్ డిఎస్పీ వెంకటనారాయణ ఆధ్వర్యంలో, ఎన్.ఆర్.పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అమ్మయపర్ టెక్స్టైల్ ఫ్యాక్టరీలో చిత్తూరు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సి.ఐ. మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సై మణికంఠ మాట్లాడుతూ అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, అపరిచిత కాల్స్ మరియు మెసేజ్‌లకు స్పందించకూడదని, వ్యక్తిగత వివరాలు మరియు ఓటీపీలు ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు.మహిళల భద్రతలో పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని అధికారులు పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని నమ్మే ముందు జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు.

# అంగరంగ వైభవంగా జీర్ణోద్ధారణ , కుంభాభిషేక మహోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి : శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్నంలోని బహదూర్ పేటలో ముత్తరాశి పాలెం లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా, శ్రీ సీతారాముల మరియు వరసిద్ధి వినాయక స్వామి ఆలయ కుంభాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర ఉత్తరాయణ వైశాఖమాస శుద్ధి సప్తమి తిదిన మిధున శుభలగ్నం నందు ఈ జీర్ణోధారణ, కుంభాభిషేకం జరిగింది. గత మూడు రోజులుగా దీక్ష హోమము, ప్రతిష్ట హోమము, శాంతి హోమము, పౌష్టికా హోమము, నాడీ సంధానం, తత్వ హోమము, స్మశాహుతి... మొదలైన మహాపురాహుతి హోమాలు జరిగింది. అలాగే ప్రాణప్రతిష్ట , జీవకలన్యాసం, మహా నైవేద్యం, కర్పూరం ,నిరాజనం, మంత్రపుష్పం సర్వదర్శనం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నియు ఆలయ అర్చకులు ముని హేమాద్రి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ శిరిడి సాయిబాబా వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు మరియు సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది .కుంభాభిషేక అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో అశేష భక్త భక్తులు తదితరులు పాల్గొన్నారు

# స్కూల్...విద్యార్థులకు బిర్యానీ విందు: షేక్ మహబూబ్ బాషా

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు



మండల కేంద్రంలోని రామచంద్రపురం లో విద్యార్థులకు ఉపాధ్యాయులకు వైఎస్సార్సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్ బాషా, షేక్ షరీఫ్ ఆధ్వర్యంలో రామచంద్రపురంలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చికెన్ బిర్యానీ, ఐస్‌క్రీమ్, స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ విందుతో పిల్లలు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందించారు. అనంతరం వేసవి సెలవులు ప్రారంభం కావడంతో, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. నీరు ఎక్కువగా తాగడం, మధ్యాహ్నం ఎండలో బయటకు వెళ్లకూడదని సూచిస్తూ వారికి సెలవులు శుభాకాంక్షలు తెలియజేసి ఇంటికి పంపించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# తాతయ్యగుంట గంగమ్మ జాతర ఉత్సవాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు - ఎస్పీ సమీక్ష సమావేశం

ప్రజాభూమి తిరుపతి 23:



తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలను పురస్కరించుకుని భక్తుల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణపై పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శారదా దేవి, అదనపు ఎస్పీ రవి మనోహర్ ఆచారి, వివిధ విభాగాల డీఎస్పీలు, ఆర్డీఓ రామమోహన్, ఈఓ జయకుమార్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తుల భద్రతను అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని క్యూ లైన్ నిర్వహణ, దర్శన వ్యవస్థ, రద్దీ నియంత్రణపై సమగ్రంగా సమీక్షించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, డ్రోన్ కెమెరాల సహాయంతో రద్దీ పరిస్థితులను క్షణక్షణం గమనిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, భక్తుల ప్రవేశ--నిష్క్రమణ మార్గాలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విఐపీ, సాధారణ భక్తుల కోసం వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేసి సజావుగా నిర్వహించాలని తెలిపారు. ఎలక్ట్రికల్, ఫైర్ విభాగాలు పూర్తి అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమీక్ష సమావేశం అనంతరం తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. బారికేడ్లు, క్యూ లైన్లు, రద్దీ నియంత్రణ, పార్కింగ్ మరియు ఇతర సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.

# ప్రత్యేక ఆపరేషన్ ద్వారా ఒరిస్సాకు చెందిన 60 మంది వెట్టిచాకిరీ కార్మికులకు పునరావాసం కల్పించిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి కలెక్టరేట్ 23:



తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, లేబర్ శాఖల అధికారుల సమన్వయంతో తిరుపతి గ్రామీణ ప్రాంతంలోని పలు ప్రదేశాలలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో 60 మంది వెట్టి చాకిరీ కార్మికులను గుర్తించి సురక్షితంగా రక్షించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన వలస కుటుంబాలు పుదిపట్ల గ్రామంలోని ఇటుక బట్టీలో ఐదు నెలలుగా పనిచేస్తున్నాయి. ప్రతి కుటుంబానికి రూ.45,000 అడ్వాన్స్ ఇచ్చి వారానికి కేవలం రూ.1,000 చెల్లిస్తూ, వారిని బానిసలుగా చేసుకుంటున్నారు. ఇటుక బట్టిల యాజమాన్యం కార్మికులను తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, కలెక్టర్ తక్షణమే వ్యూహాన్ని మార్చి రెవెన్యూ, కార్మిక శాఖ అధికారులు, డీఎస్పీ, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, స్థానిక పోలీసుల బృందాలను పంపి కార్మికులను ట్రేస్ చేసి సురక్షితంగా కలెక్టర్ కార్యాలయానికి తరలించారు. మహిళలు, పిల్లలతో సహా మిగిలిన వారిని గుర్తించి రక్షించి ఆహారం, ఆశ్రయం, భద్రత వంటి తక్షణ సహాయాన్ని అందించారు. రక్షించబడిన కార్మికులకు బుధవారం విడుదల సర్టిఫికెట్లు జారీ చేసి, పునరావాసానికి అర్హత కల్పించి, అనంతరం సురక్షితంగా రైలు ద్వారా ఒడిస్సాకు తరలించారు. వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన చట్టం, 1976 ప్రకారం విచారణ ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. బట్టి యజమానులు మరియు వారి అనుచరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు కొనసాగించాలని ఆదేశించారు. ఇటువంటి కార్మికులను గుర్తించి రక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, రెవెన్యూ, పోలీస్, కార్మిక శాఖ, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేసేది కొండంత..ఇచ్చేది గోరంత

## ఆర్డీవో కార్యాలయం వద్ద అంగన్వాడీల నిరసన




ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

అంగన్వాడీల చేత గొడ్డు చాకిరీ చేయించుకుని కనీస వేతనాలివ్వడంలో కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని అంగన్వాడీలు మండిపడ్డా రు. తమ న్యాయపరమైన పది డిమాం డ్లను పరిష్కరించాలంటూ స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద గురువారం సిఐటియు, ఐఎఫ్టీయూ అనుబంధ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ధనలక్ష్మి, స్వర్ణ సంయుక్తంగా మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన వారికి చట్ట ప్రకారం గ్రాట్యూటీ అందించడం లేదన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ చనిపోతే, చనిపోయిన రోజే ఇవ్వాల్సిన మట్టి ఖర్చులను తాత్సారం చేస్తున్నారని తెలిపారు. హెల్పర్ల ప్రమోషన్ల ప్రక్రియలో భాగంగా జారీ చేసిన జీవో 5 వల్ల రాజకీయ ప్రమేయం పెరిగి స్థానికంగా ఉన్నవారికి అన్యాయం జరుగుతుందన్నారు. అంగన్వాడీలకు సాధారణ వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.26 వేలు కనీస వేతనమివ్వాలన్నారు. యాప్ ల యాతన తగ్గించాలన్నారు. అంగన్వాడీయే తర పనులకు అంగన్వాడీలను వినియోగించకూడదని సూచించారు. అంగన్వాడీలను విస్మరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే కూటమికీ తప్పదని హెచ్చరించారు. సౌజన్య, రేవతి, రాజ్యం, శోభ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో చట్ట అవగాహన, నైతిక విలువలు పెంపొందించే కార్యక్రమాలు

- మహిళలు, పిల్లలపై జరిగే నేరాలపై అవగాహన కల్పన.
- సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలపై హెచ్చరికలు.
- యువతలో లక్ష్య సాధన, ప్రభుత్వ ఉద్యోగాలపై మార్గనిర్దేశం.




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఐపిఎస్., ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీలత . పర్యవేక్షణలో, సీఐ తమిళ్ అహ్మద్ . ఆధ్వర్యంలో శక్తి టీం మరియు ఈగిల్ టీం పోలీసులు కలిసి విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిలోని ఎస్‌వి ఆర్ట్స్ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలపై జరిగే నేరాలు, బాలలపై లైంగిక దుర్వినియోగం (చైల్డ్ పోర్నోగ్రఫీ), బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలు, రోడ్డు భద్రత వంటి ముఖ్య అంశాలపై విద్యార్థులకు వివరంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా, విద్యార్థులు లక్ష్యసాధనతో చదువులు కొనసాగిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అలాగే, శక్తి టీం పోలీసులు ఎస్‌వి యూనివర్సిటీ పరిసర ప్రాంతాలు మరియు తారకరామ స్టేడియం వద్ద ఫుట్ పట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులపై అనవసరంగా గుమిగూడుతున్న యువతను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరించారు. యువతలో క్రమశిక్షణ, బాధ్యతాయుత ప్రవర్తన అవసరమని తెలియజేస్తూ, ప్రభుత్వ ఉద్యోగాల ప్రాముఖ్యత, భవిష్యత్ అవకాశాలపై వారికి మార్గనిర్దేశం చేశారు. తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రతతో పాటు యువత భవిష్యత్ నిర్మాణానికి కూడా కట్టుబడి పనిచేస్తోందని ఈ కార్యక్రమాల ద్వారా తెలిపారు.

# జనాభా గణన--2027 కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేక సమీక్షా సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

ఈ సమావేశానికి స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్.ఎస్. రావత్, జనగణన డైరెక్టర్ కె. నివాస్, ఐ.ఏ.ఎస్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జిల్లా వ్యాప్తం గా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ద్వారా గ్రామాలు, పట్టణాల్లో జనాభా గణనపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిం చిన డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీల లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.




విద్యార్థులు రూపొందించిన చిత్రాలను ఆసక్తిగా పరిశీలించి, వారి సృజనాత్మకతను అధికారులు ప్రశంసించడమే కాకుండా ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వ్యక్తిగత వివరాలు, చిరునామాలు సేకరించి, వారికి ప్రత్యేక బహుమతులను వారి నివాసాలకు పంపించనున్నట్లు తెలియజేశారు. సమావేశంలో విద్యార్థులతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ, వారిచే ప్రసంగాలు చేయించడంతో పాటు వారి ప్రతిభను చూసి జిల్లా విద్యాశాఖను విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చంద్రగిరి కైలాస ధామశీ కు ఒక లక్ష విరాళం.!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:



చంద్రగిరి పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'కైలాస ధామం' నిర్మాణ పనులకు పలువురు దాతలు తమ వంతు సామాజిక బాధ్యతగా ఆర్థిక సాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారు. ఇందులో భాగంగా, నరసింగాపురం గ్రామానికి చెందిన ప్రముఖులు ఆర్. వెంకట ముని రెడ్డి మరియు మోహన్ రావు తమ ఉదారతను చాటుకుంటూ లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు.వారు ఈ విరాళం మొత్తాన్ని కైలాస ధామం కమిటీ చైర్మన్ వీరంగారి రమేష్ రెడ్డి కి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని మరియు కమిటీ సభ్యులు దాతలను ప్రత్యేకంగా అభినందించారు. కైలాస ధామం వంటి పవిత్రమైన నిర్మాణానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి లక్ష రూపాయల విరాళం అందజేసిన ఆర్. వెంకట ముని రెడ్డి, మోహన్ రావుకు వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇటువంటి సేవా గుణం అందరికీ స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# వడమాలపేట మండలం లో సెన్సెక్స్ -2027 పేజ్ -1 పై ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్ లకు శిక్షణా తరగతులు

- జిల్లా కలెక్టర్ తో కలసి పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు స్టేట్ నోడల్ ఆఫీసర్ ఫర్ సెన్సెస్-2027
- మే 1 నుండి మే 21 వరకు సెన్సెక్స్ -- 2027 నిర్వహణ . . ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- సెన్సెక్స్ -2027 లో వచ్చే ఫలితాల ప్రకారం రాష్ట్రానికి నిధులు, సంక్షేమ పథకాలు అందుతాయి
- రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు స్టేట్ నోడల్ ఆఫీసర్ ఫర్ సెన్సెస్-2027 ఎస్ ఎస్ రావత్
- సెన్సెక్స్ -2027 పై ఎన్యూమరేటర్ లు, సూపర్వైసర్ లు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న సెన్సెక్స్ -2027 ఫేజ్ -1 లో భాగంగా ఎన్యూమరేటర్ లు, సూపర్వైజర్ ల కు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు స్టేట్ నోడల్ ఆఫీసర్ ఫర్ సెన్సెస్-2027 ఎస్ ఎస్ రావత్ పేర్కొన్నారు. గురువారం వడమాలపేట మండల తహశీల్దార్ కార్యాలయంలో సెన్సెక్స్ -2027 ఫేజ్ -1 లో భాగంగా ఎన్యూమరేటర్ లు, సూపర్వైజర్ ల కు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్, సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ నివాస్ లతో కలసి స్టేట్ నోడల్ ఆఫీసర్ ఫర్ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ కార్యక్రమాన్ని పరిశీలిం వడమాలపేట మండలంలో పరిశీలించడం జరిగింద జరుగుతున్నదని, తిరుపతిలో మరింత వేగం పెంచాల్సిన 21 వరకు హౌస్ లిస్టింగ్



రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు సెన్సెస్-2027 పరిశీలించారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో సెన్సెక్స్ చడానికి రావడం జరిగిందని, ఇందులో భాగంగా ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్స్ ట్రైనింగ్ ను న్నారు. రాష్ట్రంలో సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమం ఈ కార్యక్రమం బాగా జరుగుతున్నదని తెలిపారు. అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మే 1 నుండి కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి మ్యాపింగ్ చేసి వివరాలను స్పష్టంగా తెలుసుకొనేలా ఎన్యుమరేటర్ మరియు సూపర్వైజర్ లు చర్యలు తీసుకోవాలన్నారు. 2027 ఫిబ్రవరి నుండి జనగణన కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమాలను సమర్ధ వంతంగా నిర్వహించాలని, సెన్సెక్స్ మరియు జన గణన కార్యక్రమాల ద్వారానే రాష్ట్రానికి నిధులు, సంక్షేమ పథకాల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెన్సెక్స్ -2027 ఫేజ్ -1 పై ఎన్యూమరేటర్ లు, సూపర్వైసర్ లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణ లో భాగంగా అందిస్తున్న మెటీరియల్ ను పూర్తిగా చదువుకోవాలన్నారు. సందేహాలు ఉంటే పై స్థాయి అధికారులను సంప్రదించాలన్నారు. సెన్సెక్స్ లో భాగంగా ఇంటింటికి వెళ్ళినపుడు ప్రజలు అడిగే ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్యూమరేటర్లు, సూపర్వైసర్ల ను కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు, ఆర్డిఓ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# జన గణన ప్రాముఖ్యతను గుర్తెరిగి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలి

## రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు స్టేట్ నోడల్ ఆఫీసర్ ఫర్ సెన్సెస్-2027 ఎస్ ఎస్ రావత్.

## జన గణన పై ప్రజల్లో అవగాహన కలిగించే వీడియో లను ఆవిష్కరించిన రాష్ట్ర సెన్సెస్ నోడల్ అధికారి.

ప్రజాభూమి కలెక్టరేట్ తిరుపతి 23



జన గణన ప్రాముఖ్యతను గుర్తెరిగి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు సెన్సెస్-2027 స్టేట్ నోడల్ అధికారి ఎస్.ఎస్.రావత్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సెన్సెస్ -2027 ఫేజ్ -1 ఇళ్ల గణన కార్యక్రమం పై సమీక్షా సమావేశంలో రాష్ట్ర సెన్సెస్ ఆపరేషన్ మరియు సిటిజన్ రిజిస్ట్రేషన్ డైరెక్టర్ జె.నివాస్, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ లతో కలసి సెన్సెస్-2027 స్టేట్ నోడల్ అధికారి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 వికసిత్ భారత్ -- స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా 2027 జనగణన సమర్ధవంతంగా చేపట్టాలన్నారు. భారతదేశ జనాభా సుమారు 150 కోట్లు కాగా, ఆంధ్రప్రదేశ్ జనాభా సుమారు 5.5 కోట్లుగా ఉందన్నారు. మన రాష్ట్ర జనాభా యూరప్‌లోని అనేక దేశాల కంటే ఎక్కువగా ఉండటం గమనార్హమన్నారు. ఈసారి జనాభా గణనను పాత పద్ధతిలో కాకుండా పూర్తిగా మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఇంటిని లాటిట్యూడ మరియు లాంగిట్యూడ్ ఆధారంగా జియో-ట్యాగింగ్ చేయడం ద్వారా ఖచ్చితత్వాన్ని నిర్ధారించగలమన్నారు. రాష్ట్రంలో మే 1 నుండి మే 30 వరకు గృహాల జాబితాను (హౌస్ లిస్టింగ్) సేకరించడం జరుగుతుందన్నారు. తిరుపతి జిల్లాలోని గ్రామ మరియు వార్డు సచివాలయాల నెట్‌వర్క్‌ను ఈ ప్రక్రియలో సమర్ధవంతంగా వాడుకోవాలన్నారు. మెప్మా, నరేగా, సెర్ఫ్ సిబ్బందిని వినియోగించడం ద్వారా ఇళ్ల గణనను వంద శాతం చేపట్టేందుకు వీలుందన్నారు. వీటి పై ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తే ఈ కార్యక్రమం మరింత విజయవంతం అవుతుందన్నారు. ఇళ్ల గణన ద్వారా సమాచారం అందించినంత మాత్రాన ప్రభుత్వ పథకాల లబ్ధిలో ఎటువంటి ఆటంకాలు ఉండవని, యధాతథంగా కొనసాగుతాయనే అంశాన్ని ఎన్యూమరేటర్లు ప్రజలకు స్పష్టంగా తెలియజెప్పాలన్నారు. స్వీయ గణన ద్వారా ప్రజలు అందించిన ఇండ్ల స్థితి, వసతులు మొదలైన వివరాలను గోప్యంగా, సురక్షితంగా ఉంచడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ గణన ప్రక్రియలో పాల్గొని, ఎన్యూమరేటర్లకు సరైన సమాచారం అందించి జిల్లా అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సెన్సెస్ ఆపరేషన్ మరియు సిటిజన్ రిజిస్ట్రేషన్ డైరెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ 15 సంవత్సరాల తరువాత 30 రోజుల పాటు సెన్సెక్స్ కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాయన్నారు. సెన్సెస్ పై అధికారులందరూ ప్రత్యేక దృష్టి సారించి వివరాలను సేకరించాలన్నారు. తహశీల్దార్లు, ఎంపిడిఓ లు తమ మండల పరిధిలోని ఇళ్ల గణన శాస్త్రీయంగా చేపట్టాలన్నారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా గ్రామ సరిహద్దులు మార్పులు జరిగి ఉంటే వాటికి అనుగుణంగా సెన్సెస్ కార్యక్రమం చేపట్టాలన్నారు. నోడల్ అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్ళినప్పుడు ఇళ్ల గణనలో ఎన్యూమరేటర్ లకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న సెల్ఫ్ ఎన్యూమరేషన్ మరియు ఇళ్ల గణన పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర నోడల్ అధికారికి వివరించారు. జిల్లాలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ 16.04.2026 నుండి 30.04.2026 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ స్థాయి వరకు గల వారి సిబ్బందిని సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకునే విధంగా ఆదేశాలిచ్చామన్నారు. అలాగే వీడియో కాన్ఫరెన్స్ ను సైతం ఏర్పాటు చేసి జిల్లాలోని చార్జ్ సెన్సెస్ మరియు అసిస్టెంట్ చార్జ్ ఆఫీసర్ లు టెక్నికల్ అసిస్టెంట్ లు, సూపర్వైజర్ లు ఎన్యూమరేటర్ లకు వారి పరిధిలోని ఉద్యోగులు వివిధ సంస్థల ప్రతినిధులు, స్వయం సహాయక సభ్యులకు విస్తృత ప్రచారం గావించి తద్వారా సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకునేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. దీనితో పాటు జిల్లా కేంద్రంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానం పై అవగాహన కల్పించామన్నారు. మండల స్థాయిలో చార్జ్ సెన్సెస్ అధికారులుగా 36 మంది తహశీల్దార్ లను, అడిషనల్ చార్జ్ సెన్సెస్ అధికారులుగా 35 మంది ఎం పి డి ఓ లను, అసిస్టెంట్ చార్జ్ ఆఫీసర్/సెన్సెస్ క్లర్క్ ఇంచార్జ్ ఆఫీస్ గా 36 మంది డిప్యూటీ తహశీల్దార్లను నియమించడం జరిగిందన్నారు. పట్టణ స్థాయిలో 5 మున్సిపాలిటీ లలో మున్సిపల్ కమిషనర్లను చార్జ్ సెన్సెస్ అధికారులుగా వారి కింది స్థాయి సిబ్బందిని అసిస్టెంట్ చార్జ్ సెన్సెస్ అధికారులుగా నియమించామన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ ప్రిన్సిపల్ సెన్సెస్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. వీరితో పాటు ఇద్దరు మాస్టర్ ట్రైనర్ లు, 100 మంది ఫీల్డ్ ట్రైనర్ లను నియమించి శిక్షణా తరగతులు నిర్వహించామన్నారు. జిల్లాలో 23.03.2026 నుండి 29.03.2026 వరకు మూడు విడతల్లో తిరుపతి కలెక్టరేట్ నందు శిక్షణ ఇప్పించామన్నారు. ఈ సందర్భంగా జన గణన పై ప్రజల్లో అవగాహన కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన లఘు చిత్రాన్ని, ప్రముఖ సినీ నటుడు మరియు ఎం ఎల్ ఏ నందమూరి బాలకృష్ణ, ప్రముఖ క్రీడాకారిణి పి వి సింధు లచే రూపొందించిన ప్రత్యేక సందేశాత్మక వీడియో లను రాష్ట్ర సెన్సెస్ నోడల్ అధికారి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు సెన్సెస్-2027 స్టేట్ నోడల్ అధికారి, రాష్ట్ర సెన్సెస్ ఆపరేషన్ మరియు సిటిజన్ రిజిస్ట్రేషన్ డైరెక్టర్ లకు వేంకటేశ్వర స్వామి ప్రతిమలను అందించి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ నరసింహులు, డిఎఫ్ఓ సాయిబాబా, జిల్లా లోని ఆర్ డి ఓ లు, సెన్సెస్ మరియు అసిస్టెంట్ సెన్సెస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో బడి పిలుస్తుంది కార్యక్రమం..!

## విద్యే మీ పిల్లల భవిష్యత్తు -- ప్రభుత్వ బడే ఉత్తమ మార్గం"..

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారులు ఎస్.లలిత కుమారి, మరియు కె.భాస్కర్ బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో బడి పిలుస్తుంది అవగాహన మరియు నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు మరియు ఉపాధ్యాయులు పాల్గొని, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు విద్యా కార్యక్రమాల గురించి సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా వివరించిన ముఖ్యాంశాలు ఇవి: సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ ద్వారా విద్యార్థులకు అవసరమైన పాఠ్య సామగ్రి ఉచితంగాఅందజేయబడుతున్నది.తల్లికి వందనం పథకం ద్వారా తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంపొందించబడుతోంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకశీ ద్వారా విద్యార్థులకు పోషకాహార భోజనం అందిస్తున్నారు.మనబడి -- మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో ఆధునిక వసతులు కల్పిస్తున్నారు.6 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ( ద్వారా డిజిటల్ విద్యా బోధన,వృత్తి విద్య,గేమ్స్ మరియు స్పోర్ట్స్ సామగ్రి. అధికారులు ఈ సందర్భంగా విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాఠశాలలో చేరాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు మంచి స్పందన వ్యక్తం చేసి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ముందుకు వచ్చారు.

# సెన్సెస్ ఇన్ స్కూల్స్ కాంపిటీషన్ విజేతలకు తహసిల్దార్ చే మెడల్స్ అంతచేత

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



కేవీబీ పురం మండల కేంద్రం లోని కస్తూర్బా పాఠశాలలో గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా కమిషన్ ఏర్పాటు చేయబడిన సెన్సెస్ ఇన్ స్కూల్ కాంపిటీషన్ పోటీలలో ప్రతి ఉన్నత పాఠశాల నుంచి గెలిచిన విద్యార్థులకు మెడల్స్ అందజేత కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారుల సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తహసిల్దార్ విచ్చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ చేసినటువంటి కార్యక్రమాల్లో ఈ యొక్క సెన్సెస్ ఇన్ స్కూల్ కాంపిటేషన్ విభాగంలో ఎస్సే రైటింగ్, ఏక్యులేషన్, స్పోకెన్ లాంగ్వేజెస్ లాంటి కార్యక్రమాల్లో మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మండలంలోని కే వి బి పురం ఉన్నత పాఠశాల, కాలంగి ,అంజూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు అలాగే కస్తూర్బా మరియు ఆదర్శ పాఠశాల లోని విద్యార్థులు యొక్క కాంపిటీషన్లో విజేతలుగా నిలబడడం జరిగింది. విజేతల అయినటువంటి విద్యార్థులకు మండల తహసిల్దార్ తనూజ మరియు మండల విద్యాశాఖ అధికారులు టి లక్ష్మీపతి, ఆర్ రవికుమార్ లచే మెడల్స్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ మరెన్నో ఉన్నత స్థాయిలకు విద్యార్థులు వెళ్లాలని ఆకాంక్షించడం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు టి లక్ష్మీపతి, ఆర్ రవికుమార్ , సిఆర్పి ప్రధానోపాధ్యాయులు కూనాటి సురేష్, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ మరియు వారి సిబ్బంది, సీఆర్పీలు సూపర్,పాల్గొనడం జరిగింది.

# సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించిన: కాటంరెడ్డి పవిత్ర రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

మండలంలో కంచనపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీరాములు రెడ్డి అన్న సుధాకర్ రెడ్డి కర్మక్రియల్లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కాటంరెడ్డి పవిత్ర రెడ్డి బియ్యపు శ్రీరాములు రెడ్డికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నం నిర్మలమ్మ,చంద్రయ్య నాయుడు,డిల్లీ బాబు,భాస్కర్,పటాన్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.



# మన బడి పిలుపు" కార్యక్రమం -- ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలకు ఆహ్వానం

తిరుచానూరు, ఏప్రిల్ 23:




2026-27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంపొందించేందుకు "మన బడి పిలుపు" కార్యక్రమాన్ని రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన ఉచిత విద్య, విద్యార్థి మిత్ర కిట్లు, మధ్యాహ్న భోజన పథకం, డిజిటల్ బోధన, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అలాగే విద్యార్థుల సమగ్రాభివృద్ధికి క్రీడలు, యోగా, లైఫ్ స్కిల్స్, రాజీవ్ ల్యాబ్‌లు, స్కాలర్‌షిప్‌లకు ప్రత్యేక శిక్షణ, బాలికల భద్రతకు సెల్ఫ్ డిఫెన్స్ వంటి పథకాలు అమలవుతున్నాయని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఫుట్ బాల్ జిల్లా స్థాయి శాప్ లింగ్ పోటీలు..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి: ( తిరుపతి)



ఫుట్ బాల్ జిల్లాస్థాయి శాప్ లీగ్ పోటీలు గురువారం తిరుపతి జిల్లాలోని స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో శాప్ లీగ్స్ జిల్లా



స్థాయి ఫుట్‌బాల్ ఎంపికలు తిరుపతి ఎస్ వి యూనివర్సిటీలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో బాలురు, బాలికలు, శిక్షకులు మరియు సిబ్బంది కలిపి సుమారు 150 మంది పాల్గొన్నారు. ఈ శాప్ లీగ్ పోటీలకు శాప్ బోర్డు సభ్యురాలు ఈ. రజిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు కార్యదర్శి రెడ్డిప్ప రెడ్డి పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఫుట్ బాల్ ఈ నెల 28 నుండి 30 ఏప్రిల్ 2026 వరకు డీఎస్ఎ అనంతపురం లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లోపాల్గొంటారు. ఈ పోటీల ద్వారా జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసి, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాము. ఇటువంటి కార్యక్రమాలు యువతలో క్రీడలపై ఆసక్తిని పెంచి, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి యన్. శశిధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# తిరుమలలో శ్రీ పద్మావతి--శ్రీనివాసుల పరిణయోత్సవాలకు వైభవమైన ఏర్పాట్లు పూర్తి

ప్రజాభూమి తిరుమల 23:



తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాల్లో ఏప్రిల్ 25వ తేదీ నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న శ్రీ పద్మావతి--శ్రీనివాసుల పరిణయోత్సవాలకు టిటిడి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. టీటీడీ ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో పరిణయోత్సవ మండపాన్ని దశావతారం, అష్టలక్ష్ముల వంటి ఆధ్యాత్మిక రూపాలతో దాదాపు



100 మంది నిపుణులు సుందరంగా అలంకరిస్తున్నారు. ఈ వివరాలను ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు వెల్లడించారు. పూణేకు చెందిన శ్రీ వేంకటేశ్వర రిలీజియస్ చారిటబుల్ ట్రస్ట్ రూ.30 లక్షల వ్యయంతో వేదికను వైభవంగా ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. మూడురోజులపాటు జరిగే ఈ వేడుకలో తొలిరోజు శ్రీ మలయప్పస్వామివారు గజవాహనంపై, రెండవరోజు అశ్వవాహనంపై, చివరిరోజు గరుడవాహనంపై వేంచేపు చేస్తారు. మరోవైపు ఉభయనాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయోత్సవ మండపానికి చేరుకుని, అనంతరం కల్యాణమహోత్సవం కన్నులపండుగగా నిర్వహించబడుతుంది. ఈ ఉత్సవాలను భక్తులు సౌకర్యవంతంగా వీక్షించేలా టిటిడి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

# గిరిజనుల నక్కల జాతి కీ తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి ఎప్పుడు అండ

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు. ఏం సుబ్బయ్య. నెల్లూరు గిరిజన కార్యాలయము నందు 100 మంది నక్కల జాతి వారు వారి వ్యాపారానికి సంబంధించిన ఎక్కడైనా తిరునాళ్ళు జరిగితే వారికి లైసెన్సులు ఐడెంటి కార్డులు కావాలని అలాగే వాళ్ళు తిరుమల తిరుపతి శ్రీకాళహస్తి శ్రీశైలం దేవస్థానాల వద్ద పూసలు దండలు అమ్ముకోవడానికి అంగళ్లకు లైసెన్సులు ఇవ్వాలని దీన్ని మీరు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుని పోయి వెంటనే మాకు ఈ సమస్యలు పరిష్కరించాలని వాళ్లు రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎం సుబ్బయ్య కి విన్నవించుకోవడం జరిగినది. వెంటనే సుబ్బయ్య మాట్లాడుతూ నేను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన శాసనసభ్యులకు మీ సమస్యలను వివరించి మాట్లాడి వెంటనే వీటికి పరిష్కారం చూపిస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎం సుబ్బయ్య వాళ్లకు హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నక్కల కమ్యూనిటీ సంబంధించిన అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
శుక్రవారం 24 ఏప్రిల్ 2026

# ఘనంగా మన సంకల్పం - విద్యా ప్రగతి బడిపిస్తోంది కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం




కేవీబీ పురం మండలంలోని రాగిగుంట ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖ అధికారులు టి లక్ష్మీపతి మరియు ఆర్ రవికుమార్ ఆధ్వర్యంలో మన సంకల్పం విద్య ప్రగతి పడి పిలుస్తోంది కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇంతకుగాను మండలంలోని ఉపాధ్యాయుల బృందాలు పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తహసిల్దార్ తనూజ పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పిల్లలను 100% నమోదు చేసే విధంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించాలని ప్రతి ఒక్క ఉపాధ్యాయులకు వెల్లడించడం జరిగింది. ప్రతి ఒక్క ఉపాధ్యాయులు విద్యార్థులను అక్షరాస్యత దిశగా పాటుపడించేలా శ్రమించాలని విద్య అనేది వెలుగు లాంటిది అని చెప్పడం జరిగింది. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఎన్రోల్మెంట్ రాయిని నిర్వహించి నేను నీతో వయసు గల పిల్లలను బడిబాట పట్టే విధంగా చేయాలని చెప్పడం జరిగింది. అనంతరం మండల తహసిల్దార్ తనూజ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ అరుదైనటువంటి కార్యక్రమాలను ప్రవేశ పెడుతుందని మరియు నాణ్యమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం అలాగే విద్యార్థులకు కావలసినటువంటి నాణ్యమైన యూనిఫామ్, బ్యాగ్స్, షూస్, బెల్ట్, ఉచిత పాఠ్య పుస్తకాలు, మెటీరియల్స్ అలాంటి మొదలైన ఎన్నో అందిస్తుందని చెప్పడం జరిగింది. మండలంలో ఎక్కడ నిరక్షరాస్యత లేకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎన్రోల్ డ్రైవ్ వెంట్ను 100% జరిగేలా చూడాలని ఆకాంక్షించడం జరిగింది. కార్యక్రమంలో తాసిల్దార్ తనుజ, మండల విద్యాశాఖ అధికారులు టి లక్ష్మీపతి, ఆర్ రవికుమార్, సి ఆర్ సి ప్రధానోపాధ్యాయులు కూనాటి సురేష్, పి వెంకట కృష్ణయ్య, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి హేమం భరధరరావు, సిఆర్పిలు సూపర్ మరియు ఉపాధ్యాయని ఉపాధ్యాయ బృందాలు పాల్గొనడం జరిగింది.

## తిరుపతిలో వైద్యులకు సిఎంఇ కార్యక్రమం - ఏప్రిల్ 26న నిర్వహణ

ప్రజాభూమి తిరుపతి23





ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తిరుపతి అధ్యక్షుడు డాక్టర్ ఏ.ఆర్. రెడ్డి ఆధ్వర్యంలో, మణిపాల్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సహకారంతో వైద్యులకు ప్రత్యేక సిఎంఇ కంటిన్యూ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమం ఈనెల 26వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు తిరుపతిలోని ప్రముఖ హోటల్ ఏకాంత బ్లెస్ హోటల్‌లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మణిపాల్ హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ వైద్యులు విచ్చేసి, తిరుపతి ప్రాంతానికి చెందిన వైద్యులతో కలిసి తాజా వైద్య పరిజ్ఞానం, నూతన చికిత్స విధానాలపై చర్చలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ.ఆర్. రెడ్డి మాట్లాడుతూ, వైద్యులు తమ జ్ఞానాన్ని నిరంతరం అభివృద్ధి చేసుకునేందుకు ఇలాంటి సిఎంఇ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని వైద్యులు అందరూ వినియోగించుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గురువారెడ్డి వర్ధంతి సందర్భంగా అభయ క్షేత్రంలో అనాధలకు, అన్నదానం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



గురువారెడ్డి వర్ధంతి సందర్భంగా రేణిగుంట పట్టణంలోని అభయ క్షేత్రంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం సీనియర్ నాయకులు, వన్యకుల రాష్ట్ర డైరెక్టర్ చిన్నారెడ్డి మునెమ్మ దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించగా, వికలాంగులకు ప్రత్యేకంగా భోజన వసతులు కల్పించారు. కార్యక్రమంలో భాగంగా వికలాంగులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం, స్వీట్లు, శీతల పానీయాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ గురువారెడ్డి స్మృతులను స్మరిం చుకుంటూ సేవ చేయడం ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. గత 12




సంవత్సరాలుగా ఈ కార్య క్రమాన్ని నిరంతరంగా నిర్వహిం చడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. అభయ క్షేత్రంలో ఉన్న వికలాంగులకు, అనాధలకు, వృద్ధులకు,భోజన సదుపాయాలు అందించడం తృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు. గురువారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని . కుటుంబ సభ్యులు ఆ దేవదేవుని ప్రార్థించారు.

## శ్రీ గురుదక్షిణామూర్తి స్వామివారికి ప్రత్యేక పూజలు




ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి ఆలయం ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ వాయు లింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి గురువారం రోజున ఆలయ ప్రాంగణంలో గల శ్రీ గురు దక్షిణామూర్తి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, హారతులు, ధూప దీప నైవేద్యములను ఆలయ ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్ వారి ఆధ్వర్యంలో జరుగుతుంది. సదరు కార్యక్రమంలో భక్తులు, స్థానిక శివయ్య భక్తులు. ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తడి చెత్త -- పొడి చెత్తపై ప్రజల్లో అవగాహన : ఎంపీడీవో రవిచంద్ర

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట మండలం ఎలమండ్యం గ్రామపంచాయతీలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు గా నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంపు అత్యంత అవసరమని ఎంపీడీవో రవిచంద్ర పేర్కొన్నారు. గురువారం గ్రామంలో పర్యటించిన ఆయన పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి, స్థానిక అధికారులకు, గ్రామ ప్రజలకు, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ప్రతి ఇంటి వద్ద చెత్తను వర్గీకరించడం తప్పనిసరి చేయాలని తెలిపారు. తడి చెత్తను (ఆహార అవశేషాలు, కూరగాయల తొక్కలు) మరియు పొడి చెత్తను (ప్లాస్టిక్, కాగితం, గాజు) వేరు చేసి ఇవ్వడం ద్వారా గ్రామం పరిశుభ్రంగా ఉండటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో చెత్త సేకరణ కోసం వినియోగిస్తున్న



రిక్షాలు ప్రతిరోజూ ప్రతి ఇంటికీ వెళ్లేలా సమయపాలన పాటించాలని పారిశుద్ధ్య కార్మికులకు ఆదేశించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలు క్రమశిక్షణ పాటించాలని సూచించారు. అదనంగా, గ్రామంలో తడి చెత్తను కంపోస్టింగ్ ద్వారా ఎరువుగా మార్చే విధానాన్ని ప్రోత్సహించాలని, పొడి చెత్తను రీసైక్లింగ్ కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్వచ్ఛ గ్రామంగా ఎలమండ్యాన్ని అభివృద్ధి చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , పంచాయతీ కార్యదర్శి, పారిశుద్ధ్య సిబ్బంది, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 5 మృతదేహాలకు పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన జిల్లాజడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్

### - కన్నీటి పర్వతమైన సుమన్ కుమార్

### - ఏ కుటుంబానికి ఇలాంటి దుర్ఘటన ఎదురు కాకూడదు

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం మండలం వెంకట కృష్ణ పాలెం పంచాయతీలోని చాకలి వీధికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు వివిధ రూపాల్లో మృతి చెందిన విషయం మరణించిన విషయం తెలిసిందే.వెంకటకృష్ణ పాలెం గ్రామానికి చెందిన ఎన్ మోహన్ 45 బుధవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో అతని తల్లిని భార్యను హత్య చేయడం జరిగింది.అనంతరం పుత్తూరులోని నారాయణ స్కూల్లో చదువుతున్న అతని కుమారుడు కుమార్తెను ఇంటి వద్దకు తీసుకువచ్చి బ్యాగులను పెట్టి ఊరంతా తిప్పిన తర్వాత బుధవారం రాత్రి 7:30 గంటల ప్రాంతంలో పుత్తూరు మండలం వేపగుంట రైల్వే స్టేషన్ సమీపం లో కాచిగూడ ఎక్స్ప్రెస్ రైలు కింద ఇద్దరు పిల్లలను తోసేసి మోహన్ కూడా ఆ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న దుర్ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది.సమాచారం తెలుసుకున్న సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం తనయుడు చిత్తూరు ఉమ్మడి జిల్లాల జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ నారాయణవనం జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ గురువారం సాయంత్రం ఐదు గంటలకు ఐదు మృతదేహాలకు పూలమాలవేసి నివాళు లర్పించి కన్నీట పర్వతమయ్యారు.ఇలాంటి దుర్ఘటన ఏ కుటుంబానికి రాకూడదన్నారు.ఆయనతోపాటు స్థానిక సర్పంచ్ ధర్మ లింగం తెలుగుదేశం పార్టీ నాయకులు అచ్చుకట్ల హరి మాణిక్యం రెడ్డి టీ ఊరప్ప ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.


## ముక్కంటి సేవలో ఎస్ ఎస్ రావత్ ఐఏఎస్ కుటుంబ సభ్యులు

### స్పెషల్ దర్శనం ఏర్పాట్లు చేసిన ఆలయ కార్యనిర్వాహణాధికారి బికే వెంకటేషులు

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి ఆలయం



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వాయు లింగేశ్వర స్వామి దర్శనార్థం లో ఎస్ ఎస్ రావత్, ఐఏఎస్ , స్పెషల్ చీఫ్ సెక్రెటరీ, సర్వీసెస్ ఒ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ వారు కుటుంబ సమేతంగా ఈరోజు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసి



యున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి బికే వెంకటేశులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి రాహు కేతు పూజలు, అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది. సదరు కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బి కే వెంకటేశులు, డిప్యూటీ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ప్రోటోకాల్ ఏ ఈ ఓ మోహన్, ఏపీఆర్ఓ రవి, శ్రీకాళహస్తి ఆర్ ఐ రమాకాంత్, వీఆర్వోలు కుమార్, ముని గోపాల్. యల్లా బాబు. ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## కాట్రపల్లి ఎంపీ ఎస్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



కేవీబీ పురం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో బేసిక్ ప్రైమరీ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు అక్కుపల్లి హేమంభరద రావు మరియు ఉపాధ్యాయులు హరికృష్ణ ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ బడులు చాలా విశ్వసనీయత కలిగినవని మరియు ప్రస్తుతం ఉన్నటువంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ వలన ప్రభుత్వ బడులు బలోపేతం అవుతున్నాయని కార్పొరేట్ స్థాయి కంటే ప్రభుత్వ బడులు దీటుగా ఉన్నాయని చెప్పడం జరిగింది. ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా చూడాలని కోరడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అలాగే విద్యార్థులు సరస్వతి పూజ నిర్వహించడం జరిగింది. ఆటపాటలతో విద్యార్థులు అలరిస్తూ మరియు 2025-2026 విద్యా సంవత్సరంలోని స్మృతిలను గుర్తుతెచ్చుకుంటూ వీడ్కోలు పలకడం జరిగినది.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా పి వి. సాయి కుమార్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



గూడూరు కోర్టు ప్రాంగణంలో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పి.వి. సాయి కుమార్ రెడ్డి గెలిచారు. ఉపాధ్యక్షులుగా షేక్ నాగుర్ , జనరల్



సెక్రటరీ గా ఎం.వి.కృష్ణయ్య, జాయింట్ సెక్రటరీ గా పి. ప్రతాప్ కుమార్ , ట్రెజరర్ షేక్ వహీదా, లైబ్రరీ సెక్రటరీ షేక్ రషీద్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ ఎస్.దయాకర్ , ఈ.సి . మెంబర్లు .మనోజ్ , .మధు ,వెంకటేష్ , భాగ్యలక్ష్మి, రేవతి లు ఎన్నికైనారు.అనంతరం పలువురు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, లిగూడూరు పట్టణం :- ఇటీవల పత్రికలలో ఎస్ కే ఆర్ ప్రభుత్వం కళాశాల పై వస్తున్న వార్తలపై ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులతో క్యాంప్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించి సమన్వయం చేసిన. డాక్టర్ పాశిం సునీల్ కుమార్ శాసన సభ్యులు మరియు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఎస్ కే ఆర్ కళాశాలకు ఎంతో చరిత్ర ఉందని అక్కడ చదువుకుని ఎంతో మంది ఇతర దేశాలలో, మరియు అందరూ ఉన్నత స్థితిలో ఉన్నామని అన్నారు. నేను ఛైర్మన్ గా కళాశాల నందు పనిచేశానని, ఇప్పటికి కాలేజ్ అభివృద్ధికి కృషిచేస్తున్నానని అన్నారు. ఇటీవల పత్రికలలో వచ్చిన వార్తలపై కొంచెం ఇబ్బందికరంగా అనిపించి వారిని పిలిపించి మాట్లాడానని అన్నారు.చిన్న సమస్యల వలన పత్రికలలో ప్రచురించారు. చదువుకునే విద్యార్థులను ఫీజు లు కట్టలేదని ఇబ్బంది పెట్టకూడదని ప్రిన్సిపాల్ కి మరియు ఫీజు రీయింబర్స్మెంట్ పడిన విద్యార్థులు కాలేజ్ కి చెల్లించాలని అన్నారు. రీయింబర్స్మెంట్ పడని విద్యార్థులను ఇబ్బంది పెట్టకూడదని ప్రిన్సిపాల్ కి మరియు ప్రభుత్వం చెలించిన వెంటనే విద్యార్థులు ఫీజు ను కళాశాలకు చెల్లించాలని విద్యార్థులకు తెలిపారు. త్వరలో కాలేజ్ నందు సిబ్బందితో మరియు విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి కాలేజ్ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై సమావేశం ఏర్పాటు చేస్తానని అన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరికి ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



గూడూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి జన్మ నక్షత్ర పూజా కార్యక్రమాలు వాసవి మహిళా సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మ నక్షత్రం సందర్భంగా గూడూరు పట్టణంలోని కన్యకా



పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో వాసవి మహిళా సమాజం ఆధ్వర్యం లో అమ్మవారికి విశేష అలంకరణ కుంకుమ పూజ లలితా సహస్రనామం అమ్మవారి అష్టోత్తర పూజ ఘనంగా నిర్వహించారు అనంతరం మహిళలకు వడిబియ్యం అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐవిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంట్ల రామ్మోహన్ రావు అమ్మవారిని దర్శించి పూజలు నిర్వహించారు మహిళా సమాజం సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఇలవేల్పుగా అమ్మవారు మనందరిని కాపాడుతుందని అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఆర్య వైశ్యుడు సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని కోరారు అమ్మవారి జన్మ నక్షత్రం సందర్భంగా మహిళా సమాజం వారు ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు కామాక్షి ,పోకూరు చంద్రకళ ,పాదర్తి సుప్రజ,భీమవరం ఉషారాణి,శ్రీలక్ష్మి,మరియు కమిటీ సభ్యులు ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్ రావు మృతికి జనసేన నేతల సంతాపం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నా దెండ్ల మనోహర్ తండ్రి నాదెండ్ల భాస్కర్ రావు మరణం పట్ల ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన నేతలు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. హైదరాబాదులోని వారి నివాసంలో గురువారం భాస్కర్ రావు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో మంత్రి నాదెండ్ల మనోహర్ కి పితృవియోగం కలగడం అత్యంత బాధాకరమన్నారు. ఈ కష్ట సమయంలో మనోహర్ , వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో పరిపాలనా దక్షులుగా నాదెండ్ల భాస్కర్ రావు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా మనోహర్ ప్రజాసేవలో కొనసాగుతున్న తరుణంలో వారికి మార్గదర్శిగా ఉన్న తండ్రిని కోల్పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నాదెండ్ల భాస్కర్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఈ కష్ట సమయంలో వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. నెల్లూరు నగర అధ్యక్షులు దుగ్గిసెట్టి సుజయ్ బాబు, జనసేన ఆత్మకూరు నియోజకవర్గం ఇంచార్జి నలిశెట్టి శ్రీధర్, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, ఉదయగిరి సమన్వయకర్త, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ లు కూడా నాదెండ్ల భాస్కర్ రావు భౌతికకాయానికి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధరల విషయం లో అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

మొదటి సారిగా నెల్లూరు జిల్లా ఐఏబి మీటింగ్ కు హాజరయ్యారూ. గతం లో తిరుపతి జిల్లా లో ఉన్నాము.. రైతులకు గిట్టుబాటు ధరకు సంబంధించి అధికారులు ఎమ్మెల్యే అయిన నాకే సరైన సమాధానం చెప్పడం లేదు.. కాంద్ర,పారిచర్ల,వెండోడు లాంటి అనేక గ్రామాల చెరువులకు నీరు అందించాలి. స్వర్ణ ముఖి బ్యారేజి కి 2 టీఎంసీ లు నీరు అందిస్తే 10 వేల ఎకరాలు పంట పండుతుంది,నీరు అందించాలి...యల్లసిరి కెనాల్ 10 వేలు ఎకరాలకు నీరు అందించే ఈ కాలువ పనులు అసంపూర్తిగా ఉన్నాయి,ఈ కాలువ పూర్తి చేస్తే చిట్టమూరు మండలం తో పాటు అనేక ప్రాంతాలకు నీరు అందుతుంది. దుగ్గరాజు పట్నం కాలువ కు గతంలో తాను ప్రభుత్వం నుండి తెచ్చిన జీవో ను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది ఈ కాలువ పనులకు అధికారులు అనుమతులు ఇవ్వాలి. రాబోయేది వేసవి కాలం కాబట్టి గూడూరు నియోజక వర్గం కు నీరు అందించాలన్నారు.



# టిడిపి రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి ని ఘనంగా సన్మానించి, సత్కరించిన కార్యకర్తలు, అభిమానులు

- చెన్నూరులో భారీ గజమాలతో ఘన స్వాగతం -20 కేజీల కేక్ కటింగ్, ● భారీగా బాణ సంచా పేల్చి,సీట్లు పంపిణీ
- గతంలో గూడూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా పనిచేసి పలువురు ప్రశంసలు పొందిన శ్రావణి రెడ్డి
- గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో పదవి రావడం పట్ల చెన్నూరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం
- కష్టకాలంలో కూడా టిడిపిని వీడకుండా పార్టీకి కష్టపడి పనిచేసిన ఘనత



ప్రజాభూమి ప్రతినిధి, గూడూరు,

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డికి , ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించి, టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా పదవిని ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా మట్టం శ్రావణి రెడ్డికి గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలో పదవి రావడం పట్ల చెన్నూరులో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు ఆనందోత్సవంతో హర్షం వ్యక్తం చేశారు. ఈశుభ సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం నాడు చెన్నూరు గ్రంథాలయం సెంటర్లో టిడిపి కార్యకర్తలు, అభిమానులు ఆమెకు సన్మాన సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా.. ఆమె అభిమానులు భారీ గజమాలతో ఆమెకి ఘన స్వాగతం పలికి, పలువురు శాలువాలతో సత్కరించి 20 కేజీల కేక్ ను ఆమె చేతులు మీదుగా కటింగ్ చేయించారు. అనంతరం భారీగా బాణాసంచా పేల్చి, అందరికీ స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమానికి గూడూరు మండలం చుట్టుపక్కల గ్రామాల నుండి టిడిపి కార్యకర్తలు, అభిమానులు చెన్నూరుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన..గూడూరు 24 సొసైటీ అధ్యక్షులు అల్లూరు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... చిన్న వయసులో రాజకీయాల్లోకీ ఆరంగ్రేటం చేసి గూడూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా పదవిని చేపట్టి ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు. అదేవిధంగా టిడిపి సీనియర్ నాయకులు పదాల వెంకటరత్నయ్య మాట్లాడుతూ... మట్టం శ్రావణి రెడ్డి నిరంతరం ప్రజాసేవలో ఉంటుందని, గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఆమె దృష్టికి వచ్చిన వెంటనే గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం మార్గం చూపుతోందని అన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణతో మెలుగుతూ, పార్టీని బలోపేతం చేయడంతో పాటు ..ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ముఖ్య అనుచరురాలుగా ఉంటూ... 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు కృషిచేసి తెలుగుదేశం పార్టీకి విధేయురాలుగా గుర్తింపు తెచ్చుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ... తెలుగు దేశం పార్టీ అధిష్టానం రాష్ట్ర కమిటీ లో నాకు చోటు కల్పించి, రాష్ట్ర కార్యదర్శిగా నియమించడంలో నాకు సహాయ, సహకారాలు అందించిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రముఖ వ్యాపారవేత్త కొండపాటి గంగా ప్రసాద్, పెంచలకోన ఆలయ కమిటీ మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తానంకి నానాజీకి మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. నాపై నమ్మకంతో నా వెంట నడిచిన కార్యకర్తలకు, అభిమానులకు, గ్రామ ప్రజలకు నేను ఎల్లప్పుడూ ఋణపడి ఉంటాను అని అన్నారు. ఇకనుండి ప్రజలకు సేవ చేయడంలో నాపై మరింత బాధ్యత పెరిగిందని, ప్రజలకు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలును అందించడంతో పాటు మునుపటి లాగా గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెన్నూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని , పలు కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలను లను ఏర్పాటు చేశామని, మిగిలిన కాలనీలలో కూడా పెండింగ్ పనులను త్వరలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సహకారంతో పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు 24 సొసైటీ అధ్యక్షులు అల్లూరు కరుణాకర్ రెడ్డి, చెన్నూరు చేనేత సొసైటీ అధ్యక్షులు కటికాల శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు పదాల వెంకటరత్నయ్య, ఏఎంసీ డైరెక్టర్ మల్లి శ్యామల, టిడిపి నాయకులు అల్లం కృష్ణయ్య, స్రవంతి, గోవిందు రాజేంద్ర, హరీష్, ధారా బాబు, శంకర్, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్, గిరిజన సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ విఆర్ఎమ్ ప్రభుత్వ బాలికల కళాశాలలో ఉన్నత మార్కులు సాధించిన బాలికలకు డివిఓ చేతుల మీదుగా నగదు బహుమతులు

### కార్పొరేట్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు - జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు




ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని వైయస్ వి ఆర్ ఎం ప్రభుత్వ బాలికల కళాశాలలో జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిలకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సన్మాన సభ కార్యక్రమా న్నిగురువారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు కష్టపడి మంచి మార్కులు సాధించారని ఈ సందర్భంగా విద్యార్థులకు, అలాగే అధిక మార్కులు రావడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన అభినందించారు అలాగే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణత శాతం పెంచడం చాలా అభినందనీయమన్నారు. విద్యార్థులకు చేతిరాత బాగుంటే పరీక్షలలో మంచి మార్కులు సాధించడా నికి దోహదపడుతుందని , తద్వారా భవిష్యత్తు కూడా ఉన్నతంగా ఉంటుందన్నారు . అనంతరం జిల్లాస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు హలీమా సాదియా జోష్న శైలజ చైతన్య సునీత రెడ్డి, కుందనలకు ఒక్కొక్కరికి 10,000 రూపాయలు, తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన తన్విత, ఆర్సియా, రజితలకు ఒక్కొక్కడికి 5000 రూపాయల చొప్పున ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తన తల్లి జ్ఞాపకార్థం అందించిన నగదు మొత్తాన్ని డివిఓ వెంకటేశ్వర్ల చేతులమీదుగా విద్యార్థినులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనిత, నాగేంద్రమ్మ, సుధాకర్ రెడ్డి, త్రివేణి ,రామచంద్రారెడ్డి ,బాల దస్తగిరి,రామసుబ్బయ్య ,రామయ్య ,సత్యవతి ,లక్ష్మి , జయశ్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాభూమి,పులివెందుల



అంగన్వాడీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి గురువారం ఆర్డిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో చిన్నయ్య, సిడిపిఓ శ్రీలత, డిప్యూటీ డిఎంహెచ్వో ఖాజా మొహిద్దీన్ లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలో 11 మంది వర్కర్స్, 1 అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు సంబంధించి 18 మంది దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. పులివెందుల 2, ఇప్పట్ల 1 సింహాద్రిపురం 1, హిమకుంట్ల 1 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం.

# రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

ప్రజా భూమి తొండూరు,:



వేసవి సెలవులను ఆనందంగా గడపాలని ఉత్సాహంగా ఇంటికి బయలుదేరిన ఓ బాలుడి జీవితం ఒక్క క్షణంలోనే చిద్రమైంది. తొండూరు సర్కిల్ వద్ద గురువారం చోటుచేసుకున్న ఈ రోడ్డు ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వేంపల్లికి చెందిన గంగాదేవి కుమారుడు గురు ప్రణీత్ కుమార్ (13) తొండూరు ఉన్నత పాఠశాలలో చదువుతున్నాడు. సెలవులు ప్రారంభమవడంతో ఇంటికి వెళ్లేందుకు ఉదయం తన అన్న గురు యోగేంద్ర, స్నేహితుడు లోహిత్‌తో కలిసి ఆటోలో ప్రయాణం ప్రారంభించాడు. మధ్యలో దాహం వేయడంతో ఆటోను ఆపించి సమీప దుకాణంలో నీళ్ల బాటిల్ తీసుకున్నాడు. అనంతరం తిరిగి ఆటో ఎక్కేందుకు రోడ్డు దాటుతుండగా లారీ కింద పడ్డాడు . ఈ ప్రమాదంలో ప్రణీత్ తీవ్రంగా గాయపడి రెండు కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. అక్కడున్న వారు వెంటనే పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం మరో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ప్రణీత్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎప్పుడూ చురుకుగా ఉండే ప్రణీత్ ఆకస్మిక మరణం గ్రామాన్ని శోకసంద్రంలో ముంచేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దుర్ఘటన మరోసారి రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తోంది.

# ప్రజా సమస్యపై తక్షణ స్పందన

### ఇప్పట్ల ఎస్సీ కాలనీలో నీటి కష్టాలు తీర్చిన బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



లింగాల మండలం లోని ఇప్పట్ల గ్రామం ఎస్సీ కాలనీ వాసుల తాగునీటి కష్టాలకు తక్షణ పరిష్కా రం లభించింది. గత కొంతకాలంగా తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల విన్నపంపై వెంటనే స్పందించిన బీటెక్ రవి , యుద్ధ ప్రాతిపదికన అక్క డ కొత్త బోరు వేయించి నీటి సౌకర్యాన్ని కల్పించా రు. తమ సమస్యను అడిగిన వెంటనే పరిష్కరించి అండగా నిలిచినందుకు ఎస్సీ కాలనీ వాసులు బీటెక్ రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భగీరథ జయంతి వేడుకల్లో సగర హక్కుల గళం

### సగర కులస్తులకు న్యాయం ఎప్పుడు?

### రాజకీయ ప్రాధాన్యత కోరిన జనార్ధన్

ప్రజా భూమి తొండూరు :

తొండూరు మండలం బూచుపల్లి గ్రామంలోని బీసీ కాలనీ రామాలయంలో సగర కుల గురువు శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ, సగర (ఉప్పర) కులస్తులకు రాష్ట్రంలో తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని సగర యువసేన రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు జనార్ధన్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో సుమారు 15 లక్షలకుపైగా సగర కులస్తులు ఉన్నప్పటికీ రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 2014 లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సగర కులస్తులకు అనేక హామీలు ఇచ్చారని, అయితే అవి అమలు కాలేదని విమర్శించారు. బీసీ-డీ నుంచి బీసీ-ఏగా వర్గీకరణ, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి వంటి హామీలు ఇచ్చి అమలు చేయలేదన్నారు. అలాగే 2024 ఎన్నికల సమయంలో కూడా కూటమి పేరుతో సగర కులస్తులను మభ్యపెట్టారని, ఎమ్మెల్సీ పదవులు ఇస్తామని చెప్పి ఇప్పుడు విస్మరించారని పేర్కొన్నారు. భగీరథ మహర్షి స్ఫూర్తితో సగర హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, చెన్నకేశవులు, మహేష్, విష్ణువర్ధన్, మహిళలు సరోజ, పార్వతి, భవాని తదితరులు పాల్గొన్నారు.



# కూరపాటి శంకర్ రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రికను అందించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



తిరుపతి జిల్లా సత్యవేడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రయ్య తన కుమారునికి సంబంధించి మే మూడవ తేదీ రాత్రి జరగనున్న వివాహ మహోత్సవానికి నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రికను అందించారు. గురువారం తిరుపతిలో సత్యవేడు టిడిపి నాయకులు మురళి( చికెన్ చిన్న) తో కలిసి కూరపాటి శంకర్ రెడ్డిని కలిశారు. ఈ నేపథ్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామచంద్రయ్య కూరపాటి శంకర్ రెడ్డికి సాలువా కప్పి గజమాలతో సత్కరించి వివాహ ఆహ్వాన పత్రికను అందించడంతోపాటు తన కుమారుడి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.

# ఆలయ ధర్మకర్త ల నియామక దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాభూమి,పులివెందుల

దేవాదాయ శాఖ పరిధిలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయ ధర్మకర్తల నియామకాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని ఈవో రమణ ఒక ప్రకటన లో తెలియజేశారు. శ్రీ రంగనాథ స్వామి,మిట్ట మల్లేశ్వర స్వామి దేవాలయాలకు సంబంధించి ధర్మకర్తల నియామకానికి దరఖాస్తు చేయాలనుకు న్నవారు 20 రోజుల లోపు దరఖాస్తు చేసుకోవచ్చు న్నారు. దరఖాస్తులను దేవాదాయ శాఖ అధికారు లు పరిశీలించి నియామకాలు జారీ చేస్తారన్నారు. మరిన్ని వివరాలకు ఈవో కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు

# ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై అవగాహన కార్యక్రమం

### గ్రామ పంచయతీ కార్యదర్శి నాగమణి

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య



లక్కిరెడ్డిపల్లి మండలంలోని బ్రాహ్మణ ఎర్రగుడి పంచాయతీ కార్యదర్శి నాగమణి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ చెత్త సేకరణ, పింఛను పంపిణీ, స్వర్ణ గ్రామ సిబ్బంది పనితీరుకు సంబంధించి వచ్చే ఐ వి ఆర్ ఎస్ ఫోన్ కాల్స్‌కు ఎలా స్పందించాలనే విషయంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నుండి వచ్చే కాల్స్ గురించి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు; ఈ కాల్స్ బ్యాంక్ ఖాతా నంబర్లు, పిన్ నంబర్లు లేదా ఓటీపీలను అడగవు. ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలపై ప్రజాభిప్రాయాన్ని సేకరించి, దాని ఆధారంగా మరింత మెరుగైన సేవలు అందించడానికి అభిప్రాయాలు మాత్రమే తీసుకోవడానికి ఈ ఫోన్ కాల్స్ స్పష్టం చేశారు. ప్రతిరోజూ ఉదయం గ్రామాల్లో చెత్త సేకరణ సమయంలో గ్రీన్ అంబాసిడర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి అవగాహన నిర్వహిస్తున్నారు. స్వచ్ఛ రథం వచ్చినప్పుడు ఇనుము, ప్లాస్టిక్, కార్డ్‌బోర్డ్ వంటి స్వచ్ఛ రథానికి ఇచ్చి సరుకులు తీసుకోవాలని అన్నారు

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అవసరం

### - నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టె నారాయణ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సంస్కారం ఎంతో అవసరమని నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టె నారాయణ రెడ్డి తెలిపారు. వేంపల్లిలోని నారాయణ జూనియర్ కళాశాల మరియు నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం కాన్వకేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి వెంకట రామిరెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ విద్యా సంపద అన్ని సంపదలలో ప్రధానమని, విద్యార్థి దశను సద్వినియోగం చేసుకుంటే జీవితంలో రాణించవచ్చని తెలిపారు. అనంతరం కొట్టె నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నాణ్యమైన విద్యతో పాటు విలువల బోధన అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక బాధ్యతలను కూడా అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పుస్తక మరియు కాపీరైట్ దినోత్సవం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక మరియు కాపీరైట్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు శాఖ అధ్యాపకురాలు డా. నాగలక్ష్మీ దేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తకాలు మనిషి విజ్ఞానాన్ని పెంపొందించడంలో, సమాజాన్ని అర్థం చేసుకోవడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. యునెస్కో సూచన మేరకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 23న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రముఖ సాహితీవేత్త విలియం షేక్స్పియర్ జయంతి సందర్భంగా గురువారం జరుపుకోవడం విశేషమని పేర్కొన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె. సతీష్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించగా, గ్రంథాలయ అధిపతి డాక్టర్ పి. మాధవరావు ప్రతిరోజూ పుస్తక పఠనానికి సమయం కేటాయించాలని అన్నారు. అలాగే డా. బాలకొండ గంగాధర్ కాపీరైట్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అరవింద్, డా.మల్లేశ్వరమ్మ, కిరణ్మయి, రేష్మతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో వడగాలులపై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని నగరిగుట్ట లోని ఆది ఆంధ్ర క్రిస్టియన్ కాలనీలో గల ఎంపీపీ పాఠశాలలో వడగాలులు- తీసుకోవలసిన జాగ్రత్తలు పై శానిటేషన్ సెక్రటరీలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీ గౌస్ మాట్లాడు తూ పిల్లలు నీడలో మాత్రమే ఆడుకోవాలి అని, వదులుగా ఉండే దుస్తులను ధరించాలని, అత్యవసరమైతే తప్ప ఎండలో బయటికి వెళ్ళకూడదనీ,వెళ్లేటప్పుడు గొడుగు , టోపీ వంటివి తప్పనిసరిగా తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం పాఠశాల హెడ్మాస్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు ఈ ఎండాకాలంలో మంచి నీరు ఎక్కువుగా తాగాలి అనీ మజ్జిగ, దోసకాయ, పుచ్చకాయ వంటి పదార్థాలలో తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం డేవిడ్ శ్యాంబాబు మాట్లాడుతూ ఎండలో తిరగడం వలన ఒంటిలో ఉన్న నీరు బయటకు ఎక్కువ పోయి డి హైడ్రేషన్ తో కండ్లు తిరిగే అవకాశం ఉంటుందని ఎక్కువ తలనొప్పి, కళ్ళు తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లు సురేఖ, లక్ష్మీ నరసమ్మ,కమలాదేవి,రాజమ్మ శానిటేషన్ సెక్రటరీలు నరసింహారెడ్డి, డేవిడ్, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



# దప్పిక దాహంతో అల్లాడిపోతున్న కాలనీ ప్రజానీకం

**మాకు త్రాగునీటిని అందించండి మహాప్రభు అంటున్న కాలనీవాసులు.. వేసవికాలం వస్తే నీటికి కటకట**

ప్రజాభూమి నందిగామ :

నందిగామ పట్టణం డివిఆర్ కాలనీ 17,18 వార్డు ల లో త్రాగునీటి పంపులను వదిలి 20 రోజులకు పైగా అవుతున్న పట్టించుకోని అధికారులు.. పాలకులు మారిన తాగునీటి కొరత తీరని లోటుగా మిగిలిపోతుంది..? వేసవి కాలంలో త్రాగునీటి కొరత ఎక్కడా కూడా రాకుండా ఉండాలని ప్రభుత్వం హుకుం జారీ చేసినప్పటికీ పట్టించుకోని మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది... త్రాగునీటి కుళాయి బిల్లులు నోటీసులు జారీ చేసి మరి వసూలు చేస్తున్న వైనం... త్రాగునీటి కుళాయి బిల్లు కట్టని పక్షంలో ప్రభుత్వ నుండి సంక్షేమ పథకాలు ఏవి కూడా మీకు వర్తించవు అని సచివాలయం సిబ్బంది బెదిరింపులు గురిచేసి మరి ముక్కు పిండి బిల్లు లను కట్టిస్తున్న వైనం. బిల్లులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ త్రాగునీటి ని అందించడంలో ఎందుకు లేదు అని ప్రశ్నిస్తున్న నందిగామ పట్టణ ప్రజానీకం... ఇదేమిటని అధికారులను, నాయకులను అడగక ప్రతిరోజు మేము ట్యాంకర్లను పంపిస్తున్నాము



అని చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నారు. మా కాలనీకి ఇంతవరకు ఒక్క ట్యాంకర్ వచ్చిన పాపం లేదు అంటున్నా కాలనీవాసులు... కానీ రిజిస్టార్ లో మాత్రం కాలనీకి వాటర్ ట్యాంకులు వెళ్లినట్టు నమోదు చేస్తున్న వైనం...ట్యాంకర్లు డబ్బులు ఇచ్చే వాళ్ళకి పంపిస్తున్నారు. పేరు కాలనీకి...వ్యాపారం ట్యాంకర్ల కాంట్రాక్ట్ వాళ్లకి... ఇంత జరుగుతున్నా చోద్యం చూస్తున్న మున్సిపల్ శాఖ అధికారులు సిబ్బంది.. ఇప్పటికైనా అధికారులు స్పందించి నందిగామ పట్టణ 20 వార్డు ప్రజలకు రోజు విడిచి రోజు త్రాగునీటి అందించి త్రాగునీటి కొరత లేకుండా చూడాలని కోరుకుంటున్నారు.

# నందిగామలో వడదెబ్బ నివారణకు హోమియో మందుల పంపిణీ..

**గాంధీ సెంటర్‌లో సేవా శిబిరాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



ప్రజా భూమి నందిగామ :

నందిగామ పట్టణం గాంధీ సెంటర్‌లో గురువారం నాడు భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వ ర్యంలో వడదెబ్బ నివారణ కోసం ఏర్పాటు చేసిన ఉచిత హోమియో మందుల పంపిణీ శిబి రాన్ని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య కూటమి నేతలతో కలిసి ప్రజలకు స్వయంగా హోమియో మందులను పంపిణీ చేశారు. పెరు గుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్ర మాలు అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు.సేవా సంస్థలు వేసవి కాలంలో ప్రజల ఆరోగ్య భద్రత కోసం ముందుకు రావడం అభినందనీయమని, ప్రభుత్వం కూడా వడదెబ్బ నివారణ చర్యల ను మరింత బలోపేతం చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని హోమియో మందులను పొందారు. కార్యక్రమంలో కూటమి నేతలు,సత్య సాయి సేవా సమితి సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలపై జరిగే నేరాలు, మోసాల నియంత్రణలో అప్రమత్తత ,అవగాహన తో వ్యవహరించాలి



**డిసిపి లక్ష్మీనారాయణ తో సహా వక్తల పిలుపు**

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

మహిళలపై జరుగుతున్న నేరాల నియంత్రణలో అప్రమత్తత ,అవగాహనతో వ్యవహరించాలని, అలానే పిల్లల ప్రవర్తన సెల్ ఫోన్ వినియోగం వారి స్నేహాల పై తల్లిదండ్రులు దృష్టి సారించాలని విజయవాడ రూరల్ డిసిపి లక్ష్మీనారాయణ తో సహా వక్తలు పిలుపునిచ్చారు. గురువారం పట్టణం లోని మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాల్లో మహిళలపై జరుగుతున్న నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన సదస్సులో విజయవాడ రూరల్ డిసిపి , లక్ష్మీనారాయణ, ముఖ్యఅతిథిగా హాజరైన ఈ సభలో నందిగామ ఏసిపి చలసాని శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విజయవాడ రూరల్ డిసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమాజం సక్రమంగా నడవాలి అంటే మహిళ పాత్ర కీలకం అన్నా రు. మహిళల పట్ల జరుగుతున్న మోసాలు నేరాల పట్ల మహిళలు అప్రమత్తగా వ్యవహరించాలని అన్నారు. అవసరానికి మించి,మితిమీరిన సెల్ ఫోన్ వినియోగంతో సమాజంలో మేలు కంటే చెడు ఎక్కువ జరుగుతోందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆడ పిల్లలైన ,మగ పిల్లలైనా వారి ప్రవర్తన పట్ల, సెల్ఫోన్ వినియోగం పట్ల తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. మహిళల పట్ల జరిగే అఘా యిత్యాలు నేరాల నియంత్రణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నందిగామ ఏసిపి చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లల ప్రవర్తన స్నేహాలు సెల్ ఫోన్ వినియోగంపై కుటుంబ సభ్యులు దృష్టి సారించాలన్నారు. ఆడపిల్లలైన మగ పిల్లలైనా సెల్ఫోన్ వినియోగం తగ్గించి భవిష్యత్తుకు ఉపయోగపడే విద్య, పుస్తక పఠనంపై దృష్టి సారించాలని సూచించారు. పిల్లలు చదువు పట్ల కంటే ఇతర అంశాల పట్ల దృష్టి సారించడంతో విపరీత పరిణామాలు సమాజంలో ఎదుర్కోవ లసి వస్తోందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ప్రోత్సహించే రీతిలో ప్రవర్తించాలని వారితో ఆత్మీయతతో ప్రవర్తించాలని వారికి లక్ష్యాన్ని నిర్దేశించేలా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక చట్టాలను చర్యలను చేపడుతోందని వివరించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ పిల్లలతో పెద్దలు ఆత్మీయతతో మాట్లాడాలని, పిల్లలతో మనం ఆత్మీయత తో మాట్లాడకపోతే వారు వేరే వారితో ఆత్మీయత కోరుకుంటారని దీని పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ మాట్లాడుతూ సెల్ ఫోన్ వినియోగంపై నియంత్రణ లేకపోవడంతో మన మనసుల నియంత్రణ కోల్పోతున్నామని అన్నారు .తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తతో వ్యవహరించాలని పిల్లలకి సమస్యలు ఎదురైతే ధైర్యంగా వ్యవహరించేలా వారిని తీర్చిదిద్దాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలు మోసాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తతో వ్యవహరించాలని అన్నారు. మహిళల రక్షణ పిల్లల ప్రవర్తన పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సెల్ ఫోను తో అనేక అనర్ధాలు ఎదురవుతున్నాయని అన్నారు. పిల్లల సెల్ఫోన్ వినియోగం పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యక్రమాలు పట్ల పోలీసులకు తగిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ సమావేశంలో సిడిపిఓ సత్యవతి, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ హరీష్, మున్సిపల్ కమిషనర్ తులసి వెంకట కృష్ణారావు, పట్టణ ఎస్సై జి రాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు. సభలో మున్సిపల్ కౌన్సిలర్లు, అంగన్వాడి తదితర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# వైసీపీ 'హత్యా రాజకీయాల'పై టీడీపీ ధ్వజం

**దస్తగిరి హత్య కేసులో నిజాలు బయటకు రావాలి: కొనకళ్ల నారా యణరావు**

**నిందితులను కఠినంగా శిక్షించే వరకు పోరాటం ఆగదు: వీరంకి గురుమూర్తి**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ, వైసీపీ నాయకులు తమ ఫ్యాక్షనిజం ధోరణిని, హత్యా రాజకీయాలను వీడకపోవడం దురదృష్టకరమని ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్, టీడీపీ జాతీయ కోశాధికారి కొనకళ్ల నారాయణరావు విమర్శించారు. మచిలీపట్నంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.

రాజకీయ ప్రయోజనం కోసం ప్రాణాలు తీస్తారా?

ఈ సందర్భంగా కొనకళ్ల మాట్లాడుతూ.. దస్తగిరి హత్య కేసులో వైసీపీ నాయకుల తీరు పలు అనుమానాలకు తావిస్తోందని మండిపడ్డారు. బాధితులకు న్యాయం జరగాల్సిన సమయంలో, ఈ ఘటనను రాజకీయంగా వాడుకోవాలని చూడటం హీనమైన చర్య అని ధ్వజమెత్తారు. "గత ఐదేళ్లుగా అలవాటు పడిన బెదిరింపు రాజకీయాలను ఇప్పటికీ కొనసాగించాలని చూడటం వారి మూర్ఖత్వమే. తప్పు చేసిన వారు చట్టం నుండి తప్పించుకోలేరు," అని ఆయన స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యంలో హింసకు చోటు లేదు: వీరంకి

టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.. దస్తగిరి హత్య కేవలం ఒక వ్యక్తి మరణం కాదని, వైసీపీ కక్షసాధింపు రాజకీయాలకు పరాకాష్ట అని పేర్కొన్నారు. వాస్తవాలను మరుగున పర్చి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇలాంటి సంస్కృతిని ప్రజలు ఎన్నటికీ క్షమించరని హెచ్చరించారు.

సమగ్ర విచారణకు డిమాండ్:

జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ.. ఈ కేసుపై లోతైన విచారణ జరిపి, అసలు సూత్రధారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర శాంతిభద్రతలకు విఘాతం కలిగించే శక్తులను ఇనుప పాదంతో అణచివేయాల్సిన అవసరం ఉందన్నారు.

అపర భగీరథ మహర్షికి నివాళులు:అనంతరం అపర భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సమాజ సేవలో మహర్షి చూపిన బాట అందరికీ ఆదర్శప్రాయమని వారు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, కోస్తా మురళి కృష్ణ, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, వసంత కుమారి, సగర సాధికార కమిటీ ప్రెసిడెంట్ జంపన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్ల భాస్కరరావు పార్థివదేహానికి నివాళులర్పించిన మంత్రి కందుల దుర్గేష్

**మంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చిన మంత్రి దుర్గేష్.. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి దుర్గేష్**

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో మాజీ సీఎం భాస్కరరావు సేవలు చిరస్మరణీయం: కందుల దుర్గేష్**



హైదరాబాద్/ అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నాదెండ్ల భాస్కరరావు అంత్యక్రియల సందర్భంగా రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఆయనకు ఘన నివాళులర్పించారు. గురువారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న మంత్రి నాదెండ్ల మనోహర్ నివాసానికి చేరుకున్న మంత్రి దుర్గేష్ మాజీ సీఎం భాస్కరరావు పార్థివదేహంపై పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం తండ్రిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ఈ క్లిష్ట సమయంలో భగవంతుడు వారికి ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.. అనంతరం అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాప్రతినిధిగా, ముఖ్యమంత్రిగా నాదెండ్ల భాస్కరరావు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఈ తీవ్ర విషాదం నుండి వారి కుటుంబ సభ్యులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# స్వచ్ఛ బందరును నిర్మిద్దాం.... గిరిజన సంక్షేమ శాఖ అధికారి ధూర్జటి

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ దృష్టి సారిస్తే ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని జిల్లా గిరిజన సం క్షేమ శాఖ అధికారి ముదిగొండ పణి ధూర్జటి అన్నారు. స్వచ్ఛ బందరు కార్యక్రమంలో భాగంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 29వ డివిజన్లో అంకన వారి వీధిలో బ్లాక్ స్పార్ట్ లోని చెత్తను తొలగించి వైట్ స్పాట్ గా చేయడం జరిగింది .మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షుడు బొమ్మిడి స్వామి. జిల్లా కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ సభ్యుడు వి సుందర రాంల ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ధూర్జటి తోపాటు టిడిపి నాయకులు నారాయణ ,తలారి సోమశేఖర్ పాల్గొన్నారు మచిలీపట్నం మెయిన్ రోడ్ లో జవారు పేటలో రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పారిశుధ్య కార్మికులకు సుందర రాం గ్లౌజులు ,వాటర్ బాటిల్స్ ,టోపీలు అందజేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పణి ధూర్జటి మాట్లాడుతూ, స్వచ్ఛ బందరు రూపొందించుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు .తమ ఇళ్లలోనిచెత్తను రోడ్లపై వేయకుండా పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు .డ్రైన్లలో చెత్త వేయడం వల్ల మురికి నీరు సరిగా పారదని దీనివల్ల దోమలు పెరుగుతాయన్నారు .జిల్లా కలెక్టర్ బాలాజీ పిలుపుమేరకు మచిలీపట్నం స్వచ్ఛబందరు గా రూపొందించేందుకు అందరూ సహకరించాలనికోరారు.



# మర్రిపాలెంలో ఘనంగా నూతన విగ్రహాల ప్రతిష్ట

**ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు**



అవనిగడ్డ / నాగాయలంక ప్రజా భూమి ప్రతినిధి

నాగాయలంక మండలం మర్రిపాలెంలో నూతన ఆలయంలో గురువారం దేవతామూర్తుల ప్రతిష్ఠా మహోత్సవం జరిగింది. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజ య లక్ష్మి దంపతులు విచ్చేసి నూతన శ్రీ రాధాకృష్ణ, శ్రీ అభయ ఆంజనేయ దేవాలయాల పునఃప్రతిష్ట, శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ ప్రతిష్టలో భాగస్వాములయ్యారు. గుండేపూడి నాగరాజు శేఖర శర్మ బ్రహ్మత్వంలో నూతన శ్రీ రాధాకృష్ణ, శ్రీ అభయ ఆంజనేయ స్వామి, శ్రీ వరసిద్ధి వినాయక స్వామి విగ్రహాలు, ఆలయ ధ్వజస్థంభ, గోపుర కలశ స్థిరయంత్ర ప్రతిష్ఠా మహోత్సవం జరిపించారు. ఎమ్మెల్యే దంప తులు విచ్చేసి ప్రతిష్ఠా మహోత్సవాల్లో పాల్గొన్నారు. కమిటీ పెద్దలు వారిని సత్కరించారు.



# నూతన ఆవిష్కరణలు గమనిస్తూ కోర్సులు ఎంచుకోవాలి

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ సభలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**



అవనిగడ్డ / అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి

నూతన ఆవిష్కరణలను ఎప్పటికప్పుడు గమనిస్తూ విద్యార్థులు తదుపరి కోర్సు లు ఎంచుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికో త్సవం జరిగింది. ముఖ్య అతిథి ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థల్లో కంటే ప్రభుత్వ కళాశాలల్లోనే ఉత్తమ వ్యక్తిత్వం అలవడటంతో పాటు, లోకజ్ఞానం అబ్బి తారతమ్యాలు తెలుస్తాయన్నారు. ప్రైవేట్ విద్యతోనే ఎదుగుతామనేది పూర్తిగా అపోహ అన్నారు. దేశంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కళాశాలల్లో చదువుకున్న వారేనన్నారు. ప్రయివేట్ విద్యాసంస్థల్లో భట్టి విధానం కంటే, ప్రభుత్వ విద్యాసంస్థల్లో సర్వాంగీన అభివృద్ధి సాధ్యం అన్నారు. ఆధునిక ప్రపంచంలో మార్పులకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలను ఎప్పటికప్పుడు గమనిస్తూ విద్యా ర్థులు తదుపరి కోర్సులు ఎ ంచుకోవాల న్నారు. విద్యకు తోడు వినయం, సత్ప్రవర్తన, వినయ విధేయతలు, మానవత్వం అలవర్చుకోవాలన్నారు. దేశం గురించి ఆలోచించే చైతన్యం యువతలో జాగృతం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు పాఠాలతో పాటు, గ్రంధాలయాల్లోని పుస్తకాలు, విజ్ఞాన గ్రంధాలు అధ్యయనం చేస్తే మేధస్సు వికసిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన చేతి వ్రాత పత్రికలను ఆవిష్కరించారు. ప్రతిభావంతులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డీ.ఉమారాణి, వైస్ ప్రిన్సిపాల్ జీ.నాగార్జున, విశ్రాంత ప్రిన్సిపాల్స్ ఎస్.జగన్మోహన రావు, సనకా నాగ మునేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు కూనపరెడ్డి చంద్రశేఖర్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ ఆర్.అంకారావు, అధ్యాపకులు డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ వీరకుమారి, పీబీ సంధ్యశ్రీ, వై.ఎన్.సీ.హెచ్. రవిబాబు, భాగ్యవేణి, స్వర్ణజ్యోతి, గీతాదేవి, సమత, కే.విశ్వేశ్వరరావు, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్‌సీపీ అంటేనే హంతకుల ఉత్పత్తి కేంద్రం




**టీడీపీ నేత,దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు**

అవనిగడ్డ / అవనిగడ్డ ప్రజ భూమి ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ సమాజం కోసం మంచి చేసే నాయకులను తయారు చేసే ఫ్యాక్టరీ అయితే, వైఎస్ఆర్‌సీపీ హంతకులను తయారు చేసే ఫ్యాక్టరీ అని టీడీపీ నేత,దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో హత్యలు చేయడం, సాక్షులను బెదిరించడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు నిత్యం శవ రాజకీయాలు చేస్తున్నారని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని కొల్లూరి ధ్వజమెత్తారు.

దళితుడైన సుబ్రహ్మణ్యాన్ని అత్యంత కిరాతకంగా హత్య చేసిన అనంతబాబును జగన్ వెనుకేసుకురావడం ఆయన సైకోతనానికి పరాకాష్ట అని విమర్శించారు.జగన్ అరాచక పాలన వల్ల బలహీన వర్గాలు, ముఖ్యంగా బీసీలు, దళితులే ఎక్కువగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.సుబ్రహ్మణ్యం హత్య కేసు నిందితులను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోదని, బాధితులకు న్యాయం చేస్తుందని స్పష్టం చేశారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో పూర్తి అప్రమత్తతతో ఉందని, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష తప్పదని చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండలి రామమోహనరావు,క్లస్టర్ ఇంచార్జ్ బండే రాఘవ,పార్టీ నాయకులు ఘంటసాల రాజమోహనరావు,దాసినేని శ్రీనివాసరావు,షేక్ బాబావలి,నాగిడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

# రక్షణ కల్పించాలని పోలీసులను ఆశ్రయించిన తండ్రి కూతురు

**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణానికి చెందిన తండ్రి కూతురు వారి ప్రాణాలకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆశ్రయించారు. వివరాలలోకి వెళితే అమలాపురం పట్టణానికి చెందిన సత్తి అలేఖ్య ఆమే తండ్రి సత్తి శ్రీరామ వరప్రసాద్ వారి ప్రాణాలకు రక్షణ కల్పించవలసిందిగా స్థానికి సబ్ ఇన్స్పెక్టర్‌కు వినతిపత్రం అంద జేసారు. నల్లా వారి వీధిలో నివశిస్తు తల్లిదండ్రులతో అమ్మమ్మతాతయ్యతో కోర్టు ఆర్డర్ తో ఒరిజనల్ సూట్ నెంబర్ 126/ 2008 వేయబడిన సివిల్ సూట్ కి ఇవ్వబడిన కోర్టు ఆర్డర్ ప్రకారం మంగళవారం ఉదయం 11 గంటలకు అమలాపురం గండు వీధిలో ఉన్న ఆస్థి



స్వాధీనం చేసుకు నేందుకు కోర్టు ఆమీనా పోలీసులతో కలసి కోర్టు ఆర్డర్ అమలు కొరకు వెళ్లగా వారిని చూసి వారి ప్రత్యర్థులు ఒక రైన దాసిరెడ్డి ముత్యాలు దొరబాబు సన్నాప్ వీర రాఘవులు కోర్టు ఆర్డర్ ఉన్న ఇంటికి తాళం వేసి ఎదురుగా ఉన్న ఇంటి డాబా పైకి వెళ్లి వీడియోలు పొటోలు తీసి వారిని అసభ్య పదజాలంతో దూషించా రని పిర్యాదులో పేర్కొన్నారు.దాంతో అధికారులు కోర్టు ఆర్డర్ ఉన్న ఇల్లు తాళం వేసి వున్నదని రాసుకుని వెళ్లి పోయారు.అనంతరం తల్లి దండ్రులను ఇంటికి తీసుకు వెళుతుండగా మద్యాహ్నం12 గంట లకు కాపు కళ్యాణ మండపం వద్ద దాసిరెడ్డి ముత్యాలు దొరబాబు మా మీద దూషణలు చేయడమే కాక మాఅంతుచూస్తామని బెదిరించినట్టు వివరించారు. అక్కడ నిలబడివుండగా వారి మీదకు బుల్లెట్ బండితో ఢీ కొట్టె ప్రయత్నం చేసాడని వివరించారు. అనంతరం దాడి చేసే ప్రయత్నం చేసనట్టు ప్రాణాలు గుప్పెట్లొ పెట్టుకుని తప్పించుకోవడం జరిగింది.ఈ దాసిరెడ్డి ముత్యాల దొరబాబు గతంలో పిగన్నవరం పోలీసు స్టేశన్ పరిధిలో రౌడీ షీటర్ గా వున్నారు. ఇతనికి క్రిమినల్ నేరచరిత్ర గలదు.సదరు దొరబాబు స్వగ్రామ మైన పప్పులవారి పాలెంలోను నేరచరిత్ర కలిగివున్నాడని వివరించారు. కొత్తపేటపోలీసు స్టేషన్ లో ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 194/2016 గా 3-11-2016 తేదీన నమోద చేయబడి వుందని వివరించారు. పోలీసులు చర్యతీసు కుని వారికి వారి తల్లి దండ్రులుకు ప్రాణరక్షణ కల్పించాలని కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించి చట్టపరమైన చర్య తీసుకుని తన ప్రాణానికి రక్షణ కల్పించాలని అలేఖ్య వితిపత్రంలో కోరుతూ పోలీసులను ప్రాదేయ పడ్డారు.

అత్యంత ప్రతిష్టాత్మకంగా మూడు ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహణ ద్వారా

# తెలుగు భాషా వైభవాన్ని ప్రపంచానికి చాటిన చైతన్య రాజు సేవలు అపూర్వం

### శ్రీశ్రీ కళావేదిక సీఈవో" కళా రత్న" కత్తిమండ ప్రతాప్

**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

మూడు ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహణ ద్వారా తెలుగు భాషకు తెలుగు సాహిత్యానికి గుర్తింపు తెచ్చి తెలుగు భాషా చైతన్యాన్ని ప్రపంచానికి చాటిన తెలుగు భాషాభిమాని కిమ్స్ అధినేత, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్," చైతన్య సారస్వత పరిషత్" వ్యవస్థాపక చైర్మన్ కె..వి.వి సత్యనారాయణ రాజు చైతన్య రాజు సేవలు అపూర్వమని అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక సీఈవో "కళారత్న "కత్తి మండల ప్రతాప్ అన్నారు. బుధవారం రాత్రి అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ఆడిటోరి యంలో" చైతన్య సారస్వత పరిషత్తు" ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ కవి సమ్మేళ నంలో ప్రతాప్ ప్రసంగిం చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారిని ఒకే వేదిక మీదికి తీసుకు రావడానికి తెలుగు సంస్కృతి, తెలుగు భాషా పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న చైతన్యరాజు సేవలను ఆయన కొనియాడారు. చైతన్య సారస్వత పరిషత్తు కు తమ సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. కవులు సామాజిక చైతన్యం తో హృదయానికి హత్తు కునేలా కవిత్వం రాయాలని ఆయన అన్నారు.తెలుగు సాహిత్యానికి తెలుగు భాషకు మూడు తెలుగు ప్రపంచ మహాసభల ద్వారా తెలుగు భాష వైభవాన్ని



ప్రపంచానికి పరిచయం చేసిన చైతన్య రాజు అభినవ శ్రీకృష్ణదేవరాయలని శీశ్రీ కళావేదిక జాతీయ కార్యదర్శి డాక్టర్ టి పార్థసారథి అన్నారు కిమ్స్ వైస్ చైర్మన్ మోహన్ రాజు కవులకు స్వాగతం పలికారు. సభకు అధ్యక్షత వహించిన చైతన్య రాజు మాట్లాడుతూ తెలుగు భాష భావితరాలకు అందించే విధంగా చేయబోయే కార్య క్రమాలను వివరించారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో నల్లా నరసింహమూర్తి, మాకే బాలార్జున సత్యనారాయణ,బి వి.వి. సత్యనా రాయణ,డాక్టర్ టి. పార్థసారథి, డాక్టర్ తరపట్ల సత్యనారాయణ,డాక్టర్ బాలచందర్, సాధనాల కిరణ్ కుమార్,డాక్టర్ ఎం. వి .కె. భీమారావు, సబ్బెళ్ళ వెంకట మహాలక్ష్మి రెడ్డి, పినిపే సత్యనారాయణ, టి .సోమశేఖర్ శర్మ, కే . తేజస్వి కుమార్, వి. సావిత్రి ,జినుపే భీమారావు, ఏ .రాము, వై బుజ్జి, రాయుడు త్రినాధరావు,, జిల్లెల్ల రాజబాబు, నాగారపు సత్యనారాయణ, ఎం .కృష్ణ,కవిత గానం చేశారు. కవులందరినీ చైతన్య రాజు సన్మా నించారు. కార్యక్రమంలో ఎస్ .ఎస్. వి. నాయుడు పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైను లీకేజీకి తక్షణ మరమ్మత్తులు

జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి



**ప్రజాభూమి ప్రతినిధి–వేంపల్లె**

మండలంలోని వీరన్నగట్టుపల్లి పాపాగ్ని నది నుంచి ఇడుపులపాయ గ్రామానికి సరఫరా అవుతున్న తాగునీటి పైపులైను లీకేజీకి గురైంది. దీంతో తాగునీరు వృథాగా ప్రవహిస్తోంది. గత ఐదు రోజులుగా నీరు వృథా అవుతున్నప్పటికీ సంబంధిత పంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఇడుపులపాయ గ్రామ ప్రజలు జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వెంటనే తన సొంత నిధులతో మరమ్మత్తులు చేయించి సమస్యను పరిష్కరించారు. దీంతో ఇడుపులపాయ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**ప్రజా భూమి ప్రతినిధి–హిందూపురం టౌన్**

హిందూపురం పట్టణంలోని ఉషోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, హిందూపురం రూరల్ మండల పరిధిలోని పెద్ద గుడ్డంపల్లి వద్ద ఉన్న బాలాజీ పాఠశాలల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గురువారం బిట్ ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కే .శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులని, సమాజంలో విద్యతో పాటు ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులు, గురువుల పట్ల వినయల విధేయతలతో మెలగాలన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు బయటకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వెళ్లకూడదని తెలియజేశారు. అదే విధంగా ఈ వేసవి సెలవులలో కాలువలు ,వంకలు, చెరువుల దగ్గరకు పిల్లలను ఈత కొట్టడానికి పంపకూడదని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కే .కిరణ్మయిరెడ్డి, పాఠశాల ఏజీఎం రవీంద్రారెడ్డి, బిట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, ఉషోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపల్ శివరాం, ఏవో అరుణకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా కవులకు ఘన సన్మానం

**ప్రజాభూమి ప్రతినిధి–పోరుమామిళ్ల**

ప్రపంచ పుస్తకపు దినోత్సవం సందర్భంగా పోరుమామిళ్లలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మదర్ థెరీసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టాచ్యూ సమీపంలో గురువారం సాయంత్రం నిర్వహించిన ఈ కార్యక్రమం సాహిత్యాభిమానులను ఆకట్టుకుంది. కార్యక్రమానికి ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి సూచనలు మేరకు రిటైర్డ్ ఉపాధ్యాయుడు పాలకొలను రమణారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, ఉపాధ్యాయుడు తిరువీధి జయరాములు పాల్గొన్నారు.ప్రారంభంలో సరస్వతి దేవి విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం చైర్మన్ వాయిస్ ఓవర్ ద్వారా పుస్తకాల ప్రాముఖ్యత, జ్ఞాన విస్తరణలో వాటి




పాత్రను వివరించారు. వక్తలు పుస్తకాల విలువను, చదువుల ద్వారా వ్యక్తిత్వ వికాసాన్ని వివరించారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల ప్రాంతానికి చెందిన కవులు బొల్లు రామ్మోహన్, గురుమూర్తి, యంబడి ఈశ్వర్‌లను గుర్తించి ఘనంగా సన్మానించారు. వారికి ప్రశంస పత్రం, మెమెంటో, గౌరవ కండువా, మెడల్, బ్యాడ్జ్ అందజేశారు. కార్యక్రమంలో భాగంగా పుస్తక దానం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఫౌండేషన్ లైబ్రరీ అభివృద్ధి కోసం అతిథులు తమ ఇళ్ల నుంచి ఒకటి లేదా రెండు పుస్తకాలను అందజేశారు. "ఒక్క పుస్తకం ఒక జీవితం మార్చగలదు" అనే సందేశంతో ఈ కార్యక్రమం కొనసాగింది. అదేవిధంగా యువతకు ప్రేరణగా నిలిచే స్వామి వివేకానంద ఆలోచనలను పరిచయం చేస్తూ ఆయన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తులసి సురేష్‌తో పాటు ఫౌండేషన్ సభ్యులు, పట్టణ ప్రముఖులు, ఉపాధ్యాయులు, పుస్తక ప్రియులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాలో ట్రక్ షీట్‌లు రాక ఎక్కడ లారీలు అక్కడే.

**ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**

ధాన్యం లోడింగ్ చేసే హమాలీలు దొరకక రైతులు నాన్న ఇబ్బంది పడి ఏదో రకంగా లారీలు లోడ్ చేయించుకుంటుంటే ఒకపక్క ట్రక్ షీట్‌లు రాక నిలిచిపోతున్నా లారీలు. దానం రాశులు వద్ద హమాలీలు ఉదయం నుంచి సాయంత్రం వరకు గోని సంచుల్లో పట్టి కాటాలు వేసి సాయంత్రం లారీలు లోడ్ చేసే సమయానికి ( ఆర్ బి కే )ట్రక్ షీట్లు ఇచ్చే కంప్యూటర్ ఆపరేటర్లు 6 గంటలకే వెళ్లిపోతున్న పరిస్థితి నెలకొంది.ఒక ధాన్యం లోడు రవాణా చేయాలంటే రెండు రోజులు



సమయం పడుతుంది అంటున్నా లారీ ఓనర్లు ఆవేదన చెందుతున్నారు.ఒకపక్క లారీలు దొరకక రైతులు నానా ఇబ్బంది పడుతుంటే లోడ్ చేసిన లారీలు ఎక్కడ లారీలు అక్కడే నిలిచిపోతున్న పట్టించుకోని ప్రభుత్వ అధికారులు. ఒకపక్క లారీ ఓనర్లకు డబ్బులు చెల్లించలేదని ఆవేదన చెందితుంటే, మరోపక్క లోడైన లారీలకు ట్రక్ సీట్లు ఇవ్వకపోవడంతో నాన్న ఇబ్బందులు పడుతున్న లారీ ఓనర్లు. ఎండ తీవ్రత ఎక్కు వగా ఉండటంతో లారీ డ్రైవర్లకు తాగటానికి మంచినీరు భోజనం సకాలంలో అందకపోవ టంతో ఇబ్బంది పడుతున్న లారీ డ్రైవర్లు.జిల్లా అధికారులు స్పందించి లోడైన లారీలకు వెంటనే ట్రక్ షీట్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్న లారీ యాజమాన్యం

# కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్‌ను కలిసిన కొట్టె నారాయణ రెడ్డి

### నారాయణ జూనియర్ కళాశాల, ఇంగ్లీష్ మీడియం పాఠశాల సందర్శన

**ప్రజా భూమి ప్రతినిధి–వేంపల్లె**

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ను నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టె నారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం తలుపుల మండలంలో నారాయణ ఒలింపియాడ్ భూమి పూజ కార్యక్రమం ఆయన ప్రారంభించారు. అనంతరం కడపకు వెళున్న మార్గమధ్యములో వేంపల్లెలోని పాత గండి రోడ్డులో ఉన్న నారాయణ జూనియర్ కళాశాల మరియు ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ను నారాయణ విద్యా సంస్థల సిబ్బంది శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ నారాయణ విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని ప్రశంసించారు. నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షల్లో రాణించేలా విద్యార్థులను తీర్చి దిద్దడం అభినందనీయమని ఆయన పేర్కొ



న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఉత్తమ విద్యను అందిస్తూ సమాజ అభివృద్ధికి వేంపల్లె నారాయణ విద్యాసంస్థలు విశేషంగా దోహద పడుతున్నాయని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.

# ఘనంగా మహర్షి భగీరథ జయంతి వేడుకలు

### -పూలమాలలు వేసి నివాళులర్పించిన కూటమి నాయకులు

**ప్రజా భూమి ప్రతినిధి–హిందూపురం టౌన్**

పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర సగర వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ దాళవాటం మణిప్రియ ఆధ్వర్యంలో మహర్షి భగీరథుడు జయంతి వేడుకలు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆటోనగర్‌లో ఉన్న భగీరథ మహర్షి విగ్రహానికి కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పట్టుదలకు మారుపేరుగా నిలిచిన భగీరథ



మహర్షి ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. సగర సామాజిక వర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, శ్రీనివాస్ రావు, బాలాజీ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆకులు ఉమేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ల లక్ష్మీ నాగరాజు, జేవీఎస్ అనిల్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, లేపాక్షి మండల కన్వీనర్ అభిలాష్, హిందూపురం పట్టణ టిడిపి అధ్యక్షులు వెంకటేష్, టిడిపి, జనసేన కూటమి నాయకులు, ఉప్పర సగర సంఘం ప్రతినిధులు వెంకటనారాయణ, ఎల్ఐసి కదిరప్ప, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంచి పీఠం పరీక్షల్లో ఆగిరిపల్లి వేదశాస్త్ర పాఠశాల విద్యార్థుల విజయం



**ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి**

కంచి పీఠం నిర్వహించిన పరీక్షలకు ఆగిరిపల్లి శ్రీ శోభనాద్రి లక్ష్మీ నృసింహ స్వామి వేదశాస్త్ర పాఠశాల నుండి నలుగురు ఋగ్వేద విద్యార్థులు హాజరై, నలుగురూ ఋగ్వేదం మూలాంత భాగంలో ఉత్తీర్ణత సాధించారు. ఆకొండి కార్తీక్ శర్మ (అన్నవరం) ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించగా, కళ్లేపల్లి శ్రవణ్ కుమార్ (గుంతకల్లు), ఆకొండి వ్యాస మూర్తి (అన్నవరం) ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత పొందారు. శతపతి సాయిచరణ్ (విశాఖపట్నం) ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు. 21వ తేదీన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు జయపత్రాలు అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు తెలుసుకున్నారు. ఋగ్వేద బోధన అందించిన గురువు గొట్టిముక్కల సాయికిరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులు శిక్షణ పొందగా, పాఠశాల కార్యవర్గం గురువును అభినందించింది.

## పార్టీ బలోపేతం-అభివృద్ధి పనులపై సమీక్ష



**ప్రజా భూమి ప్రతినిధి–నూజివీడు**

రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడు క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి సమన్వయంతో అమలు చేయాలని సూచించారు. పట్టణంలో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. శానిటేషన్‌పై వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించి పరిస్థితిని మెరుగుపరచాలని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి సమయానికి చేరేలా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు.అనంతరం ప్రజా ప్రతినిధులతో సమావేశమై రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. వార్డుల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని పాత, కొత్త నాయకులు సమన్వయంతో పనిచేస్తే విజయం సాధ్యమని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా ప్రజలకు వివరించాలని, నూజివీడును అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెట్టి రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఏఐటీయూసీ 18వ రాష్ట్ర మహాసభలు

– చలో తిరుపతి గోడపత్రాల ఆవిష్కరణ



**ప్రజా భూమి ప్రతినిధి–వేంపల్లె**


ఏప్రిల్ 26 నుంచి 28 వరకు తిరుపతిలో జరగనున్న ఏఐటీయూసీ 18వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సి. బాదుల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బళ్లారపు రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక పట్టణంలో చలో తిరుపతి కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై మహాసభల్లో తీర్మానాలు చేసి భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో రూపొందించిన 4 లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులు, ఆటో, హమాలీలు, వీధి విక్రయదారులకు సమగ్ర సంక్షేమ చట్టాలు అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో గత 15 ఏళ్లుగా కనీస వేతనాలు సవరించలేదని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, స్కీమ్ వర్కర్లకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మల్లేశ్, బాబాపక్రుద్దీన్, వెంకటేశ్, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామసభ

అభివృద్ధికి ప్రజల అభిప్రాయాల స్వీకరణ

పంచాయతీ అభివృద్ధి అధికారి ఏ. నాగభూషణం రెడ్డి

**ప్రజా భూమి ప్రతినిధి–వేంపల్లె**



జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేంపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వ ర్యంలో గ్రామసభ నిర్వహించనున్నట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి తెలిపారు. ఈ గ్రామసభ నేడు శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక గ్రామ పంచా యతీ కార్యాలయంలో జరగనుందని ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన ముఖ్య అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యలపై ప్రజల సూచనలు, అభిప్రాయాలను స్వీకరించనున్నట్లు వెల్లడిం చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు. గ్రామానికి చెంది న అన్ని వర్గాల ప్రజలు హాజరై తమ సలహాలు ఇవ్వాలని కోరారు. అవసరమైన తీర్మానాలను గ్రామసభలోనే ఆమోదించనున్నట్లు నాగభూషణం రెడ్డి తెలిపారు.

## 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల.

**పుట్లూరు**

పుట్లూరు ఆదర్శ పాఠశాలలో 6 వ తరగతిలో ప్రవేశం కొరకు ఈ నెల 12 వ తేదిన నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 99 మంది దరఖాస్తు చేసుకోగా 92 మంది విద్యార్థులు హాజరయ్యారని కాగా నిన్నటి రోజున విడుదల చేసిన ఫలితాల్లో 58 మంది అర్హత సాధించారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు పరీక్షా ఫలితాల్లో ఖిజార్ అహ్మద్ 74 మార్కులు సాధించి టాపర్ గా నిలిచాడనీ ప్రిన్సిపల్ తెలిపారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన

### -హక్కుల వినియోగంపై సబ్ రిజిస్ట్రార్‌ల సూచనలు



**హిందూపురం టౌన్**

పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సబ్ రిజిస్ట్రార్‌లు రంగా రాజశేఖర్, శేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి పౌరుడు ప్రభుత్వ కార్యాలయాల నుంచి అవసరమైన సమాచారాన్ని పొందగలడని తెలిపారు. ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, బాధ్యత పెంచడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకుని, చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఆర్.టి.ఐ.దరఖాస్తు ఎలా చేయాలి, ఎంత కాలంలో సమాచారం లభిస్తుంది, ఎలాంటి అంశాలపై సమాచారం కోరవచ్చు వంటి విషయాలను వివరించారు. సమాచార హక్కు చట్టం ద్వారా అవినీతి నియంత్రణకు తోడ్పడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## మహర్షి భగీరథుని స్ఫూర్తితో జల సంరక్షణకు పెద్దపీట

### - కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ**

గంగను భూమ్మీదకు తెచ్చిన మహనీయులు మహర్షి భగీరథను స్మరించుకుంటూ సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ జల సంరక్షణలో కీలక భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.మహర్షి భగీరథ జయంతి సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి భగీరథుని చిత్రపటానికి పూల మాలలు వేసి మహనీయుని స్ఫూర్తి పథాన్ని స్మరించుకున్నారు. భగీరథుని పట్టుదల స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గాన్ని, అనుసరించాల్సిన అవసరాన్ని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రస్తుతం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జలధార-జలహారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. 100 రోజుల కార్యాచరణతో చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నీటి వనరులను సంరక్షించడం, వర్షపు నీటిని నిల్వ చేయడం, భూగర్భ జలాలను కాపాడుకోవడం వంటి అంశాల్లో ప్రజలందరూ చైతన్యంతో ముందుకు రావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇ.జగ్గయ్య, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గర్భాశయ క్యాన్సర్ రాకుండా

## హెచ్ పి వి టీకా తప్పక వేయించాలి



**ప్రజాభూమి బ్యూరో-అన్నమయ్య**

బాలికలకు గర్భాశరంలో క్యాన్సర్ రాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలో భాగంగా ప్రతి బాలికకు హెచ్ పి వి టీకా తప్పనిసరిగా వేయించాలని సిహెచ్ఎన్ సరళ దేవి పేర్కొన్నారు గురువారం లక్కిరెడ్డిపల్లి లో బాలికలకు హెచ్ పి.వి టీకాలు వేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ మహిళలకు ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకునేందుకు ఉచితంగా ప్రతి 9 నుంచి 26 సంవత్సరాల బాలికకు హెచ్ పి వి టీకా తప్పనిసరిగా వేయించుకోవాలి అన్నారు యాక్షన్ అనేది గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ యోని పురుషాంగం పాయు మరియు గొంతు క్యాన్సర్లకు కారణమయ్యే హెచ్ పి వి వైరస్ ఇన్ఫెక్షన్ నుండి రక్షించేది ఈ టీకా ఇది ముఖ్యంగా తొమ్మిది నుంచి 26 సంవత్సరాల వయసు గల బాల బాలికలు మహిళలు వేయించుకోవాలన్నారు ఇది లైంగిక సంపర్క ద్వారా సంక్రమించే వైరస్ ను నిరోధిస్తుందన్నారు ఈ వ్యాక్సిన్ 85 నుండి 90% వరకు హెచ్ పి వి వైరస్ వల్ల వస్తాయి ఈటిక వాటిని నివారిస్తుందని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## హజ్ యాత్రలో... హాజీల ఇబ్బందులు

- లగేజీ విజయవాడలోనే నిలిచిపోవడంతో తీవ్ర కష్టాలు
- వైకాపా ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**హిందూపురం టౌన్**

హజ్ యాత్రకు వెళ్లిన హాజీలకు ఏర్పడిన ఇబ్బందులు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని వైకాపా ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాషా విమర్శించారు. గురువారం హిందూపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేకంగా ఏప్రిల్ 18, 19 తేదీలలో ఆంధ్రప్రదేశ్ నుంచి హజ్ యాత్రకు బయలుదేరిన హాజీల లగేజీ మాత్రం విజయవాడ విమానాశ్రయంలోనే నిలిచిపోయిందని, దీంతో వారు విదేశీ నేలపై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మందులు, బట్టలు, అవసరమైన వస్తువులు అందుబాటులో లేకపోవడంతో హాజీలు కష్టాలు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. 23వ తేదీ వరకు కూడా ఈ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని బాధితులు అవేదన వ్యక్తం చేస్తున్నట్లు వివరించారు. అధికారులు సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, హాజీలకు తగిన సౌకర్యాలు కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. దీంతో పాటు ఎన్నికల సమయంలో ప్రతి హాజీకి లక్ష రూపాయలు అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా, ఆ హామీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి హజ్ యాత్రకు మొత్తం



2005 మంది హాజీలకు అవకాశం లభించినప్పటికీ, వారిలో కేవలం 335 మందికి మాత్రమే ప్రభుత్వం ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిందన్నారు. ప్రస్తుతం విజయవాడ నుంచి వెళ్లిన వారికి మాత్రమే అ సాయం పరిమితం చేయడం అన్యాయమన్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాల నుంచి వెళ్లిన హాజీలకు ఈ సాయం దాదాపు అందలేదని ఆరోపించారు. మరి ముఖ్యంగా బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నుంచి ఒక్కరికి కూడా ఆర్థిక సాయం అందకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. హజ్ యాత్ర వంటి పవిత్ర కార్యక్రమంలో పాల్గొనే హాజీలకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని, హాజీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## యన్.యస్.పి.ఆర్. ఘనంగా విలియం షేక్స్ పియర్

- పన్నెండు భాషల్లో విద్యార్థుల ప్రసంగాలు
- ప్రాజెక్టుల అవిష్కరణ

**హిందూపురం టౌన్**

పట్టణంలోని ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం అంగ్ల విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత ఆంగ్ల రచయిత విలియం షేక్స్ పియర్ జయంతి, వర్ధంతి వేడుకలను కూడా నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రగతి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పుస్తక పఠనాన్ని ప్రోత్సహిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్లభాష దినోతవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మానవ జీవితాన్ని లోతుగా అధ్యయనం చేసి తన రచనల ద్వారా జీవన సారాన్ని ప్రపంచానికి తెలియజేసిన విలియం షేక్స్ పియర్ రచనలు. చదవడం ద్వారా విద్యార్థులు జీవిత విలువలను అర్థం చేసుకోవచ్చన్నారు. యాదృచ్ఛికంగా ఒకే తేదీన వచ్చే విలియం షేక్స్ పియర్ జయంతి, వర్ధంతులను అంతర్జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవంగా నిర్వహించడం ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పన్నెండు భాషల్లో విద్యార్థులు అంగ్ల భాష ప్రాముఖ్యతపై ప్రసంగించడం ఆకట్టుకుంది. ప్రపంచ



ప్రఖ్యాత నాటకాలైన హామ్లెట్, రోమియో అండ్ జూలియట్, ఒథెల్లో లలోని డైలాగులను విద్యార్థులు ప్రదర్శించి ప్రశంసలు పొందారు. అలాగే ప్రేరణాత్మక మహిళల జీవిత ప్రస్థానాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ప్రిన్సిపల్ అవిష్కరించారు. భిన్న కోణాల్లో విశ్లేషణాత్మకంగా రూపొందించిన ప్రాజెక్టులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వివిధ భాషల్లో ప్రసంగించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జీ. వెంకటేశులు, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ బీ. రవి నాయక్, ఆంగ్ల విభాగపు అధ్యాపకులు ఉపేంద్ర, రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సాగుతో నేల తల్లి ఆరోగ్యం బాగు

- సమతుల ఎరువుల వినియోగంపై దృష్టిపెట్టాలి
- రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలి
- ధర్తీ మాత బచావో అభియాన్ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ**

ప్రకృతి సాగుతో నేలతల్లి ఆరోగ్యం బాగుంటుందని.. ఈ సాగు విధానాలతో పాటు సమతుల ఎరువుల వినియోగంపై రైతులకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో ధర్తి మాత బచావో అభియాన్ (భూ మాత పరిరక్షణ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఉద్దేశించిన కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరముందన్నారు. పంటలకు అవసరమైన పోషకాలను సమతుల్యంగా అందిస్తూ, సాగు ఖర్చులను తగ్గించడం, నేల సారాన్ని పెంచడం వంటివాటిపై ప్రధానంగా దృష్టిపెట్టాలన్నారు. రైతులు రసాయన ఎరువులతో పాటు జీవ ఎరువులను సమతులంగా వినియోగించడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చన్నారు. ముఖ్యంగా నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ఎరువుల తయారీ సంస్థలు, శాస్త్రవేత్తలు కలిసి రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించే కార్యక్రమాలు విస్తృతంగా



నిర్వహించాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామస్థాయిలో మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎరువుల సరఫరా, వినియోగంపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొంటూ పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖలు సమన్వయంతో ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టాలని సూచించారు. జిల్లాకు కేటాయించిన ఎరువులు ఇతర ప్రాంతాలకు మళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సరిహద్దు ప్రాంతాల్లో ఎరువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికంగా యూరియా వినియోగం జరుగుతున్న 100 గ్రామాలను గుర్తించి, ఆ ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.సమావేశంలో ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సరిత, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయ కుమారి, జిల్లా సహకార అధికారి అనిత, ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం, కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు శాస్త్రవేత్త డా. శివ ప్రసాద్, పరిశ్రమల శాఖ ఐపీఓ రవి, ఆర్‌సీఎఫ్, సీఐఎల్ సంస్థల ప్రతినిధులు పునీత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించడం తప్పనిసరి

### ఎస్ఐ లక్ష్మీకాంతం అవగాహన సదస్సు

**ప్రజాభూమి ప్రతినిధి-ప్రత్తిపాడు**

ప్రత్తిపాడు పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ప్రత్తిపాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం అధ్యక్షత వహించగా, స్థానిక ప్రజలు, ఆటో డ్రైవర్లు, యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మీకాంతం మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం వల్ల తలకు తీవ్రమైన గాయాలు తలెత్తి ప్రాణనష్టం సంభవిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా తన ప్రాణాన్ని కాపాడుకోవడమే కాకుండా, తన కుటుంబ సభ్యులకు భరోసా కల్పించగలడని తెలిపారు. "హెల్మెట్ ఒక చిన్న జాగ్రత్త మాత్రమే కాదు, అది ఒక



ప్రాణరక్షక కవచం. మీరు సురక్షితంగా ఉంటేనే మీ కుటుంబం సురక్షితంగా ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. యువత నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లు మరియు ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలు, ప్రమాదాల నివారణ మార్గాలు గురించి వివరంగా తెలియజేశారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, వేగ పరిమితులు పాటించడం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు.ఎస్ఐ లక్ష్మీకాంతం హితబోధ చేస్తూ, "మీ మీద ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని హెల్మెట్ తప్పనిసరిగా ధరించండి. మీ నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి రాకూడదు" అని అన్నారు.అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే వెయ్యి రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే 10 వేల రూపాయల వరకు జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తే ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, పోలీసులకు సహకరించాలని కోరారు.మొత్తంగా ఈ అవగాహన సదస్సు ప్రత్తిపాడు ప్రాంతంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు.

## అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### ప్రత్తిపాడులో అంగన్వాడీలు ర్యాలీ

**ప్రజాభూమి ప్రతినిధి-ప్రత్తిపాడు**

అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద నిరసన తెలియజేసి వినతి పత్రం ఇవ్వాలని ఎ.పి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులోని భాగంగా గురువారం స్థానిక ఫైర్ ఆఫీస్ నుండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు గత వైసిపి ప్రభుత్వం మినిట్సుని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామని హామీని రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఇప్పటికీ ఈ హామీలు అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు .2014 నుండి ఈనాటి వరకు కార్మికులకు వేతనాలు పెరగలేదని ధరలు ఆకాశానికి అంటాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంగనవాడీలకు ప్రభుత్వం వేతనాలు పెంచుతామని తెలంగాణ కమిటీ అదనంగా ఇస్తామని ఇచ్చిన హామీను తక్షణమే నెరవేర్చాలని, అలాగే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చట్టప్రకారం గ్రాడ్యుటీ అమలు చేసే విధంగా గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉండడం కారణంగా అంగన్వాడీ సెంటర్లో పిల్లలకు ఈ మండుటల్లో ఇళ్లకు చేరుకోవడం వలన వడదెబ్బకు తగడంవలన అనారోగ్యానికి పాలవుతారని కావున అంగన్వాడీ సెంటర్లకు మే నెల అంతా సెలవులు ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు .మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లగా స జీవోను విడుదల చేయాలని తదితర



డిమాండ్లు పరిష్కారం కోసం కార్మికులు రావడం జరిగిందని సందర్భంగా అన్నారు .తక్షణమే ప్రభుత్వం అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో స్థానిక నాయకులు యాళ్ళ జగదీష్ కి అంగన్వాడీలు వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు, శంఖవరం ప్రాజెక్టు నాయకులు అల్లాడి లక్ష్మీ, జి.బుల్లమ్మ,కె.హేమలత,టి.నాగసత్యవతి,ఎన్.అమలావతి,టి.చక్రకాంతం,కె.అచ్చిరాజు,పి.డి .ఎస్.కుమారి,బి.రత్న కుమారి,బి.సత్యవేణి, కె.నూకరత్నం, బి.వరలక్ష్మి,బి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

### తునిలో దళిత సంఘాల గర్జన:

## 'అనంతబాబు బెయిల్ రద్దు చేయాలి'

డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబానికి న్యాయం చేయాలని అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ ధర్నా..



**ప్రజాభూమి ప్రతినిధి-తుని**

డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడు, మాజీ ఎమ్మెల్సీ అనంతబాబు తీరుపై దళిత సంఘాలు నిప్పులు చెరిగాయి. స్థానిక కొండవారిపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం దళిత ప్రజలు, వివిధ సంఘాల నాయకులు భారీ ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతబాబు బెయిల్ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని, తక్షణమే ఆయన్ను, ఆయన భార్యను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలతో హోరెత్తించారు.